www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

పేజీలు: 12 + 16

వెల (Price) : Rs. 6.50

గురువారం | 21-11-2019

సంపుటి (Volume) : 60
సంచిక (Issue) : 216

శ్రీవికారినామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీకమాసం, బహుళపక్షం; తిథి: నవమి ఉ. 11.29 తదుపరి దశమి; నక్షత్రం: పుబ్బ రా. 6.30 తదుపరి ఉత్తర; వర్జ్యం: రా. 1.09-2.38; దుర్ముహూర్తం: ఉ. 10.10-10.54, మ. 2.37-3.22; అమృతఘడియలు: మ. 12.31-2.01; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.27; సూర్యాస్తమయం: 5.35

విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

సినీ, రాజకీయ ప్రముఖులపై 'ఐ'టీ

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నిర్మాత సురేశ్‌బాబు ఇంట్లో దాడులు

రామానాయుడు స్టూడియో, సురేశ్ ప్రొడక్షన్స్ ఆఫీసుల్లో సోదాలు

వెంకటేశ్, నాగార్జున, నాని ఇళ్లలోనూ?

12

దేశమంతా ఎన్ఆర్సీ

పౌరులందరికీ వర్తిస్తుంది

మతపరమైన వివక్ష ఉండదు

పౌరసత్వ చట్టంతో సంబంధం లేదు

మత శరణార్థులందరికీ పౌరసత్వం

రాజ్యసభలో హోంమంత్రి షా ప్రకటన

బెంగాల్‌లో కుదరదు: మమత

12

సేనలో తిరుగుబాటు?

రాక్రేలపై 17 మంది ఎమ్మెల్యేల అసంతృప్తి

పవార్‌తో దోస్తీకి నో.. హోటల్లో దుర్భాషలు.. ముష్టిఘాతాలు

ప్రధానితో శరద్ పవార్ భేటీ.. వ్యూహాత్మకంగా మరాఠా నేత

త్వరలో సుస్థిర సర్కారు ఏర్పాటు.. ఎన్‌సీపీ, కాంగ్రెస్ ప్రకటన

కనీస ఉమ్మడి ప్రణాళికపై చర్చించాల్సి ఉంది: కాంగ్రెస్

12

క్యాంపస్ సేఫ్!

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విక్రయాల పద్దు నుంచి వర్సిటీలకు మినహాయింపు

కాలేజీలు, విద్యాసంస్థల భూములకూ.. బిల్డ్ ఏపీ, కలెక్టర్లకు సీఎంవో ఆదేశాలు

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నవరత్నాలు, నాడు-నేడు పథకం అమలు కోసం విశ్వవిద్యాలయాల భూములు అమ్మాలన్న నిర్ణయంపై జగన్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీంతోపాటు కాలేజీలు, విద్యాసంస్థల భూములకు కూడా అమ్మకపు పద్దు నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు బిల్డ్ ఆంధ్రప్రదేశ్ (బీఏపీ) మిషన్ డైరెక్టర్‌తోపాటు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వ భూములను, వాటి పరిధిలోని సంస్థల భూములను కూడా అమ్మాలని సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు బీఏపీని ఏర్పాటు చేసింది. ఇటీవలే నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్‌బీసీసీ)తో ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వంతోపాటు యూనివర్సిటీలు, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థల భూములు కూడా అమ్మాలని ఆ ఒప్పందంలో లిఖితపూర్వకంగా పేర్కొంది. ఈ మేరకు విక్రయానికి పనికొచ్చే భూముల వివరాలు వెల్లడించాలంటూ ఇటీవల రెండు ఫార్మాట్లలో సమాచారం కోరింది. దీనిపై 'క్యాంపస్ ఖల్లాస్' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' 18వ తేదీన కథనం

మిగతా 2వ పేజీలో...

పవర్ ఫైట్

రాష్ట్రంపై అంతర్జాతీయ సంస్థల ఫైర్.. ప్రమాదంలో 40వేల కోట్ల పెట్టుబడులు

అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు లాగుతాం.. విదేశాంగ శాఖకు 5 దేశాల స్పష్టీకరణ

పీపీఏల పునఃసమీక్షపై అభ్యంతరం.. చెల్లింపులను నిలిపివేసిన సర్కారు

10

A అ ఆంగ్లమా.. ఆంధ్రమా?

అన్నింటా ఆంగ్లమే

ఇంగ్లీషు మీడియంపై మరో జీవో

వచ్చే ఏడాది నుంచి 1-6 వరకు

ఆ తర్వాత దశలవారీగా 10 వరకు

అన్ని యాజమాన్యాల స్కూళ్లలో అమలు

వచ్చే వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ

ఎస్‌సీఈఆర్టీకి కీలక బాధ్యతలు

నియామకాల్లో 'ఇంగ్లీషు'కు ప్రాధాన్యం

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది నుంచి 1 - 6 తరగతులకు ఒకేసారి ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టనున్నట్లు స్పష్టం చేసింది. ఆ తర్వాత దశల వారీగా నాలుగేళ్లలో 10వ తరగతి వరకు విస్తరిస్తామని తెలిపింది. ఆంగ్ల మాధ్యమానికి సంబంధించిన విధి విధానాలు, మార్గదర్శకాలను జీవోలో వివరించింది. దీని ప్రకారం... విద్యార్థి, టీచర్ నిష్పత్తి ప్రకారం.. ప్రభుత్వం నిర్దేశించిన సిబ్బంది నమూనా మేరకు ఎప్పటికప్పుడు అవసరమైన ఉపాధ్యాయులను

మిగతా 2వ పేజీలో...

ఆ ఇద్దరే!

ఇక మేం గెలిచి ఢిల్లీకి వచ్చిందెందుకో

విజయసాయి రెడ్డి... ఒకే ఒక్కడు! కానీ... అనేక పదవులు, పాత్రలు! 24 మంది ఎంపీలకు పార్లమెంటరీ పార్టీ నేత! కీలకమైన వాణిజ్య మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీకి ఆయనే చైర్మన్. సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీలో సభ్యుడు! ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుంచి ఎయిమ్స్ (మంగళగిరి) కమిటీలో సభ్యత్వం! పార్లమెంటు ఉభయ సభలకు చెందిన లాభసాటి పదవుల కమిటీ సభ్యుడిగా కూడా బాధ్యతలు! వీటన్నింటికీ మించి... ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి అనే హోదా! ఇక... పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ తరఫున ట్విటర్ నిర్వాహకుడు ఆయనే! పార్లమెంటరీ చరిత్రలోనే ఒక వ్యక్తికి ఇన్ని పదవులు దక్కిన దాఖలాలు లేవేమో!

అన్నింటికీ సాయి రెడ్డి, మిథున్ రెడ్డే

పదవులూ, కమిటీ సభ్యత్వాలూ వారికే

వారి గీత దాటొద్దంటూ ఆంక్షలు

ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలవకుండా కట్టడి, నిఘా

ఢిల్లీలో పదవులు, ప్రాధాన్యం లేదు

రాష్ట్రంలో ఎమ్మెల్యేలు పట్టించుకోరు

వైసీపీ ఎంపీల ఆక్రోశం, ఆవేదన

(న్యూఢిల్లీ - ఆంధ్రజ్యోతి)

సర్వం సాయిరెడ్డే అన్నట్టు సాగుతున్న పరిణామాలపై పలువురు వైసీపీ ఎంపీలు రగిలిపోతున్నారు. జగన్ అనుంగు సహచరుడైన సాయిరెడ్డితోపాటు సమీప బంధువు మిథున్ రెడ్డికి మాత్రమే పార్టీలో ప్రాధాన్యం దక్కుతోందని, తమను పట్టించుకునే వారే లేరని ఆక్రోశిస్తున్నారు. సాయిరెడ్డిని పార్లమెంటరీ పార్టీ నేతగా, మిథున్ రెడ్డిని లోక్‌సభలో పార్టీ నేతగా ప్రకటించిన జగన్... వారు గీసిన గీత దాటొద్దని ఆదేశించారు. ఢిల్లీలో అన్ని అధికారాలూ, పదవులూ విజయ సాయిరెడ్డికి

మిగతా 11వ పేజీలో...

9 నుంచి అసెంబ్లీ

3 కాన్సెప్ట్ సిటీలు

విశాఖ, అనంత, తిరుపతి ప్రాంతాల్లో ఏర్పాటు

ఐటీ సమీక్షలో సీఎం జగన్

నవశకం కాదు.. రద్దుల శకం

6 నెలలుగా జరుగుతోంది ఇదే

ఇసుక ఇవ్వకుండా వారోత్సవాలా?

మంత్రులు, ఎమ్మెల్యేలకు 'ఇసుక' వాటాలు

వారి అక్రమ వాహనాలకు ఎస్కార్టులు.. తణుకులో చంద్రబాబు ఫైర్

11

ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కార్పొరేషన్‌కు బదిలీ!

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50% కోటా.. మహిళలకు 50%

ఏపీసీవోఎస్‌కు మార్గదర్శకాలు జారీ

12

పెన్షన్.. టెన్షన్

10

విలీనమైతే పింఛన్ ఉండదంటున్న కమిటీ

జీతం.. అలవెన్సులూ భారీగా తగ్గుతాయి!

ఆర్టీసీ అధికారులకు సంకటం.. కార్మికుల్లోనూ పింఛన్ ఆందోళన

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
39 YEARS Safeguarding Trust
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
srichaitanyamedia.com

ఉల్లి @ 80

బహిరంగ మార్కెట్ ధర పైపైకి

నెలాఖరులోగా 100కి చేరే చాన్సు

ఉల్లిఘాటుతో జనం ఉక్కిరిబిక్కిరి

పరంజ్యోతి

మంచివారితో స్నేహం.. చీకటి దారికి దీపం

ఏక్ ఘడీ ఆధీ ఘడీ, ఆధీ హూఁ సో ఆధ్
కబీర్ సంగతి సాధుకీ, కరై కోటి అపరాధ్

సజ్జనులతో మనం గడిపే ఒక్క క్షణం, సగం క్షణం.. ఇంకా తీరికలేకపోతే సగంలో సగం క్షణంలో మనసులోని చెడు గుణాలను దూరం చేసుకొని మంచి గుణాలను పొందవచ్చంటారు మహాత్మా కబీరు. మంచివారు, మహాత్ములతో ముచ్చటించడం, వారితో కొంత సమయాన్ని గడపడం లేదా కలిసి పయనించడాన్ని సజ్జన సంగత్యంగా చెబుతారు. వారితో స్నేహం చేసేవారు తమలోని చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించుకొని, జ్ఞానం అనే వెలుగును నింపుకొంటారు. ఒకసారి విష్ణుమూర్తి దగ్గరికెళ్లిన నారద మహర్షి.. "స్వామీ, సత్సంగమంటే ఏమిటో వివరించండి" అని అడిగాడు. "నారదా, నువ్వడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పడంకంటే ఆ కనపడే పురుగునడుగు సమాధానం ఇస్తుంది." అంటూ పంపించాడు హరి. నారదుడు ఆ పురుగువద్దకు వెళ్లి.. 'సత్సంగం అంటే ఏమిటి' అని అడిగాడు. ఆ మాటవిన్న వెంటనే పురుగు చనిపోతుంది. నారదుడు విష్ణుమూర్తి దగ్గరికి వచ్చి జరిగింది చెబుతాడు. దానికి ఆయన.. 'అదుగో ఆ పావురాన్ని అడుగు' అని పంపిస్తాడు. ఆ పావురం నారదుణ్ని చూసీ చూడగానే ప్రాణం వదులుతుంది. ఎందుకిలా జరుగుతోందో అర్థంకాని నారదుడు.. "స్వామీ, నావల్ల రెండు ప్రాణులు చనిపోయాయి. ఇంకచాలు స్వామీ" అంటాడు. అప్పుడు విష్ణువు.. 'నారదా, నువ్వు నిర్వేదం చెందకుండా ఉంటేనే నీకు సమాధానం దొరుకుతుంది. అక్కడ ఇప్పుడే పుట్టిన లేగదూడ ఉంది. వెళ్లి నీ ప్రశ్న అడుగు" అని పంపిస్తాడు. నారదుడు వెళ్లి ప్రశ్నిస్తాడు. పురుగు, పావురం లాగానే.. లేగ దూడ కూడా ప్రాణం వదులుతుంది. నారదుడు బాధతో.. 'ఇదేమిటి ప్రభూ, నేనడిగిన ప్రశ్న అంత కష్టమైందా?' అని అడగ్గా.. 'మహర్షీ, చివరిగా చెబుతున్నా, వెళ్లి ఆ యువరాజును అడుగు. నీ ప్రశ్నకు తప్పక సమాధానం దొరుకుతుంది' అని పంపించాడు. నారదుడు యువరాజును అదే ప్రశ్న అడిగాడు. పిల్లవాడైన యువరాజు నవ్వుతూ.. 'నారదా! నన్ను గుర్తుపట్టలేదా? ఆ పురుగును, పావురాన్ని, లేగదూడను నేనే. పురుగుగా ఉన్న నేను.. నీతో మాట్లాడగానే ప్రాణాలు విడిచి పావురంగా పుట్టాను. పావురంగా నిన్ను చూసిన పుణ్యంతో లేగదూడగా జన్మించాను. దూడగా ఉన్న నాతో నీవు మాట్లాడిన వెంటనే ప్రాణాలు విడిచి.. యువరాజుగా జన్మించాను. ఈ జన్మలకు మూలకారణం నువ్వే! నీ సాంగత్యంతోనే నాకీ పవిత్రమైన జన్మవచ్చింది. అందుకు నీకు ధన్యవాదాలు చెప్పకతప్పదు' అంటాడు. సజ్జన సాంగత్యం అంటే ఏమిటో నారదుడికి పూర్తిగా అర్థమైంది. 'మంచివారితో స్నేహం చేయడం వలన అజ్ఞానం తొలగి ముక్తి కలుగుతుంది' అని శంకరులు చేసిన బోధను నిరూపించే కథ ఇది.

- పరికిపండ్ల సారంగపాణి, 9849630290

ఉల్లి @ 80

బహిరంగ మార్కెట్ ధర పైపైకి

- నెలాఖరులోగా 100కి చేరే చాన్సు
- ఉల్లిఘాటుతో జనం ఉక్కిరిబిక్కిరి

కర్నూలు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నానాటికీ పైకి ఎగిసిపోతున్న ఉల్లిగడ్డల ధర సామాన్యుడికి కన్నీరు తెప్పిస్తోంది. బహిరంగ మార్కెట్లో ఏ రోజుకారోజు రికార్డు ధరల్ని నమోదు చేసుకుంటూ.. ప్రస్తుతం కిలో రూ.80కి చేరింది. నెలాఖరుకల్లా రూ.100 అత్యధిక రికార్డు ధరను తాకుతుందని అంటున్నారు. సంచులతో డబ్బులు తీసుకెళ్లి జేబుల్లో ఉల్లిపాయలు తెచ్చుకోవలసి వస్తోందని ప్రజానీకం వాపోతున్నారు. ఉల్లి దిగుబడులు అధికంగా ఉండే మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో అధిక వర్షాలు, వరదల కారణంగా ఈసారి ఉల్లి దిగుబడులు పడిపోయాయి. దీంతో అందరి దృష్టీ కర్నూలుపై పడటంతో నాలుగేళ్ల తర్వాత తొలిసారి ఉల్లికి డిమాండ్ పెరిగింది. మూడు నెలల క్రితం వరకు కిలో రూ.14గా ఉండగా.. క్రమేపీ పెరుగుతూ ఇటీవలే రూ.70ని తాకింది. వారం గడవక ముందే రూ.80కి చేరిన ఈ ధర మరో పదిరోజుల్లో రూ.100కి చేరి మరో రికార్డు సాధించనుందని చెబుతున్నారు.

రెండో రకం రూ.50..

నాణ్యమైన ఉల్లిపాయలకు మార్కెట్లో అత్యధికంగా రూ.80 పైగా పలుకుతుండగా.. రెండోరకం రూ.50లోపు ఉంది. ఖరీఫ్ దిగుబడులు మొదలైన ఆగస్టు తొలివారంలో రూ.910 పలికిన క్వింటాలు.. క్రమేణా పెరుగుతూ నవంబరుకల్లా రూ.6,450కి చేరింది. నెలాఖరుకల్లా రూ.7వేల మార్కును దాటుతుందని అధికారుల అంచనా. అయితే పెరిగిన ధరలు ప్రజలపై భారం కాకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తూ తక్కువ ధరకే రైతుబజార్ల ద్వారా ఉల్లిపాయల్ని అందిస్తోంది. ఈనెల 14నుంచి యార్డు నిర్వాహకులే కొనుగోళ్లు చేస్తున్నారు. విశాఖపట్నం, విజయవాడ,

కర్నూలు మార్కెట్ యార్డుకు వచ్చిన ఉల్లి

గుంటూరు, అనంతపురం, కడప, తూర్పు, పశ్చిమ గోదావరి వంటి జిల్లాల రైతుబజార్లకూ సరఫరా చేస్తూ కిలో రూ.25కే అందిస్తున్నారు. కొత్త పంట చేతికందే వరకు ఇవే ధరలు కొనసాగుతాయని.. జనవరికల్లా పూర్తిగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంటున్నారు.

యార్డుకు దిగుమతి తగ్గింది

'వారం క్రితం వరకు పది వేల టన్నుల వరకు వచ్చిన ఉల్లి బస్తాలు ఇపుడు 6 వేల టన్నులకు తగ్గాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ఉల్లి భారీగా తగ్గడంతో డిమాండ్ పెరుగుతోంది. క్వింటాలు ధర బుధవారమే రూ.7వేలు చేరుతుందని భావించినా రాలేదు. నెలాఖరుకు దాటుతుందనుకుంటున్నాం.'

-రాజ్యలక్ష్మి, కర్నూలు మార్కెట్ యార్డు సెక్రటరీ

రోజూ కొంటున్నాం..

'ప్రభుత్వ ఆదేశాలతో నిత్యం వంద టన్నులకు పైగా ఉల్లి కొనుగోలు చేస్తున్నాం. ప్రధాన నగరాల్లోని రైతు బజార్లకు సరఫరా చేస్తూ సామాన్యులకు అందుబాటు ధరల్లోకి తెస్తున్నాం. డిసెంబరు నుంచి ధరల తగ్గుదల ప్రారంభం కావచ్చు.'

-సుధాకర్, మార్కెట్ యార్డు జాయింట్ డైరెక్టర్

శ్రీలంకలో తెలుగు అక్షరాలు చూసి సంబరపడిపోతున్న తెలుగు సంతతి పిల్లలు

లంకంత తెలుగు

తమిళుల ముద్ర కింద మరుగు పడిన అస్తిత్వం

8లక్షలకుపైనే అక్కడకు.. సంచారంచేస్తూ జీవనం

మాతృ భాషంటే ప్రాణం

(ఆంధ్రజ్యోతి రాయలసీమ ప్రత్యేక ప్రతినిధి)

భారతదేశం నుంచి జారిపోయిన ముక్కలా ఉండే శ్రీలంకలో తమిళులు బలమైన జాతి అని ప్రపంచమంతా అనుకుంటారు. కానీ, తమిళులతో పోటీ పడే సంఖ్యలో తెలుగువారు శ్రీలంకలో ఉన్నారు. తెలుగు పుస్తకం ఇది అని చెప్పగానే... తాకి, తడిమి ఆనందపడే సంచార తెలుగు జాతి ఉన్న దేశం ఇది. తెలుంగులమని గొప్పగా చెప్పుకునే మూలజాతి జనులున్న దీవి ఇది. కాకపోతే లంకలోని తెలుగువారిపై చాలాకాలంగా తమిళులుగా ముద్రపడిపోయింది. ఈ ముద్ర కింద మరుగుపడిపోయిన తెలుగువారు తమ తెలుగు అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. శ్రీలంక జనాభా 2.14 కోట్లు. ఇందులో 11 లక్షలు తమ వాటా అని తమిళులు చెప్పుకుంటారు. ఒక అంచనా ప్రకారం తెలుగుసంతతి సంఖ్య 8.5 లక్షలు. లంకలో స్థిరపడిన తమిళుల్లో ఎక్కువ మంది బ్రిటీష్ పాలనాకాలంలో(1802 తర్వాత) దక్షిణ భారతదేశంలోని చోళ, పాండ్య మండలాల(ఇప్పటి దక్షిణ తమిళనాడు) నుంచి వలస వెళ్లినవారే. టీ, కాఫీ తోటల్లో పనుల కోసం బ్రిటీషు పాలకులు వీరిని తరలించారు. రెడ్డి, నాయుడు, మాదిగ, కోమటి, వడ్డెర, కుమ్మరి, కంసాలి, కంబలత్త నాయకర్(యాదవుల్లో తెగ) కులాలవాళ్లు ఎక్కువగా వలసపోయారు. మద్రాసు నుంచి ఆంధ్రా విడిపోయాక ఇప్పటి తమిళనాడులోని తెలుగువారి లాగే శ్రీలంకలోని తెలుగువారూ తమిళులుగా మారిపోయారు. అమ్మ భాష తెలుగును దాదాపుగా కోల్పోయారు. అయితే తెలుగు ఆనవాళ్లు మాత్రం శ్రీలంకలో ఇంకా ముందు నుంచే ఉన్నాయి. శ్రీలంక మూలవాసులుగా భావించే మూడు తెగల్లో రెండు తెగల ప్రజలు ఇప్పటికీ తెలుగు మాట్లాడుతూ ఉండడమే ఇందుకు ప్రబల సాక్ష్యం. అహికుంటికలు అని పిలిచే ఈ రెండు తెగలు ప్రస్తుతం పాములూ, కోతులూ ఆడిస్తూ జీవిస్తున్నాయి. చీమలగస్సలో రెండు తెగలవాళ్లూ ఉన్నారు. అవన్నీ అచ్చ తెలుగు ఊళ్లు. తెలుగులోనే మాట్లాడుకుంటారు. వీళ్ల దేవతలు మసెమ్మ, మంగమ్మ, ఎంగటన్న, ఎర్రన్న, పిళ్లారిసామి(వినాయకుడు). వీళ్లలో చాలా మంది క్రైస్తవంలోకి మారిపోయారు. అయినా చర్చిల్లో కూడా తెలుగులోనే పాటలు పాడుకుంటారు. తాము మాట్లాడే భాషకు అక్షరాలు ఉన్నాయని కూడా ఇటీవలిదాకా తెలియని ఈ మూలజాతి జనులు.. తమ భాష పేరు తెలుంగు అని గర్వంగా చెబుతారు. తమలాంటి తెలుంగు జాతి ఇండియాలో ఉన్నారని తెలిశాక.. వీరి సంబరం అంతాఇంతా కాదు. తెలుగు నేలను ఒక్కసారి అయినా చూడాలనీ, తెలుగు అక్షరాలుఃఅక్షరాలను అకుర్లు అంటారు) నేర్చుకోవాలనీ, తెలుగు పుస్తకాలు చదువుకోవాలనీ ఆరాట పడుతున్నారు. తెలుగు ఆచారాల ప్రకారం కార్యాలు చేసుకోవాలని ఆశపడుతున్నారు. ఇందు కోసం తెలుగు సినిమాలు చూసి అనుకరిస్తున్నారు.

తెలుగు నేల మీద బతకలేరా?

"నేను పుట్టిందీ, పెరిగిందీ శ్రీలంకలోనే. తెలుగు గడ్డ మీద ఇప్పటిదాకా అడుగు కూడా పెట్టలేదు. అయినా తెలుగువాడినని గర్వం. మీ తెలుగు నేల మీద తెలుగువాళ్లకి బతుకు లేదా? వేరే దేశాలకు వలసపోవాల్సిన పరిస్థితి ఉందా? ఇంగ్లీషులో చదువుకుంటేనే బయట దేశాల్లో బతుకు ఉంటుందనడం కరెక్టేనా?"

-మాణిక్యం, ఆటో డ్రైవర్, కొలంబో

ఆంగ్లమా.. ఆంధ్రమా?

అన్నింటా ఆంగ్లమే!

(మొదటి పేజీ తరువాయి)

నియమించాలి. 1 నుంచి 6వ తరగతి వరకు అన్ని పాఠశాలల్లో తరగతులను ఇంగ్లీషు మీడియంగా మార్చడానికి అవసరమైన ఉపాధ్యాయులను తీసుకొనేందుకుగాను , పాఠశాల విద్యా కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలి.

- భవిష్యత్తులో నియామకాలప్పుడు..ఇంగ్లీషు మీడియం బోధనలో ఉత్తమ ప్రావీణ్యం ఉన్న అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యతనివ్వాలి.
- టీచర్ హ్యాండ్‌బుక్స్ రూపకల్పన, అభివృద్ధికి ఎస్‌సీఈఆర్‌టీ అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇంగ్లీషు మీడియం బోధనా నైపుణ్యాలు, ఉపాధ్యాయ శిక్షణ, ఉత్తమ తరగతి గది అభ్యాసాల సంకలనం, ఉపాధ్యాయులు ఇంగ్లీషు మీడియం బోధనలో నైపుణ్యం పొందడానికి సహాయపడేందుకు ఇతర బోధనా సామగ్రి అందించాలి.
- పాఠశాల విద్యా కమిషనర్‌తో సమన్వయంతో టీచర్ల ప్రస్తుత ఆంగ్ల ప్రావీణ్యత స్థాయిలను ఆన్‌లైన్‌లో అంచనా వేయడానికి ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ సమగ్ర చర్యలు తీసుకొంటూ, ఇంగ్లీషు మీడియంలో బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి తగిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలి.
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 6వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి ఉపాధ్యాయులను సన్నద్ధం చేయడానికి 2020 వేసవిలో శిక్షణ ఇవ్వాలి.
- ఇంగ్లీషు లాంగ్వేజెస్ టీచింగ్ సెంటర్స్, డిస్ట్రిక్ట్ ఇంగ్లిష్ సెంటర్స్‌ను (డీఈసీఎస్) పునరుద్ధరించడానికి, వాటిని డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డీఈటీఎస్)లో తిరిగి గుర్తించడానికి చర్యలు తీసుకోవాలి.
- పాఠ్యపుస్తకాల ముద్రణాలయం డైరెక్టర్ సరైన ఇండెంట్లను పొందటానికి చర్యలు తీసుకొంటూ, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు 1 నుంచి 6 వ తరగతి వరకు విద్యార్థుల నమోదు ప్రకారం పాఠశాలలకు ఇంగ్లీషు మీడియం పాఠ్యపుస్తకాల సరఫరాను నిర్ధారించాలి.

తప్పులు, తడబాట్లు!

తడవకో మార్పుతో అయోమయం

'ఆంగ్ల మాధ్యమం' అమలుపై రకరకాల మార్గదర్శకాలు, తడవకో దిద్దుబాటుతో తీవ్ర అయోమయం నెలకొంది. తొలుత 'ఒకటి నుంచి ఎనిమిది వరకు ఒకేసారి' అని అన్నారు. ఆ తర్వాత, కాదు.. కాదు.. ఆరువరకే అని సవరించారు. 'ఎనిమిది వరకు ఇంగ్లిష్ మీడియంపై టీచర్లకు శిక్షణ' అని బుధవారం ఉదయం జీవో ఇచ్చి, సాయంత్రానికి దానిని సవరించి ఆరో తరగతి వరకు మాత్రమే అని వివరణ ఇచ్చారు. గతంలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మీడియంలో బోధన కోసం ఇచ్చిన జీవోలో... ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ యాజమాన్యాల్లోని పాఠశాలలకు మాత్రమే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పేర్కొన్నారు. కానీ, తాజా జీవోలో మాత్రం అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలకు ఒకటి నుంచి ఆరు వరకు ఆంగ్ల మీడియాన్ని తప్పనిసరి చేయడం గమనార్హం. అంటే, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలను కూడా దీని పరిధిలోకి తెచ్చారని భావించాలి.

త్వరలో 'మన నుడి... మన నది'

మాతృభాషను, నదులను పరిరక్షిద్దాం.. జనసేన వినూత్న కార్యక్రమం

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మన భవితకు ప్రాణాధారమైన మాతృభాషను కాపాడుకోకపోతే సంస్కృతికి దూరమవుతామని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. మాతృభాషను, నదులను పరిరక్షించుకొనే దిశగా 'మన నుడి.. మన నది' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారినీ భాగస్వాముల్ని చేసేలా ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఇందుకు సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. కాగా,కేంద్రం నుంచి తెలుగు కోసం డబ్బులు తీసుకుని, ఇంగ్లిష్ కోసం ఖర్చు పెడతారా..? అని ప్రభుత్వాన్ని పవన్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దీన్ని కచ్చితంగా గుర్తిస్తుందని ట్వీట్ చేశారు. 'కేంద్రం నుంచి డబ్బు తెచ్చుకోవడానికి తప్ప, మన తెలుగు భాష సరస్వతి దేనికీ పనికిరాదన్న మాట' అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

తెలుగు మాధ్యమం కొనసాగించాలి: ఆపస్

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మాధ్యమం కూడా కొనసాగించాలని, ప్రైవేట్ పాఠశాలల్లోనూ తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దుచేసి, ఇంగ్లీష్ మీడియయు ప్రవేశపెట్టడం సరికాదన్నారు. ఆంగ్లం మోజులో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో మరమనుషులుగా తయారు చేస్తున్నామన్నారు. పుస్తకాలను బట్టీపట్టి చదువుతున్నారు తప్ప విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవడం లేదన్నారు.

సిక్‌రూమ్‌లో విద్యార్థినులకు టీచర్ల సపర్యలు

సర్కారీ స్కూలులో సిక్‌రూమ్

ప్రకాశంలోని బాలికల స్కూలులో.. రాష్ట్రంలోనే తొలిసారిగా అమలు

చీరాల, నవంబరు 20 : బాలికలు చదువుకోడానికి ప్రత్యేకంగానే పాఠశాలలు ఉన్నాయి. వారి నమోదును పెంచే ప్రయత్నాలకూ కొదవలేదు. ఇదంతా ఒక ఎత్తు మాత్రమే! చదువుకొనే వాతావరణం పాఠశాలలో ఉండటమనేది అన్నింటికన్నా ముఖ్యం. ఇంటి వాతావరణం నుంచి బడి ఆవరణలోకి అడుగు పెట్టిన ఆడపిల్లలకు ఎన్నో సమస్యలు! వాటన్నింటినీ కాకపోయినా, వారికి కనీసం ఆరోగ్యపరంగా ఊరటను, కొంత భరోసాను ఇచ్చే దిశగా ప్రకాశం జిల్లా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తొలి అడుగు వేసింది. 630 మంది విద్యార్థినులు చదువుకొంటున్న ఈ హైస్కూలులో సిక్‌రూమ్ ఏర్పాటుచేసి, ప్రాథమిక చికిత్స అందిస్తోంది. కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లకు ఇప్పటిదాకా పరిమితమైన ఈ సౌకర్యాన్ని ఒక ప్రభుత్వ పాఠశాల తొలిసారిగా కల్పించడం, ఉపాధ్యాయులే ఉత్సాహంగా పాలుపంచుకొంటూ ఉండటం విశేషం. విద్యార్థినులు పలు సందర్భాలలో అస్వస్థతకు గురి అవుతుంటారు. క్లాసు నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో వారు పడే బాధలు ఉపాధ్యాయులను కదిలించాయి. ప్రధానంగా నెలసరికి సంబంధించి కడుపునొప్పి తదితర ఆరోగ్య ఇబ్బందులు ఎదురవుతుండటం గుర్తించారు. దీనిపై హెచ్ఎం, టీచర్లు.. చీరాల ఐకాన్ ఆస్పత్రి నిర్వాహకులను సంప్రదించారు. సిక్‌రూమ్‌ను ఏర్పాటుచేసేలా ఒప్పించారు. దీనికోసం పాఠశాలలోనే ఒక గదిని కేటాయించారు. అందులో రెండు బెడ్లు, ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు ఉన్నాయి. అవసరమైన విద్యార్థినులకు శానిటరీ నాప్‌కిన్స్‌ను రెండు రూ.5కే అందిస్తున్నారు. దుస్తులు మార్చుకోవాలంటే వీలుగా ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. ఐటీసీ రక్షణ సంస్థవారు నాప్‌కిన్ బర్నింగ్ మిషన్‌ను ఈ స్కూలుకు బహూకరించారు.

అర్ధరాత్రి జీవోల్లో ఆంతర్యమేంటో?

- అత్యవసరం కాకున్నా హడావుడి
- ఆర్టీజీ సీఈవో బదిలీ ఉత్తర్వు కూడా ఇలాగే

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పాలనకు సంబంధించిన ఉత్తర్వులు సాధారణంగా సాయంత్రంలోపు ఇస్తారు. ఒక్కోసారి రాత్రి 8-9గంటలకు ఇస్తుంటారు. మరీ అత్యసవరమైతే 10గంటలకు ఇచ్చిన సందర్భాలున్నాయి. ఇప్పుడు ఏకంగా అర్ధరాత్రిళ్లు కూడా ఉత్తర్వులు ఇస్తుండడం చర్చనీయాంశమైంది. ఆర్టీజీ సీఈవోగా ఉన్న బాలసుబ్రమణ్యం బదిలీకి సంబంధించిన జీవోను మంగళవారం అర్ధరాత్రి జారీచేశారు. గతంలో కొన్ని బదిలీల జీవోలు రాత్రిపూట ఆలస్యంగా ఇచ్చారు. ఇవి అధికారుల బదిలీలకు సంబంధించినవే తప్ప అత్యవసరమైనవికావు. ఇలాంటివాటిని అర్ధరాత్రి ఇవ్వడమేంటన్న చర్చ జరుగుతోంది. మీడియాలో విశ్లేషణలు రాకుండా చేసేందుకే ఇలాచేస్తున్నారేమోనని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

క్యాంపస్ సేఫ్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రచురించింది. యూనివర్సిటీల భూముల అమ్మాలని నిర్ణయించడాన్ని విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి వర్గాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. సరస్వతి నిలయాల భూములను విక్రయించవద్దని ప్రభుత్వానికి పలు వినతులు అందుతున్నాయి. ఈ వ్యవహారం వర్సిటీలు, కాలేజీల్లో కొత్త అలజడికి దారితీస్తుండడంతో సీఎం జగన్ సమీక్ష జరిపారు. వర్సిటీలు, విద్యాసంస్థలు, కాలేజీల భూములను అమ్మవద్దని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. వర్సిటీ భూములను జాబితాలో చేర్చిఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించినట్లు సమాచారం. 'అన్ని విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, పాఠశాలల భూములకు బిల్డ్ ఏపీ కార్యక్రమం నుంచి మినహాయింపునిస్తున్నాం. ఒకవేళ ఏవైనా జిల్లాల్లో వీటికి సంబంధించిన భూములను మాస్టర్‌ప్లాన్‌లో చేరిస్తే వెంటనే తొలగించాలి' అని బీఏపీకి, కలెక్టర్లకు సీఎంవో ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్‌బీసీసీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఒప్పందాన్ని సవరిస్తూ ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఉందని రెవెన్యూ శాఖ సీనియర్ అధికారి ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలియజేశారు.

తిరుమలలోని పాపవినాశనం మార్గంలోని కల్యాణవేదిక

కల్యాణానికొక ముడి!

'అన్‌మ్యారీడ్' సర్టిఫికెట్ ఉంటేనే కల్యాణ వేదికలో పెళ్లి.. టీటీడీ కొత్త నిబంధన

తిరుమల, విజయవాడ, నవంబరు 20: తిరుమల కల్యాణవేదికలో టీటీడీ ద్వారా పెళ్లి చేసుకోవాలంటే ఇకపై తప్పనిసరిగా 'అన్‌మ్యారీడ్ సర్టిఫికెట్' ఉండాల్సిందే! ఈ మేరకు టీటీడీ బుధవారం ఆదేశాలు జారీచేసింది. రెండునెలల క్రితమే దీనిపై నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఇకపై దానిని కఠినంగా అమలు చేయాలని భావిస్తోంది. శ్రీవారి సన్నిధిలో పెళ్లి చేసుకోవాలనుకునేవారికి తిరుమలలోని 'కల్యాణవేదిక'లో టీటీడీనే ఉచితంగా వివాహాలు జరిపిస్తుంది. దీనికోసం వధువు, వరుడు పుట్టినతేదీలు, విద్యార్హతా పత్రాలు, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, శుభలేఖ, లగ్నపత్రికను సమర్పించాల్సి ఉంటుంది. వధువు, వరుడి తల్లిదండ్రులు తప్పనిసరిగా వివాహానికి హాజరుకావాలి. ఒకవేళ ఏవరైనా మరణించి ఉంటే, వారి డెత్ సర్టిఫికెట్ జతచేస్తేనే ఆ దరఖాస్తును పరిశీలిస్తారు. అయితే ఇటీవల టీటీడీకి కొన్ని సమస్యలు వచ్చిపడ్డాయి. కొందరు భార్య లేక భర్త విడిపోయి తిరుమలలో రెండో వివాహం చేసుకోవటంతో మొదటి భర్త లేక మొదటి భార్య నుంచి ఇబ్బందులొస్తున్నాయి. దీంతో ఇతర పత్రాలతో పాటు 'అన్‌మ్యారీడ్ సర్టిఫికెట్' కూడా జత చేయాలని నిబంధన విధించారు. ఎవరైనా ఆ సర్టిఫికెట్ తీసుకురాకపోతే వధువు, వరుడి వయస్సు 25లోపు ఉన్నా, టీటీడీ ఉద్యోగుల్లో ఎవరైనా తెలిసినవారుఉన్నా లేఖ రాయించుకుని పెళ్లికి అనుమతిస్తున్నారు. వయసు అధికంగా ఉండే వారిని మాత్రం ఇప్పటిదాకా తిరస్కరిస్తున్నారు. ఇకమీదట అందరికీ 'అన్‌మ్యారీడ్ సర్టిఫికెట్' తప్పనిసరి చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. వధువు,వరుడు తమ ప్రాంతాల ఎమ్మార్వో లేక తహసీల్దార్ నుంచి ఈ సర్టిఫికెట్ పొంది అందజేయాల్సి ఉంటుంది. ఎమ్మార్వో, తహసీల్దార్ అందుబాటులో లేకపోతే వీఆర్వో, గ్రామ పంచాయతీ బాధ్యుల నుంచి సర్టిఫికెట్ తీసుకురావచ్చు. మరోవైపు కల్యాణవేదికలో జరిగే వివాహ వేడుకను వీడియో రికార్డు చేసుకునేందుకు అదనపు లైట్ల అమరికకు వీలులేదని టీటీడీ కొత్త నిబంధన విధించింది. వీడియోగ్రఫీ కోసం అదనపు ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుకు వినియోగించే విద్యుత్‌కేబుళ్ల వల్ల కరెంట్ షాక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో సాధారణ లైటింగ్‌తో మాత్రమే ఫొటోలు, వీడియోలు తీసుకోవచ్చని, అదనపు లైట్ల వైరింగ్ ఏర్పాటు చేయటం నిషిద్ధమని కల్యాణవేదికలో సూచికబోర్డులు ఏర్పాటుచేశారు.

లోకం తీరు

చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
విశాఖపట్నం	22.4	30.8
కర్నూలు	23.1	32.3
విజయవాడ	23.6	31.0
ప్రకాశం	24.7	31.6
హైదరాబాద్	21.0	30.6

తేలికపాటి వర్షాలు

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఈశాన్య, తూర్పు దిశల నుంచి గాలులు వీస్తున్నాయి. ఈ కారణంగా రాబోయే రెండు రోజులు దక్షిణ కోస్తాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని వెల్లడించింది.

అయోధ్యపై సుప్రీం తీర్పును ముస్లింలు అంగీకరించాలి

అయోధ్యపై సుప్రీం కోర్టు తీర్పును ముస్లింలు అంగీకరించాలి. రివ్యూ పిటిషన్ వేయడం వల్ల లాభం లేదు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంతో దేశం చాలా ఇబ్బందులకు గురైంది. ఈ వివాదానికి తెర వేసి దేశంలో మౌలిక సమస్యలపై దృష్టి పెట్టాలి.

- అష్టల్ అన్సారీ, బీఎస్పీ ఎంపీ

హైదరాబాద్ నుంచి డబ్బు సంచులతో వచ్చేవాళ్లు బీజేపీకి అతి పెద్ద మిత్రులు

హైదరాబాద్ నుంచి డబ్బు సంచులతో బెంగాల్ రాష్ట్రానికి వస్తూ ముస్లిం సానుభూతిపరులుగా చెప్పుకొంటున్నవారు బీజేపీకి అతి పెద్ద స్నేహితులు. బయటి నుంచి వచ్చే నాయకులను నమ్మవద్దు. బెంగాల్ నాయకులపైనే విశ్వాసం ఉంచండి. వారే మీ సమస్యలపై పోరాడతారు.

- మజ్లిస్ అధినేత అసదుద్దీన్‌నుద్దేశించి ఓ సభలో బెంగాల్ సీఎం మమత వ్యాఖ్యలు

బబుల్ గమ్‌తో దంతక్షయం దూరం

లండన్, నవంబరు 20: తీపిలేని బబుల్ గమ్(సుగర్ ఫ్రీ) నమలడం వల్ల దంతక్షయం తగ్గుతుందని శాస్త్రవేత్తల తాజా అధ్యయనంలో వెల్లడైంది. అంతే కాకుండ

భూములమ్మి సంక్షేమ పథకాలా?: విమలక్క

జగ్గంపేట, నవంబరు 20: ప్రభుత్వ భూములు పేదలకు పంచడమో, ప్రజోపయోగ పనుల కోసమో వినియోగించాలే తప్ప సంక్షేమ పథకాల కోసం విక్రయించడం సరికాదని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క విమర్శించారు. తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేటలో బుధవారం అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, అసైన్డ్ భూములు, ఆక్రమణల్లో భూముల కోసం కొంత ధర ప్రకటించి వాటిని విక్రయించేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు.

పసుపు రైతు ఆత్మహత్య

ప్రొద్దుటూరు, నవంబరు 20: గిట్టుబాటు ధర లభించక, సాగు కోసం చేసిన అప్పులు తీరక ఓ పసుపు రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడప జిల్లా ఖాజీపేట ఇంద్రానగర్‌కు చెందిన టప్పా నాయబ్‌రసూల్ (40) తనకున్న అర ఎకరం పొలంతోపాటు మరో ఎకరం పొలాన్ని కౌలుకు తీసుకుని కొన్ని సంవత్సరాలుగా పసుపు సాగు చేస్తున్నాడు. గిట్టుబాటు ధర లభించకపోవడంతో అప్పుల భారం పెరిగిపోయింది. దీంతో తన పొలాన్ని, ఇంటిని విక్రయించినా... ఇంకా అప్పు ఉండటంతో మనస్తాపానికి గురై బుధవారం ఇంట్లోనే విషద్రావణం సేవించాడు. కడప రిమ్స్‌కు తరలించగా మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఫాస్టాగ్ జారీకి రూ.100

1 నుంచి అన్ని వాహనాలకు తప్పనిసరి

జాతీయ రహదారులపై తిరగాలంటే ఇకపై వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి. డిసెంబరు 1 నుంచి అన్ని వాహనాలకూ ఫాస్టాగ్ ఉండాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా, ట్రాఫిక్ సమస్యలు రాకుండా ఉండేందుకు ఫాస్టాగ్‌ను అమల్లోకి తెస్తున్నారు. ఫాస్టాగ్ ఉంటే వాహనదారులు టోల్‌ప్లాజాల దగ్గర ఆగి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్‌ఎఫ్‌ఐడీ) ఆధారిత ఫాస్టాగ్‌ను వాహనం ముందు అద్దానికి అతికిస్తే.. టోల్‌ప్లాజాలోని స్కానర్లు దాన్ని స్కాన్ చేస్తాయి. వెంటనే దానికి అనుసంధానమైన ప్రీపెయిడ్ లేదా సేవింగ్స్ ఖాతాల నుంచి టోల్ రుసుము ఆటోమేటిక్‌గా కట్ అయిపోతుంది. వినియోగదారులు తమ ఖాతాల్లో తగిన నిల్వ ఉంచుకుంటే చాలు. మరోవైపు టోల్‌ప్లాజాల్లో ఒక్క లేన్ మినహా మిగిలిన వన్నీ ఫాస్టాగ్ లేన్లుగా మార్చాలని ఎన్‌హెచ్ఏఐ ఇప్పటికే నిర్ణయించింది. డిసెంబరు 1 నుంచి ఫాస్టాగ్ లేని వాహనాలు ఆ ఒక్క లేన్‌లోనే నగదు చెల్లించి వెళ్లాలి. పొరపాటున ఫాస్టాగ్ లేన్లలోకి వెళ్తే రెట్టింపు రుసుము వసూలు చేస్తారు. ఈ మేరకు కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసింది.

ఎలా తీసుకోవాలంటే..

దేశంలోని అన్ని పెద్ద బ్యాంకులూ తమ వినియోగదారులకు ఫాస్టాగ్ చెల్లింపుల సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాయి. ఈ ఫాస్టాగ్.. వినియోగదారుల సేవింగ్స్ ఖాతాకు అనుసంధానమై ఉంటుంది. వాహనాలు టోల్‌ప్లాజాలను దాటేటప్పుడు ఆటోమేటిక్‌గా నిర్దేశిత రుసుములు ఆయా బ్యాంకు ఖాతాల్లో నుంచి కట్ అవుతాయి. ఎస్బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, కోటక్ మహీంద్రా బ్యాంకులు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ (ఎన్ఈటీసీ) కార్యక్రమంలో భాగస్వాములై ఉన్నాయి. భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా భారత జాతీయ చెల్లింపుల సంస్థ (ఎన్‌పీసీఐ) ఆధ్వర్యంలో ఎన్ఈటీసీని ఏర్పాటు చేశారు. ఫాస్టాగ్ జారీ చేసేందుకు ఎస్బీఐ రూ.100 రుసుము (పన్నులతో కలిపి)గా వసూలు చేస్తోంది.

వివిధ వాహనాలకు ఫాస్టాగ్ ఇచ్చేందుకు ఎస్బీఐ నిర్దేశించిన చార్జీలు

క్రమసంఖ్య	వాహన శ్రేణి సంఖ్య	వాహన వివరం	సెక్యూరిటి నగదు	కనిస బ్యాలెన్స్
1	4	కారు/జీపు/వ్యాన్/ టాటా ఏస్, అలాంటి తేలికపాటి మినీ వాణిజ్య వాహనాలు	200	100
2	5	తేలికపాటి వాణిజ్య వాహనాలు	300	140
3	6	మూడు యాక్సిల్‌ల వాణిజ్య వాహనాలు	400	300
4	7	బస్సు/ట్రక్కు	400	300
5	12	4 నుంచి 6 యాక్సిల్	400	300
6	15	7 అంతకంటే ఎక్కువ యాక్సిల్‌లున్నవి	400	300
7	16	నిర్మాణరంగ భారీ యంత్రాలు/ భూమి చదును చేసే పరికరాలు	400	300

గిరిజన ప్రాంతాల్లో సత్యసాయి మిషన్

▸▸ సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమీష్ పాండే

సత్యసాయి మిషన్ బ్రోచర్లను విడుదల చేస్తున్న ట్రస్టు సభ్యులు

ధర్మవరం, నవంబరు 20: దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో సత్యసాయి మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమీష్ పాండే పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి జయంత్యుత్సవాల సందర్భంగా మూడవ రోజు సత్యసాయి సేవాదళ్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిమీష్ పాండే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇప్పటికే సత్యసాయి సేవలు కొనసాగుతున్నాయని, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలకు మరింత సేవలందించాలని సత్యసాయి మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

త్రికోటేశ్వర స్వామి సేవలో హైకోర్టు జడ్జి

నరసరావుపేట రూరల్, నవంబరు 20: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శివశంకరరావు బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి న్యాయమూర్తికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య ఇంజినీర్ శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నం.2 నుండి 10/19-20 తేది :19.11.2019

కృష్ణా జిల్లాలోని వివిధ మండలాలలో 10 CPWS పథకం పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. **అంచనా విలువ: రూ.300.00 లక్షలు, 10 పనుల కొరకు.** ఇ-మార్కెట్‌లో టెండరు డాక్యుమెంట్ల లభ్యత: 25.11.2019న ఉ.10.30 గం. నుండి 09.12.2019న మ. 03.00 గం. వరకు. టెండరు అంగీకరించబడు తేదీలు: 25.11.2019 ఉ.10.30 గం. నుండి 09.12.2019న సా.4.00 గం. వరకు. బిడ్ తెరుచు తేది:09.12.2019న సా.5.00 గం.లకు ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేది: 11.12.2019న ఉ.11.00 గం.కు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడగలరు. ఫోన్ : 9100121346.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, RWS&S(P) డివిజన్, విజయవాడ

DIPR RO No.1081/CL/ADVT/1/1/2019-20, Dt: 20.11.2019

ధర్నా చేస్తున్న మహిళలకు నచ్చజెప్తున్న పోలీసులు

షేర్‌మహ్మద్‌పేట(జగ్గయ్యపేట రూరల్), నవంబరు 20: కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేటలో ఇసుక అక్రమ రవాణాలో తమ కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ అధికార పార్టీకి చెందిన కుటుంబం ధర్నాకు దిగింది. షేర్‌మహ్మద్‌పేటలో మంగళవారం వేకువ జామున ఇసుక లారీ, ఎస్కవేటర్‌తో పాటు ఐదుగురిని పోలీసులు అరెస్ట్‌చేశారు. ఇసుక నిల్వ చేశారన్న కారణంతో ఆకుల ప్రసాద్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, గ్రామానికి చెందిన నాయకులు శ్రీను, వినోద్, కమలేష్, రాఘవ, శ్రీకాంత్, సుభాష్, కృష్ణ తదితరులు ప్రతిరోజూ ఇసుక అక్రమ రవాణా చేస్తూ లక్షలు సంపాదిస్తుండగా, తమ కుమారుడిని మాత్రం బలిపశువును చేశారని అతని తల్లి కృష్ణకుమారి ఆరోపించింది. దీనిపై చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా తీసుకోకుండా బెదిరించారని, తమకు న్యాయం జరిగేంత వరకు ధర్నా విరమించేది లేదని స్పష్టం చేసింది. స్థానిక నేతలు నచ్చజెప్పేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. సీఐ నాగేంద్రకుమార్, చిల్లకల్లు ఎస్ఐ అభిమన్యు సంఘటనా ప్రాంతానికి చేరుకుని ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో బాధితులు ధర్నా విరమించారు.

వాహనాలు అమ్మకము

Vehicle No.	Make & Model	Year
AP04TU8249	MAHINDRA BOLERO PICK UP	2014
AP16AG9657	MAHINDRA 475 DI	2006
AP05TF0014	TATA LPK 2518 FBT	2011
AP16TC4589	TATA LPK 2518 FBT	2011
AP16CD2959	MAHINDRA VERITO	2012
AP16TA4182	MAHINDRA MAXI TRUCK	2010
AP37X6565	AL ST 1613 H FBT-T	2008
AP37U6672	TATA SK 1612 FBT	2000
AP07TU4343	TATA SK 1613 FBT	2007
AP16TT7787	TATA SE 1613 TURBO	2002
AP07TC2059	TAFE 241	2012
AP16DN0939	TATA TIAGO XZ	2016
AP16TVA0534	TATA MAGIC	2014
AP26AA8727	MAHINDRA 475 DI	2008
AP16TF7872	TATA ACE	2016
AP16TF4205	MAHINDRA ALFA	2015
AP27W7279	TATA LPT 2515 TCIC	2007
AP31TB3555	TATA LPT 2518 TC	2011
AP16TX5706	TATA LPK 2518 TC	2008
AP16TF2766	TATA ACE	2014
AP16TD1189	TATA ACE	2012
AP37TC1751	ACE SUPER	2012
AP16TB7449	TATA LPS 4018	2010
AP03Y6843	TATA LPK 2518 FBT	2010
AP31TF4356	TATA SE 1613 TURBO	2011
AP16TD7929	AL DOST	2013
AP16TV1575	TATA LPT 2515 TURBO	2005
AP04X1453	AL TAURUS 2516 H	2007
AP16TW2939	TATA LPT 1613 TURBO	2006

AUCTION PLACE : SHRIRAM AUTO MALL, GUTTIKONDA SIVANARAYANA YARD, NEW AUTONAGAR, KANURU, VIJAYAWADA
AUCTION DATE : 21-11-2019
Cont : **SHRIRAM TRANSPORT FINANCE Co. Ltd.**
D No:- 27-12-34, BSN REDDY COMPLEX, 3rd Floor, Gudavallivari Street, VIJAYAWADA. Ph: 0866-2579197.
90320 58999, 98499 81258, 99499 11574

1365.2019

ఆర్సీ.ఎ3/40/2019 తేది : 9-10-2019

శ్రీయుత ప్రత్యేక కలెక్టరు (భూ.సే), తెలుగుగంగ ప్రాజెక్టు, నెల్లూరు వారి కార్యవర్తనములు ప్రస్తుతము : శ్రీమతి సదా భార్గవి., ఎం.ఏ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం.VII

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావలి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణములను ఎ.3.21 ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీకొలను డిస్ట్రిబ్యూటరీ క్రింద 9 ఆర్ మేజర్‌లోని జి.కె.యన్. కాలువ నిర్మాణము కొరకు నెల్లూరుజిల్లా ఎ.యస్.పేట మండలము, కాకర్లపాడు గ్రామమునకు సంబంధించిన భూములు కావలెనని శ్రీ ప్రత్యేక కలెక్టర్, తెలుగుగంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములను విచారణ జరిపిన పిమ్మట వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనము నిమిత్తము భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2015-16 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీయుత ప్రత్యేక కలెక్టర్, తెలుగుగంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించిన ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజాప్రయోజనమునకై అనగా శ్రీకొలను డిస్ట్రిబ్యూటరీ క్రింద 9 ఆర్ మేజర్‌లోని జి.కె.యన్. కాలువ నిర్మాణము కొరకు అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు మండలము : అనుమసముద్రంపేట గ్రామము : కాకర్లపాడు

క్రమ సంఖ్య	సర్వే నెం. సబ్. డి. నెం.	మొత్తం విస్తీర్ణం ఎ. సెం.	భూసేకరణ క్రింద విస్తీర్ణము ఎ.సెం.	తరగతి	పట్టాదారు పేరు	అనుభవదారుని పేరు	సరిహద్దులు: తూర్పు	దక్షిణం	పశ్చిమ	ఉత్తర	చెట్లు, కట్టడములు, పంట వివరములు
24 యల్.డి.పి. కి.మీ.0.000 నుండి కి.మీ.0.250 వరకు											
1.	338/1-2	0.17	0.17	పట్టా మెట్ట	మండవ పూర్ణచంద్రరావు తండ్రి రామమోహన్	మండవ పూర్ణచంద్రరావు తండ్రి రామమోహన్	333	338/2	331	332	సాగు
25 ఆర్ డి.పి.కి.మీ. 0.000 నుండి కి.మీ.0.450 వరకు											
2.	331/1 ఎ	0.61	0.61	పట్టా మెట్ట	చిన్నం వినోద్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	చిన్నం వినోద్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	324	341	332	330	సాగు, వేప-35, తాటి-15, తురక వేప-10, వెదురు గుట్టలు-30,మామిడి-8 ఇనుప కంచెరాళ్ళు-56
3.	330/1	0.30	0.30	పట్టా మెట్ట	చిన్నం ప్రసీత్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	చిన్నం ప్రసీత్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	325	341	331	328	సాగు, వేప-20, మామిడి-8,తాటి-33, వెదురుగుట్టలు-40 ఇనుపకంచే రాళ్ళు-55
4.	328/2	0.62	0.62	పట్టా మెట్ట	చిన్నం మమత భర్త వినోద్‌కుమార్	చిన్నం మమత భర్త వినోద్‌కుమార్	425	329	325	327	సాగు, జామాయిల్ (రెండవ క్రాపు) టేకు-10, వేప-10 తాటి-132
	మొత్తం	1.53	1.53								
26 ఆర్.డి.పి. కి.మీ. 0.000 కి.మీ. 0.375 వరకు											
5.	340/1 బి	0.16	0.16	పట్టా మెట్ట	మండవ మంగమ్మ భర్త రంగారావు	మండవ మంగమ్మ భర్త రంగారావు	331	దిరమన గ్రా.హ	దిరమన గ్రా.హ	331	సాగు, జామాయిల్
6.	331/1 సి	0.32	0.32	పట్టా మెట్ట	చిన్నం వినోద్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	చిన్నం వినోద్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	324	341	332	330	సాగు, 5 హెచ్.పి. బోర్-1, తాటి-8, తుమ్మ -2, వెదురుగుట్టలు-10, ఇనుప కంచే రాళ్ళు-45
7.	330/3	0.46	0.46	పట్టా మెట్ట	చిన్నం ప్రసీత్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	చిన్నం ప్రసీత్‌కుమార్ తండ్రి మధుసూదన్‌రావు	325	341	331	328	సాగు, తాటి-30, వేప-15, వెదురుగుట్టలు -25, ఇనుప రేకుల ఇల్లు (ఓపెన్ షెడ్) 5.3x9.6 మీ. ఇనుప కంచేరాళ్ళు-55
	మొత్తం	0.94	0.94								
27 యల్.డి.పి. కి.మీ. 0.000 కి.మీ. 0.200 వరకు											
8.	340/3బి	0.57	0.52	పట్టా మెట్ట	చిన్నం ముని సమీర భర్త ప్రమోద్‌కుమార్	చిన్నం ముని సమీర భర్త ప్రమోద్‌కుమార్	331	దిరమన గ్రా.హ	దిరమన గ్రా.హ	331	సాగు, జామాయిల్ (రెండవ క్రాపు), టేకు 60, వేప-20, తాటి-15
			0.05		వళ్ళూరు వెంకటేష్ తండ్రి శివప్రసాద్	వళ్ళూరు వెంకటేష్ తండ్రి శివప్రసాద్					బీడు
	మొత్తం	0.57	0.57								
మొత్తం		3.21	3.21								

ఈ భూముల ప్లాను శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలో పైనా తనిఖీ చేసుకోవచ్చును.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు మనులు, ఇసుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- శ్రీమతి సదా భార్గవి , ఎం.ఏ., ప్రత్యేక కలెక్టరు, తెలుగు గంగప్రాజెక్టు, నెల్లూరు.

లాటిన్ అమెరికాలో..

చిలీలో నెలరోజులకుపైగా సాగిన ప్రజా ఉద్యమం సామాన్యుల సంక్షేమాన్ని కాంక్షించే కొత్త రాజ్యాంగాన్ని సాధిస్తున్న తరుణంలోనే, మరో లాటిన్ అమెరికా దేశమైన బొలీవియాలో మూల వాసుల నాయకుడు కార్లోస్ మొరేల్స్ అమెరికా దన్నుతో జరిగిన సైనిక కుట్రతో పదవీచ్యుతుడైనాడు. సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, ప్రజాశ్రేయస్సుకు పెద్దపీటవేసే పెను సామాజిక రాజకీయ మార్పుకోసం చిలీ వాసులు పోరాడుతున్న దశలోనే, సంక్షేమాన్ని ఉపేక్షించి, అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అగ్రప్రాధాన్యం ఇచ్చే సైనిక పాలన బొలీవియాలో వచ్చింది.

సంక్షేమానికిస్థానంలేని రాజ్యాంగాన్ని తిరగరాయవలసిందేనని చిలీ ప్రజలు చేసిన పోరాటాలకు తలొగ్గి, ప్రభుత్వం ముందుగా ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధపడుతున్నది. ప్రస్తుత రాజ్యాంగం అమెరికా ఆశీస్సులతో దేశాన్ని ఏలిన సైనిక పాలకుడు పినోషె ముందుకాలం నాటిది. దేశ ప్రజలకు ఆరోగ్యం, విద్య ఇత్యాది బాధ్యతలు లేని ఈ రాజ్యాంగం స్థానంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసే కొత్త రాజ్యాంగం రావాలన్నది ప్రజల డిమాండ్. రాజ్యాంగాన్ని మార్చాలని మీరు కోరుకుంటున్నారా? అన్న ప్రశ్నతో పాటు, కొత్త రాజ్యాంగ రచనా సంఘంలో ఎవరి ప్రాతినిధ్యం ఎంతమేరకు ఉండాలన్న రెండవ ప్రశ్నలో మూడు ప్రత్యామ్నాయాలను ఏప్రిల్‌లో జరగబోయే రెఫరెండమ్‌లో ప్రభుత్వం ప్రజల ముందు ఉంచబోతున్నది. మెట్రో చార్జీల రేట్ల పెంపుతో కడుపుమండి, 'మా ఉద్యమం ఈ ముప్పై పెసోలకోసం కాదు' అని విస్పష్టంగా ప్రకటించి, 'చిలీ మేలుకొంది' అన్న నినాదంతో దేశరాజధాని సహా ప్రధాన నగరాలన్నింటిలో వేలాదిమంది సాగించిన మహోజ్వల పోరాట విజయం ఇది. సరళీకృత ఆర్థిక విధానాలతో సామాన్యులకు విద్య, వైద్యం దూరమై, వేతనాల్లో కోతలు, సంక్షేమ పథకాల్లో కత్తిరింపులు కొనసాగుతున్న కాలం గతించిపోవాలన్నది చిలీవాసుల కోరిక. సైనిక నియంత ఆగస్టో పినొషెను ముందుపెట్టి, ప్రజాస్వామ్యవాది ఎలెండీని అధికారం నుంచి దించివేసి, హత్యచేయించి అమెరికా తన ఆర్థిక విధానాలను రుద్దిన ఫలితంగా చిలీలో ప్రభుత్వరంగమూ, సంక్షేమమూ చావుదెబ్బతినిపోయి బహుళజాతి సంస్థలు మాత్రమే బాగుపడిన విషయం తెలిసిందే.

చిలీ ప్రజలు ఏ విధానాలకు వ్యతిరేకంగా పోరాడారో వాటినే బొలీవియాపై రుద్దేందుకు ఇప్పుడు అక్కడ సైనికకుట్ర జరిగింది. సన్నగిల్లిన సంక్షేమాన్ని తిరిగి బతికించుకొనేందుకు చిలీవాసులు ప్రయత్నిస్తుంటే, బొలీవియాలో అమలు జరుగుతున్న సంక్షేమాన్ని చిదిమేసేందుకు సైనిక కుట్ర జరిగింది. చిలీ ఎలెండీ ఏ విధానాలను అమలు చేసినందుకు అమెరికా హత్యచేయించిందో, అవే కారణాలతో బొలివియా మొరేల్స్‌ను సైనికకుట్రతో అమెరికా అధికారంనుంచి దించేసింది. కార్మికోద్యమ నేతగా, మూలవాసుల నాయకుడిగా, ప్రజాసంక్షేమ సారథిగా దశాబ్దంన్నర పాటు దేశాన్ని ఏలిన మొరేల్స్ తన పాలనలో దేశాన్ని సామాజిక-ఆర్థిక అభివృద్ధికి మంచి నమూనాగా తీర్చిదిద్దాడు. తన ముందు పాలకుడు ప్రైవేటుపరం చేసిన రవాణా, ఇంధనం ఇత్యాది రంగాలను జాతీయం చేశాడు. గనులనూ, వనరులనూ ప్రభుత్వరంగంలోకి తెచ్చి, విద్యనూ వైద్యాన్నీ సార్వత్రికం చేశాడు. సహజవాయువును జాతీయం చేయగా సమకూరిన సొమ్మును దారిద్ర్యనిర్మూలనకు ఉపయోగించాడు. భూగోళంపై ఉన్న లీథియం నిల్వల్లో డెబ్బయ్‌శాతం బొలీవియాలో ఉన్నాయి. రానున్న విద్యుత్ బ్యాటరీల యుగంలో అత్యంత కీలకమైన ఈ వనరును కార్పొరేట్ కంపెనీలు తన్నుకుపోవడానికి ఆయన అనుమతించలేదు. ప్రభుత్వరంగ భాగస్వామ్యానికి పట్టుబడుతూ, పలు కంపెనీలను ఇప్పటికే దేశంనుంచి పంపేయడంతో అమెరికా కంపెనీలు ఆగ్రహంతో రగిలిపోతున్నాయి. ఈ స్థితిలో ఎన్నికల్లో అన్యాయం జరిగిందన్న ఆరోపణతో మితవాదపక్షాలు, పోలీసు, మిలటరీ ఆయనపై దండెత్తాయి. ఆమెరికా ఆశీస్సులతో సాగిన ఈ సైనిక కుట్రను ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రతిఘటించడం, కార్మికులు, రైతులు, గిరిజనులు సాయుధబలగాలను ఎదిరించడం మొరేల్స్ ప్రజామద్దతుకు నిదర్శనం. కాల్పులు, గృహదహనాలు, మూలవాసులపై అఘాయిత్యాలతో దేశాన్ని అగ్నిగుండంగా మార్చివేసి, చివరకు, 'శాంతి, సుస్థిరతల స్థాపన' సాధ్యపడాలంటే రాజీనామా చేయాల్సిందేనని సైనిక దళాల అధినేత ఒత్తిడి తేవడంతో మొరేల్స్ రాజీనామా చేసి మెక్సికోలో ఆశ్రయం పొందవలసి వచ్చింది. ఈ సైనిక కుట్రని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రజాస్వామ్య చరిత్రలో మరుపురాని ఘట్టంగా అభివర్ణించి, భవిష్యత్తులో వెనెజువెలా, నికరాగ్వాల పని పడతానని హెచ్చరించాడు. చిలీ ప్రజల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామ్యాన్నీ, సంక్షేమాన్నీ పరిరక్షించుకొనేందుకు బొలీవియన్లు పాటుపడతారని ఆశిద్దాం.

విమర్శిస్తున్నందుకేనా ఈ వేధింపు?

సందర్భం

■ కె. శ్రీనివాస్

టెర్రరిజం తుపాకులతో రాదు, ఆలోచనలతో వస్తుంది. కాబట్టి, సిఆర్‌పిఎఫ్ అటవీ, గ్రామీణ ప్రాంతాలలోని వామపక్ష తీవ్రవాదులనే కాక, అర్బన్ నక్సలైట్ల పని కూడా పట్టాలి- అంటూ కేంద్ర హోంమంత్రి ఆ మధ్య ఈ కేంద్ర సాయుధ బలగాల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఒక సందేశం ఇచ్చారు. హింసను హింసతో చర్యను చర్యతో ఎదుర్కొంటారనుకుందాం, మరి ఆలోచనలను కూడా బలప్రయోగంతోనే ఎదుర్కొనాలా? ఆలోచనలను ఆలోచనలతోనే ఎదుర్కొనాలి, రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కొనాలి- అని గతంలో పెద్దలు చెబుతుండేవారు. కేంద్ర హోంమంత్రి కానీ, సాక్షాత్తూ ఈ దేశ ప్రధానమంత్రి కానీ, గోల్వాల్కర్‌గారి "ఆలోచన గుచ్ఛం" నుంచి ప్రేరణ పొందినవారు. తాము కోరుకున్న భారతదేశాన్ని నిర్మించడం కోసం ఆలోచనలను బలంగా వ్యాపింపజేసి, వాటిని ఆచరణలోకి తెచ్చి, వాటి విజయాలను ప్రత్యక్షంగా చూస్తున్నవారు. మరి వారి ఆలోచనలను ఎవరైనా బలప్రయోగంతో అణచిపెట్టి ఉంటే, వారి పరిస్థితి ఎట్లా ఉండేది?

దేశాన్ని తాము అనుకున్న పద్ధతికి మార్చాలని ఆలోచన ఉన్నవారందరికీ ఉంటుంది. యథాతథ స్థితి నచ్చకపోవడం, దాన్ని మరమ్మత్తు చేయడమో, సమూలంగా మార్చడమో చేయాలనుకోవడం సహజం. అయితే, ప్రస్తుత స్థితిలోని ఏది ఎందువల్ల నచ్చలేదు, దేన్ని ఎట్లా మార్చాలి- అన్న అంశాల మీద భిన్నమయిన అభిప్రాయాలు ఉండవచ్చు. వాటిని ఆయా మార్గాల సాధకులు ప్రచారం చేయడం, ప్రజలను ఏదో ఆచరణకు ప్రేరేపించడం- ఒక ప్రక్రియ. ప్రజాస్వామ్యంలో భిన్న భావాలు, ప్రక్రియలు కూడా పక్కపక్కన సహజీవనం చేస్తాయి. ఒకరి ఉనికిని మరొకరు గౌరవించుకుంటారు. ప్రయోజనాల ఘర్షణ వచ్చినప్పుడు ప్రజాస్వామిక పద్ధతులలో పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తారు. అధికారంలో ఉండే పక్షమైనా అంతే, తన ప్రతిపక్షాలను అది మనుగడ సాగించనివ్వాలి, అనేక రకాల అభిప్రాయాలను ప్రచారం చేసే స్వేచ్ఛ ఇవ్వాలి. భావాలకు భావాలతో సమాధానం ఇవ్వాలి. మరి, కొన్ని రకాల భావాలు అశాంతి కలిగిస్తేనో, చట్టాన్ని ఉల్లంఘిస్తేనో? ఎక్కడైతే చట్టం ఉల్లంఘనకు ఆస్కారం ఉంటుందో అప్పుడు చట్టం చెప్పినట్టు వ్యవహరించవలసిందే. చట్టం చెప్పినట్టే కారిన్యాన్ని, చట్టం చెప్పినట్టే ఔదార్యాన్ని, చట్టం చెప్పినట్టే నియమపాలనను ప్రభుత్వం కూడా చేయవలసి ఉంటుంది. ఎన్నికల ద్వారా ప్రధానరాజకీయ క్షేత్రంలో ఉంటున్న కమ్యూనిస్టులైనా, మావోయిస్టులని పిలుస్తున్న విప్లవకమ్యూనిస్టులైనా, ఇతర సాయుధ, మిలిటెంట్ సంస్థలైనా, వారు చట్టం లోపల వ్యవహరిస్తున్నంత వరకు వారి పనులకు ఏ రాజ్యమూ అడ్డుపడకూడదు. వారు ఏదైనా ఉల్లంఘనకు పాల్పడినప్పుడు చట్టప్రకారం చర్య తీసుకోవడాన్ని ఆయా సంస్థలు కూడా తప్పుపట్టకూడదు. సమాజాన్ని సంస్కరించడమో, మరమ్మత్తు చేయాలనుకోవడమో ఆలోచనలుగా తప్పు కావు, వాటి ప్రచారం తప్పు కాదు. సమాజాన్ని ఆ ఆలోచనలకు అనుగుణంగా విశ్లేషించి మంచిచెడ్డలు చెప్పడం తప్పు కాదు.

అటువంటి విశ్లేషణలను విని, చదివి, తెలుసుకుని ప్రభుత్వాల మీదనో, వ్యవస్థల మీదనో వెగటు, వ్యతిరేకత, అసహనం పెంచుకుంటే, దానికి ఆ ఆలోచనల బాధ్యత ఉండదు. ఉన్న పరిస్థితులదే బాధ్యత. గత ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశ ప్రధాన రాజకీయాల వైఫల్యమే, తీవ్రవాదం కానీ, ఉగ్రవాదం కానీ. రాజకీయనేతలు తమ స్వార్థం వల్లనో, అసమర్థత వల్లనో, దాస్యబుద్ధుల వల్లనో దేశాన్ని పరాధీనమూ దీనమూ చేసి, అందువల్ల వచ్చే అశాంతిని పరిష్కరించమని మాత్రం పోలీసులను, సేనలను పురమాయిస్తారు. మూలంలోనే చెదపట్టిన వ్యవస్థను వారు ఎంతకని కాపాడగలరు?

ఆలోచనలతో కూడా యుద్ధం చేయాలని తలపెట్టిన ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఆదివాసుల పక్షాన, మైనారిటీల పక్షాన, దళితుల పక్షాన మాట్లాడేవాళ్లను, రచయితలను, న్యాయవాదులను, హక్కుల కార్యకర్తలను అరెస్టు చేసి, వారికి బెయిల్ కూడా దొరక్కుండా చేయగలుగుతున్నాయి. అటువంటి మనుషులను జైళ్లలో పెట్టి కూడా, ఈ పెద్ద మనుషులు ఎట్లా ప్రపంచంలో తలెత్తుకుని తిరగగలుగుతున్నారో ఆశ్చర్యంగా ఉంటుంది. ప్రధాన రాజకీయ ప్రత్యర్థి పార్టీ నేతలను, అవినీతి ఆరోపణలున్నవారిని ఎంత కక్షతో జైళ్లలో ఉంచుతున్నారో, అంతకుమించిన పట్టుదలతో ఈ బికారి నిస్సహాయ మేధావులను కూడా బంధిస్తున్నారు. వికలాంగుడు, అనారోగ్య పీడితుడు అయిన ఒక ప్రొఫెసర్ జైలులో కనీస చికిత్సను సాధించుకోవడం అసాధ్యమవుతున్నది.



> ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి వ్యతిరేక వార్త మీద కేసులు పెట్టమని శాఖాధిపతులను కూడా ప్రభుత్వం పురమాయిస్తోంది. ఏమి కేసులు పెడతారో మరి, పరువునష్టాలో, క్రిమినల్ కేసులో, తెలియదు. తెలంగాణ ప్రభుత్వం ఏకంగా నక్సలైట్ కేసులే పెట్టి నోళ్లు నొక్కేయాలని చూస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు దారి చూపిస్తున్నది. ఆలోచనలను బతకనివ్వండి, వాటిని వ్యాపించనివ్వండి. తెలంగాణ కూడా ఒకనాడు ఆలోచనే. అది వ్యాప్తి చెందిన తరువాతనే ఒక ఉద్యమమైంది. ఆ చరిత్ర మరచిపోయి, ఆలోచనా రంగంలో పనిచేస్తున్నవారికి సంకెళ్లు బిగించాలనుకోవడం తప్పు. చాలా పెద్ద తప్పు. వెంటనే సరిదిద్దుకోండి.

కొన్ని కొన్ని అంశాల్లో రాష్ట్రాల మీద కేంద్రం నుంచి ఒత్తిడి వస్తుందో, రాష్ట్రాలే అత్యుత్సాహం ప్రదర్శిస్తాయో తెలియదు కానీ, కేంద్రం ఒక నల్ల చట్టానికి కొత్త కోరలు తొడగగానే దాన్ని వెంటనే అమలుచేయడానికి కొన్ని రాష్ట్రాలు ఉబలాటపడుతున్నాయి. తెలంగాణ, కేరళ రాష్ట్రాలు వాటిలో చెప్పుకోదగ్గవి. దేశవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలు 43 శాతం తగ్గిపోయాయని ఒకవైపు చెబుతారు. తెలంగాణలో అయితే వామపక్ష తీవ్రవాదాన్ని సరిహద్దులకు ఆవలనే నిలిపివేశామని చెప్పుకుంటారు. మరి, ఎందుకని గుప్పెడు మంది యువకులమీద, కార్యకర్తలమీద 'ఊపా' లాంటి చట్టం ప్రయోగిస్తారు? తెలంగాణలో అయితే వివిధ ప్రజాసంఘాల కార్యకర్తలు తప్ప ప్రజాసమస్యల మీద వీధుల్లోకి వచ్చి గట్టిగా గొంతెత్తగలిగే వారే కనిపించడం లేదు. వారిని కూడా మూసేసి, శాంతి సాధించాలనా? ఏలికల ఆలోచనలేమిటో అర్థం కాదు.

సాయుధ, అజ్ఞాత కార్యకలాపాలను నిరుత్సాహపరచడం వారి ఉద్దేశ్యమైతే, బహిరంగ రాజకీయ కార్యాచరణను అనుమతించి, ప్రోత్సహించాలి కదా? ఒకనాడు అజ్ఞాత జీవితంలో పనిచేసి, బయటకు వచ్చి సాధారణ జీవితంలో ఉంటూ, బౌద్ధిక రంగంలో పనిచేస్తున్నవారిని వేధించడం ఎందుకు? ఆలోచనలను నిర్బంధచర్యల ద్వారా చంపగలమా? ఏ ఆలోచనలయినా, వాటిలో అసంబద్ధత ఉంటే, లేదా ఆచరణలో విఫలమైతే అవే పరాజితమవుతాయి, అప్పుడే ఓడిపోతాయి. అంతే తప్ప, బహిరంగ జీవితంలో ఉంటూ, ప్రజల నిత్యజీవన సమస్యల మీద పోరాడేవారిని ఏవేవో నిరాధార సంబంధాలు అంటగట్టి, జైళ్లలోకి నెడితే ఫలితం ఉంటుందా? ప్రభుత్వ నిర్దేశాలకు పోలీసు యంత్రాంగం అత్యుత్సాహం కూడా తోడవుతే, బుద్ధిజీవులతో జైళ్లు కిటకిట లాడతాయి. ఇక సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, ఆలోచనాత్మక ఆచరణ- ఎక్కడినుంచి వస్తాయి?

మిత్రుడు, 'వీక్షణం' మాస పత్రిక సంపాదకుడు ఎన్. వేణుగోపాల్‌ను ఒక 'ఊపా' కేసులో నిందితుడిగా చేర్చడం తెలంగాణ ప్రభుత్వం అప్రజాస్వామికతకు పరాకాష్ఠ అని చెప్పాలి. ఇంగ్లీషులో 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ', 'సెమినార్', 'ఫ్రాంటియర్' వంటి పత్రికల కోవన చేర్చదగ్గ తెలుగు పత్రిక 'వీక్షణం'. ప్రఖ్యాత పాత్రికేయులు, ఆర్థిక విశ్లేషకులు కీర్తిశేషులు వి.హనుమంతరావు స్థాపించిన పత్రిక అది. అభివృద్ధిక్రమాన్ని, విధానాలను, సామాజికార్థిక అంశాలను లోతుగా, విద్యాస్థాయిలో విశ్లేషిస్తూ తెలుగునాట వామపక్ష, విప్లవ, దళిత, ప్రజాతంత్ర వర్గాలన్నిటికీ వేదికగా ఉంటున్నది. వీక్షణమూ దాని సంపాదకుడూ కూడా తెలంగాణ ఉద్యమానికి అపారమైన దోహదం చేసినవారు. ఉద్యమంలో పనిచేసిన వారికి, ప్రతిపక్షాల్లో ఉండినవారికి, అధికారంలో ఉన్నవారికి కూడా కావలసిన ఆర్థిక విశ్లేషణలు, నేపథ్యవివరణలు వేణుగోపాల్, పత్రిక ద్వారానూ, ఇతరత్రానూ కూడా అందించినవాడు. వేలాది సభల్లో ప్రసంగించి, వందలాది వ్యాసాలు, పదులసంఖ్యలో పుస్తకాలు రాసిన నిత్యఅక్షర క్రియాశీలిని అజ్ఞాత సంస్థలతో ముడిపెట్టి అభియోగాలు మోపడం దుస్సాహసం. ఏ ఒక్క ఆధారమైనా చూపగలరా, అతనిని నిందితుడిగా నిలబెట్టగలిగేది? వివిధ పత్రికలలో తెలంగాణ ప్రభుత్వ విధానాలను నిశితంగా విమర్శిస్తున్నందుకే కదా, ఈ కేసులు, వేధింపులు?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి వ్యతిరేక వార్త మీద కేసులు పెట్టమని శాఖాధిపతులను కూడా ప్రభుత్వం పురమాయిస్తోంది. ఏమి కేసులు పెడతారో మరి, పరువునష్టాలో, క్రిమినల్ కేసులో, తెలియదు. తెలంగాణ ప్రభుత్వం ఏకంగా నక్సలైట్ కేసులే పెట్టి నోళ్లు నొక్కేయాలని చూస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు దారి చూపిస్తున్నది.

ఆలోచనలను బతకనివ్వండి, వాటిని వ్యాపించనివ్వండి. తెలంగాణ కూడా ఒకనాడు ఆలోచనే. అది వ్యాప్తి చెందిన తరువాతనే ఒక ఉద్యమమైంది. ఆ చరిత్ర మరచిపోయి, ఆలోచనా రంగంలో పనిచేస్తున్నవారికి సంకెళ్లు బిగించాలనుకోవడం తప్పు. చాలా పెద్ద తప్పు. వెంటనే సరిదిద్దుకోండి. ■

ఇది విశ్లేషణా ? ఇంప్రెషనా?

ఆంధ్రజ్యోతిలో రాధాకృష్ణగారు భాషకు మతానికి ఉన్న లింక్ గురించి రాస్తూ జగన్ ప్రభుత్వానికి ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడంలో ఒక రహస్య అజెండా ఉన్నట్టు భయపెడ్తూ తన 'కొత్త పలుకు' కాలమ్‌లో ఒక వ్యాసం రాసారు (నవంబర్ 17, 2019). వ్యాసానికి "రహస్య అజెండా" అన్న శీర్షిక పెట్టి పబ్లిక్ పాలసీ గురించి వ్యాసం పబ్లిక్‌గా విశ్లేషిస్తూ రాసారు. రాధాకృష్ణ గారు ఇంగ్లీషు మాధ్యమాన్ని అమలు పరచడం వల్ల ప్రజలు మత పరంగా విడిపోతారు అని, ఇంగ్లీషు ప్రవేశ పెట్టడం వల్ల బీసీలు కూడా క్రైస్తవులు అవుతారని ఒక విశ్లేషణ చేసారు. నిజానికి విశ్లేషణగా అనిపించినా ఇది ఒక 'ఇంప్రెషన్' లానే ఉంది. ఇది చాలా సీరియస్ టాపిక్. ముఖ్యంగా సెన్సిటివ్ విషయం కూడాను. అంత క్రిటికల్ విషయంపై ఇంప్రెషన్‌ను విశ్లేషణగా రాసిన రాధాకృష్ణ గారి వ్యాసాన్ని పరిశీలిద్దాం. ఇది ఒక విశ్లేషణ కింద పరిగణించాలంటే అందుకు తగిన ఏ అంశాలను ఆయన చర్చించి ఉండవలసింది అనేది ఒకసారి గమనిద్దాం. ప్రస్తుతానికి రాధాకృష్ణ గారు చెప్పిందే కరెక్ట్ అనుకుని ముందుకెళదాం...

ముందుగా రాధాకృష్ణ గారు విశ్లేషించని విషయాలు రెండు ఉన్నాయి:

1. ఇంగ్లీష్ ఒక మాధ్యమంగా మన ప్రభుత్వ ఆఫీసుల్లో తరతరాలుగా వాడుతున్నారు. ఇంగ్లీషు నోట్స్ పెట్టి తెలుగు ఆఫీసుల్లో మనుగడ సాగిస్తున్న వాళ్ళు క్రైస్తవత్వాన్ని ఎలా అప్రీషియేట్ చేయకుండా ఉండిపోయారో ఆయన విశ్లేషించలేదు.

2. ఇంగ్లీషును స్కూళ్ళలో బోధించేది విదేశాల నుండి వచ్చిన టీచర్లు కాదు. ఈ ఆంధ్ర రాష్ట్రంలోనే హిందువులైన టీచర్లు ఇంగ్లీషులో పాఠాలు నేర్పినప్పుడు మతం ఎలా మార్పు జరగగలదో విశ్లేషించ లేదు.

అదే విధంగా రాధా కృష్ణ గారు విస్మరించిన విషయాలు రెండు ఉన్నాయి :

1. బైబిల్ మొదటగా రాయబడింది హీబ్రూ భాషలో. కాబట్టి- అరబిక్ ఉర్దూ అంటే ఇస్లాం అనీ, సంస్కృతం అంటే హిందూ అనీ (వేద భాష కాబట్టి) అనుకున్నట్టుగా- ఇక్కడ అలాంటి తర్కాన్ని అన్వయించలేము.

2. ఇంగ్లీష్ మాట్లాడే ఎన్ఆర్ఐలు, అమెరికా కెళ్ళి గుడులు కట్టుకున్నారు గాని చర్చ్‌లు కట్టలేదు. పిట్స్‌బర్గ్ వేంకటేశ్వరుని ఆలయం ఇంగ్లీష్ నేర్చుకున్న హిందువులు కట్టిందే. ఇందులో రాజీ పడే అంశాలు ప్రత్యేకంగా ఏవన్నా ఉంటాయనేది ప్రస్తావించడం విస్మరించారు.

ఇక రాధాకృష్ణ గారు స్పృశించని విషయాలు రెండు ఉన్నాయి :

1. మతాన్ని భాషతో ముడి పెట్టాలనుకుంటే, ఏ మాత్రమూ, ఎప్పుడూ ఎక్కడా వాడని సంస్కృతాన్ని మన ఆంధ్ర పిల్లలు ఏక బిగిన ఎందుకు చదవాలి?

2. తెలుగు చదవడం హిందూ మతానికి సంబంధించినదైతే, తెలుగును మాత్రం మత ప్రమేయం లేకుండా ముస్లిములను, క్రైస్తవులను అందరినీ చదవమని అడగడం ఎలా కరెక్ట్ అవుతుంది?

అదే విధంగా రాధాకృష్ణగారు రెండు వైరుధ్యాలను విడమర్చకుండా వదిలేసారు :

1. హిందీని మనం వాడుకలో ఎక్కువ ఉపయోగించకున్నా ఆంధ్ర దేశంలో కూడా తప్పని సరిగా చదువుతున్నాం. తెలుగు హిందువుల భాష అయితే మరి హిందీ హైందవేతరుల భాషగా పరిగణించవచ్చో లేదో ఒక సందిగ్ధత వస్తుంది.

2. అలాగే తమిళం, మలయాళం, కన్నడ తదితర భాషలు హిందూ మత సాంప్రదాయాలకు సంబంధించినవే అవుతాయా.. అవి కూడా హైందవేతర భాషలు అవుతాయా.. అనేది తేల్చాల్సి ఉంది

అలాగే భాషా వ్యవహారానికి, మతానికి సంబంధించిన లింకును మరింత లోతుగా ఈ రెండు విషయాల్లో విడమర్చి ఉంటే మనకు ఆయన ఉద్దేశం, ఆయన ఇంప్రెషన్ ఇంకా స్పష్టంగా తెలిసేది.

1. మలేషియాలో ముస్లిములు 60 శాతం పైచిలుకు ఉంటారు. కాని అక్కడ 'మలయ్' అనే భాష ఎక్కువ మాట్లాడతారు. ఒక మాధ్యమంగా చదువుతారు కూడా. అయితే మిగతా ముస్లిం దేశాలలో అరబిక్ ఎక్కువగా వాడుతారు. భాష విషయంలో ఇలాంటి సంక్లిష్టత ఉన్నప్పుడు, ఒక భాషను ఒక మతానికి సంబంధించిన భాషగా ఎలా కేటగరైజ్ చేస్తాము అన్న విషయం స్పష్టం చేసి ఉండి ఉంటే బాగుండేది.

2. అలాగే ఎనభై శాతం పైగా హిందువులు ఉన్న నేపాల్‌లో నేపాలీ భాష వాడతారు. అక్కడ ప్రజలు అసలు హిందూ మతం పుట్టిన భాషతో సంబంధం లేకుండా వాళ్ళ ఆచార వ్యవహారాలు సాగిస్తున్నారు. అలాంటి సందర్భంలో 'నేపాలీ' వాడుతూ కూడా వాళ్ల హిందూతనం దెబ్బతినకుండా ఎలా ఉన్నదో విశదీకరించి ఉంటే బాగుండేది.

English

> ఎనభై శాతం పైగా హిందువులు ఉన్న నేపాల్‌లో నేపాలీ భాష వాడతారు. అక్కడ ప్రజలు అసలు హిందూ మతం పుట్టిన భాషతో సంబంధం లేకుండా వాళ్ళ ఆచార వ్యవహారాలు సాగిస్తున్నారు. అలాంటి సందర్భంలో 'నేపాలీ' వాడుతూ కూడా వాళ్ల హిందూతనం ఎలా దెబ్బతినకుండా ఉన్నదో విశదీకరించి ఉంటే బాగుండేది.

అయితే అన్నిటికన్నా ముఖ్యంగా ఒక కోణాన్ని ఆయన తన దృక్పథంతో చూసినట్టు కనపడలేదు. ఫ్రాన్స్‌లో ఎక్కువ మంది క్రిస్టియన్లే. అక్కడ ఫ్రెంచ్ మాట్లాడుతారు. జర్మనీలో ఎక్కువ మంది క్రిస్టియన్‌లు. అక్కడ జర్మన్ భాష మాట్లాడుతారు. ఈ ఇంగ్లీషు నిజానికి ప్రపంచమంతా కలిపితే ఐదో వంతు కూడా మాట్లాడరు. ప్రపంచంలో సుమారు మూడో వంతు భాగం నివసిస్తున్న క్రైస్తవుల్లో సగానికి పైగా ఇంగ్లీషు మాట్లాడరు. అయినా ఇంగ్లీషు క్రైస్తవులకు సంబంధించిన భాష ఎలా అయ్యిందో ఒక యూనివర్సల్ కోణంలో రాధాకృష్ణగారు విశ్లేషించవలసి ఉండింది.

ఏదేమైనా, క్రైస్తవ మిషనరీలను భాష డిబేట్‌లోకి లాగడం చూస్తుంటే, బ్రిటీష్ వాళ్ళు ఇక్కడకు వచ్చాక క్రైస్తవం వచ్చింది అనే పాయింట్ నుండీ భాషకు లింక్ అప్ చేస్తున్నారని తెలుస్తుంది. నిజానికి ఇంగ్లీష్ మాట్లాడిన దొరల ప్రభుత్వం దేశం వదిలి వెళ్ళిపోతున్నప్పుడు, 1947లో, మన దేశంలో క్రైస్తవులు 1.5 శాతానికి మించి లేరు.

ప్రజలను పత్రికాముఖంగా ఒక సీరియస్, సెన్సిటివ్ విషయంపై ఎడ్యుకేట్ చేయదల్చుకున్నపుడు, ఈ భాష ఈ మతం వాళ్ళు రిజర్వ్ చేసుకున్నారు అన్నట్టు కాకుండా, పై అంశాలతో విశ్లేషించి ఉంటే, ఆ 'రహస్య అజెండా' గురించి పూర్తి క్లారిటీ వచ్చి ఉండేది.

■ పి. విక్టర్ విజయ్ కుమార్

ఇన్‌వెస్ట్‌మెంట్ బేంకర్, రచయిత, విమర్శకుడు

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్-76, అశ్విని లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు 70, జుబిలీ హిల్స్, హైదరాబాద్-500033.
మెయిల్: editpage@andhrajyothy.com

కశ్మీర్‌లో మౌన ప్రళయం

■ యోగేంద్ర యాదవ్

కశ్మీర్‌లో పరిస్థితులు ఎలా వున్నాయి? అఖిల భారత కిసాన్ సంఘర్ష్ సమన్వయ కమిటీ ప్రతినిధుల బృందంతో కలిసి నేను మూడు రోజులు (నవంబర్ 13-15 తేదీల్లో) కశ్మీర్ లోయలో పర్యటించాను. ఆపిల్ పండ్ల సాగుదారుల వెతలు విని, వారి పంటకు సంభవించిన నష్టాన్ని అంచనా వేసేందుకే నేను ప్రధానంగా కశ్మీర్‌లో పర్యటించాను. అయితే ఆపిల్ ఫలాల గురించి చర్చించడానికి మాత్రమే కశ్మీరీలు పరిమితమవ్వలేదు. ఈ ఏడాది ఆగస్టు 5 అనంతరం వారి మాటా మంతీ పూర్తిగా మారిపోయింది. కశ్మీరీలు ఎప్పుడూ రాజకీయాల గురించి సమగ్ర, నిశిత అవగాహనతో మాట్లాడే చైతన్యపరులు. సొంత అభిప్రాయాలను సూటిగా, సూటిగా చెప్పగల ప్రజ్ఞ వారి సొంతం. ఈసారి, 370 రద్దు అనంతర మొదటి వంద రోజులలో తమ అనుభవాలను వివరించడానికి వారు చాలా ఉత్సుకత చూపారు. తాము విశ్వసించిన వారికే సుమా. చెవులు నిక్కబొడుచుకుని వారు చెప్పినవన్నీ సావధానంగా విన్నాను.

సామాన్య కశ్మీరీలు అధికరణ 370 రద్దు గురించి బాధపడడం గానీ, రద్దు అనంతర 'ఏకీకరణ'ను ఆమోదిస్తున్నారని గానీ భావిస్తే మీరు పొరపడినట్టే. కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ మాట్లాడినవారు నాకు ఒక్కరూ తటస్థించలేదు. కశ్మీర్ లోయలో నివశిస్తున్న కశ్మీరీలలో, కేంద్ర ప్రభుత్వ కొత్త కశ్మీర్ విధానాన్ని సమర్థిస్తున్న ఏ ఒక్క వ్యక్తి గురించైనా మీకు తెలుసా అని నా స్నేహితులను అడిగాను. అడిగీ అడగక ముందే వారి నుంచి సమాధానం వచ్చింది: 'కోయి గధా భీ సపోర్ట్ నహీ కరేగా' (ఒక్క గాడిద కూడా ఆ విధానానికి మద్దతునివ్వడం లేదు). అది వారి నిశ్చితాభిప్రాయం. ఎలాంటి మినహాయింపులు లేకుండా వ్యక్తం చేశారని నేను భావించాను.

కశ్మీర్ లోయలో ఇప్పటికీ నివసిస్తున్న కొద్ది మంది పండిట్‌లతో మాట్లాడాలని నేను ఆరాటపడ్డాను. అయితే, వారి అభిప్రాయాలు ఏమిటో తెలుసుకోలేక పోయాను. మా స్థానిక ఆతిథేయి ఒక కశ్మీరీ పండిటే. అయితే ఆయన సంపూర్ణ లౌకికవాది, ఉదార వాది. సొంత సామాజిక వర్గం మనోభావాలను ఆయన అభిప్రాయాలు ప్రతిబింబించేవి కావు.

అధికరణ 370 రద్దుతో జమ్మూకశ్మీర్ సర్వతోముఖాభివృద్ధికి సానుకూల పరిస్థితులు నెలకొన్నాయన్న అధికార వర్గాల వాదనతో ఏకీభవిస్తున్న వారు ఒక్కరూ నాకు కన్పించనే లేదు. కశ్మీర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులతో కూడా సంభాషించాను సౌమ్యుడైన యువ వ్యాపారవేత్త ఫాహీమ్ మా సంభాషణలను ఇలా సంగ్రహించాడు: 'ఎవరి అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారో మాకు తెలియడం ల

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
5 గురువారం • 21 నవంబర్ 2019
navya@andhrajyothy.com

ఫ్యామిలీ కౌన్సెలింగ్

పెళ్లంటే భయంగా ఉంది...

నా వయసు 21 సంవత్సరాలు. నేను టీటీసీ కోర్స్ పూర్తి చేసి వాలంటరీగా వర్క్ చేస్తున్నా. మా నాన్నకు మేము నలుగురం ఆడపిల్లలం. ఇన్నాళ్లూ నేను చదువుకోవాలని పెళ్లి చేసుకోలేదు. దాంతో నా చెల్లెళ్ళకి పెళ్లి చేసేశారు. నాకు ఏ పనీ తెలియదు. కోపం ఎక్కువ. ఇప్పటికీ చిన్న పిల్లలానే చేస్తూ ఉంటాను. ఇప్పుడు పెళ్లి చేసుకోవాలంటే భయంగా ఉంది. వచ్చే అబ్బాయి ఎలాంటి ప్రశ్నలేస్తాడో, పెళ్లయ్యాక ఎలాంటి సమస్యలొస్తాయో అనే బెంగ ఉంది. ఈ విషయంలో నేను ఎలా ఉంటే

బాగుంటుందో చెప్పండి.

- దేవి

మీది మరీ పెద్ద వయసేం కాదు. చాలామందిలా ఇంకా చదువుకునే వయసు. మరి మీ కన్నా చిన్నవాళ్లకి బాల్య వివాహాలు చేశారేమో. సరే, ఇప్పుడు మీరు భయపడటంలోనూ అర్థముంది. చుట్టూ ఎన్నో చూసి ఉంటారు. పైగా చదువు ధ్యాసలో ఉండి పనులు నేర్చుకుని ఉండరు. మీ తల్లిదండ్రులు కూడా చదువుకుంటున్నావని చెప్పి ఉండరు. ఇవన్నీ సాధారణమే. పెళ్లి అంటే ఎన్నో రకాల సర్దుబాట్లు ఉంటాయి. వాటిని తెలుసుకోవాలి. మానసికంగా సిద్ధపడాలి. మీ వ్యక్తిత్వంలో లోపాలు మీకు తెలుసు కాబట్టి దిద్దుకోవడం కష్టం కాదు. ఆ తర్వాత మీకు తగినవారిని ఎంచుకోవడమూ సమస్య కాదు. ఆల్ ద బెస్ట్!

• **కె.శోభ**
ఫ్యామిలీ కౌన్సెలర్, హార్ట్ టు హార్ట్
shobhas292@gmail.com

హెల్త్‌డ్రింక్

బనానా టీ

ఆరోగ్యం కోసం గ్రీన్ టీ, జింజర్ టీ, లెమన్ టీ... ఇలా చాలానే ఉన్నాయి. తాజాగా వీటి జాబితాలోకి బనానా టీ కూడా వచ్చేసింది.

తయారీ: పెద్ద కప్పులో టీ కోసం మరిగించిన నీళ్లు తీసుకోవాలి. అందులో అరటిపండును కొద్దిసేపు ఉంచాలి. దాంతో అరటిలోని పోషకాలు ఆ నీళ్లలో కలిసి హెల్తీ బనానా టీ రెడీ అవుతుంది. ఈ టీలో కొద్దిగా తేనె లేదా దాల్చినచెక్క వేసుకొని తాగితే రుచిగా ఉంటుంది. అరటిపండును తొక్కతో సహా ఉంచితే అది 'బనానా పీల్ టీ' అవుతుంది. అరటిపండు తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది కాబట్టి ఈ టీ తయారీకి ఎక్కువ సమయం పడుతుంది.

ఇవీ లాభాలు:
రాత్రిపూట బనానా టీ తాగితే శరీరం రిలాక్స్ అయ్యి చక్కగా నిద్ర పడుతుంది. అరటిలోని పొటాషియం రక్త పీడనాన్ని తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

శ్రీ శక్తి

పౌల్ట్రీ సెక్టార్ ఎంత పెద్దదో అందులో ఎదురయ్యే సవాళ్లు కూడా అంతే క్లిష్టమైనవి. ఒకవైపు ఈ సెక్టార్ అభివృద్ధి చెందుతున్నా మరోవైపు అందులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మాత్రం పెరగడం లేదు. ఈ విషయాన్ని అర్చన చిందం దంపతులు గమనించారు. పౌల్ట్రీ వ్యాపారంలో తీవ్ర నష్టాలు చవిచూసిన కొందరి అనుభవాలు వీరిలో సరికొత్త ఆలోచనలు రేపాయి. అలా 'పౌల్ట్రీ మాన్' సాంకేతిక ప్రొడెక్టు సొల్యూషన్ కనుగొన్నారు. కోడిపిల్లల ఉత్పత్తి, పెంపకం చేపట్టిన వారికి వీరి ఆవిష్కరణ అండగా నిలిచింది. ఆరోగ్యకరమైన కోడిపిల్లలు అధిక సంఖ్యలో ఉత్పత్తి అయ్యేలా, పౌల్ట్రీ రైతులు లాభాల బాట పట్టేలా ఉపయోగపడే 'పౌల్ట్రీ మాన్' విశేషాలు ఆమె మాటల్లోనే...

యాప్ తోడుగా 'పౌల్ట్రీ' భద్రంగా...!

"నేను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లో. బీఎస్సీ చదివా. 'పౌల్ట్రీ మాన్'లో 'మాన్' అంటే 'మానిటరింగ్' అని. దీని స్థాపకులు నా భర్త శ్రీనివాస్ చిందం. ఆయన ఐటీ ఇంజనీర్. మా పుట్టింటివాళ్లది, మెట్టింటి వాళ్లది బిజినెస్ నేపథ్యం ఉన్న కుటుంబమే. మావారికి అమెరికాలో ఉద్యోగ అవకాశం వచ్చి అక్కడకు వెళ్లాం. ఎనిమిదేళ్లు అక్కడే ఉండి, తర్వాత ఇండియాకు తిరిగి వచ్చేశాం.

ఇంటి నుంచే ఇండస్ట్రీ మానిటరింగ్...

ఇక్కడికి వచ్చాక ఏదైనా కంపెనీ ప్రారంభిస్తే బాగుంటుందనుకున్నాం. మా మామగారికి చర్లపల్లిలో ఒక ఇండస్ట్రీ ఉంది. అందులో ఇంకా పాత పద్ధతుల్లోనే పనులు జరుగుతుండడం గమనించాం. దాంట్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆధునీకరిస్తే మంచి ఫలితాలు ఉంటాయనిపించింది. అలా అక్కడ ఉన్న యంత్రాలు, తయారయ్యే వస్తువులు, ఫ్యాక్టరీ పనులను ఇంటి నుంచే పర్యవేక్షించగలిగే పరికరాన్ని నా భర్త రూపొందించారు. అది విజయవంతంగా పనిచేయడం ప్రారంభించింది. దీని ద్వారా మాకు ఎప్పటికప్పుడు ఫ్యాక్టరీలోని పనులకు సంబంధించిన సమాచారం సెల్‌ఫోన్‌కు వచ్చేస్తుంటుంది. అలా ఇంటి నుంచే ఇండస్ట్రీ పనులను మానిటర్ చేసే పరికరం రూపకల్పన చేశాం.

పౌల్ట్రీ... కొంచెం స్మార్ట్‌గా..

మా ప్రయత్నం, ప్రయోగం చూసి చాలామంది తమ వ్యాపారాలకు అనుగుణమైన సాంకేతిక పరికరాలు రూపొందించి ఇవ్వాలని అడగడం ప్రారంభించారు. కూలీలు సరిగా పర్యవేక్షించకపోవడం వల్ల పౌల్ట్రీలోని కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రంలో అవి చనిపోయి తీవ్ర నష్టాలు వచ్చాయని ఒక వ్యక్తి తన బాధ చెప్పుకున్నారు. అలాగే నా స్నేహితురాలికి పౌల్ట్రీఫామ్ ఉంది. దాన్ని అనుక్షణం చూస్తుండే ఆపరేటర్ ఒకరోజు ఆదమరిచి నిద్ర పోవడం వల్ల పొరపాటు జరిగి పొదుగుతున్న కోళ్లు చనిపోయి నష్టం వచ్చిందని చెప్పింది. ఇప్పటికీ పౌల్ట్రీ సెక్టార్‌లో ఆపరేషనల్ మాన్యువల్ డేటా, మాన్యువల్ మిషనరీలనే వాడుతున్నారు. ఇలాంటి అనుభవాలను తెలుసుకుని పౌల్ట్రీ మార్కెట్‌లో ఉత్పత్తి, ఇతర సమస్యలన్నింటినీ పరిష్కరించాలనుకున్నాం. పౌల్ట్రీ పని 'స్మార్ట్‌గా' సాగేలా చేయాలనుకున్నాం. దాని కోసం 'మహాలక్ష్మి ఐటీ సొల్యూషన్స్' (ఎంఐఎల్‌టీ)ని స్థాపించాం.

మనదేశంలో పౌల్ట్రీ సెక్టార్ చాలా పెద్దది. కోడిగుడ్ల ఉత్పత్తిలో మనదేశం ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉంది. చికెన్ ఉత్పత్తుల్లో అయిదో స్థానంలో ఉంది. అలాగే చికెన్, కోడిగుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలు అరవై శాతం వాటా కలిగి ఉన్నాయి. ఇవన్నీ గమనించిన మాకు ఆరోగ్యవంతమైన కోడిపిల్లల ఉత్పత్తి, వాటి మరణాలను అడ్డుకునే మంచి టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. పౌల్ట్రీ సెక్టార్‌ని ఆటోమేషన్, డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా

'పౌల్ట్రీ మాన్' సొల్యూషన్ ఇంక్యుబేటర్లతో అనుసంధానమై హేచరీ స్థాయి డేటా, పౌల్ట్రీ ఫామ్ స్థాయి డేటాను సేకరిస్తుంది. కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రంలోని వాస్తవ స్థితిగతులను కోళ్ల ఫామ్ యజమానికి డేటాతో సహా అందజేస్తుంది. యంత్రాల పనితీరుకు సంబంధించి కూడా వివరాలను చేరవేస్తుంది. ఒకవేళ వాటిల్లో సమస్యలు వస్తే అలారం ద్వారా హేచరీ నిర్వాహకులను 'పౌల్ట్రీ మాన్' వెంటనే అప్రమత్తం చేస్తుంది.

పెట్టుకున్నాం. అంతేకాదు దేశంలోని పౌల్ట్రీ కేంద్రాల మార్కెట్‌ను డిజిటలైజేషన్ చేయాలన్నది మా లక్ష్యం. కోళ్ల ఫారాలు ఎక్కువగా ఉండే ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కోల్‌కతా, కోయంబత్తూర్, చెన్నైలపై దృష్టిపెట్టాం. విదేశాల్లో కూడా ఈ సాంకేతికతకు మంచి మార్కెట్ ఉంది.

ఆ 21 రోజులు ఎంతో ముఖ్యం...

ప్రాజెక్టును ప్రారంభించే ముందు దేశంలోని వివిధ పౌల్ట్రీ ఫామ్స్, కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రాలకు వెళ్లి అధ్యయనం చేశాం. అప్పుడే పౌల్ట్రీ, హేచరీలకు సంబంధించి చాలా విషయాలు తెలిశాయి. కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రాల్లో గుడ్డు పొదిగేటప్పుడు నిర్దిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉండాలి. ఆరోగ్యకరమైన పర్యావరణం ఉంటే ఉత్పత్తి

భర్త శ్రీనివాస్‌తో...

రెండేళ్లక్రితం 'పౌల్ట్రీ మాన్'ను మార్కెట్లోకి తీసుకొచ్చాం. పౌల్ట్రీకి సంబంధించిన ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈనెల 27న హైదరాబాద్‌లో జరగనున్న 'ఇంటర్నేషనల్ పౌల్ట్రీ ఎక్స్‌పో'లో ప్రారంభించనున్నాం. మా స్టార్టప్‌కు పేటెంట్ కూడా ఉంది.

కేంద్రంలోని కోడి పిల్లలు కూడా ఆరోగ్యకరంగా ఉంటాయి. అందుకే కోడిపిల్లల ఉత్పత్తిని అనుక్షణం మానిటరింగ్ చేసే పరికరం ఉంటే బాగుంటుందనుకున్నాం. ఈ పరికరం విషయంలో వెటర్నరీ డాక్టర్లను సైతం సంప్రదించాం. వారు కూడా మారిన పర్యావరణ పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక పరికరాలు ఆరోగ్యకరమైన కోడిపిల్లల ఉత్పత్తికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యాప్ డిజైనింగ్ కూడా చదువుకున్న వారి నుంచి నిరక్షరాస్యులైన చిన్న, మధ్య తరహా పౌల్ట్రీ రైతులకు సులభంగా అర్థమయ్యేలా ఉండాలనుకున్నాం. గుడ్డు పొదిగి పిల్లలు కావడానికి 21 రోజులు పడుతుంది. ఆ 21 రోజుల్లో ఇంక్యుబేటర్స్‌లో వాతావరణ పరిస్థితి ఎలా ఉంది? కోడిపిల్లల ఉత్పత్తిపై ఎలాంటి కారణాలు ప్రభావం చూపాయి? తదితర వివరాలను యాప్ ద్వారా డేటా రూపంలో కస్టమర్లకు అందించే విధంగా యాప్‌ను డిజైన్ చేశాం.

'ఎక్స్‌పో'లో మరిన్ని సొల్యూషన్స్...

ఇప్పటివరకూ 'పౌల్ట్రీ మాన్' సాంకేతికత హైదరాబాద్ దాని పరిసర జిల్లాలతోపాటు విజయవాడ, బళ్లారి, విజయనగరం, మహారాష్ట్రలలో అందుబాటులో ఉంది. మానిటరింగ్ మాత్రమే కాకుండా కోడిపిల్లల పొదుగు గదిలో రిమోట్ కంట్రోల్ నియంత్రణ కూడా మా సంస్థ చేస్తుంది. ధర, సామర్థ్యాల పరంగా చూస్తే మేము రూపొందించిన ఎక్విప్‌మెంట్‌కు మంచి స్పందన వచ్చింది. నెదర్లాండ్స్, యూరోప్ మార్కెట్లలో కూడా మేము అందించే టెక్నాలజీనే ఉంది కానీ వాళ్ల ఎక్విప్‌మెంట్ చాలా ఖరీదు. అయితే 'పౌల్ట్రీ మాన్' సొల్యూషన్‌లో అన్ని ఫీచర్లు ఉండడమేగాక ధర కూడా చాలా తక్కువ. పరిమాణంలో చిన్నదిగా ఉంటుంది. పైగా భారత పౌల్ట్రీ ఫామ్స్‌కు సరిపడే టెక్నాలజీ ఇందులో ఉంది. ఈ యాప్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇంటర్నెట్ డివైజ్‌లతో అనుసంధానం ద్వారా కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రంలోని సమాచారం ఎప్పటికప్పుడు వాటి నిర్వాహకులకు తెలుస్తుంది. రెండేళ్లక్రితం 'పౌల్ట్రీ మాన్'ను మార్కెట్లోకి తీసుకొచ్చాం. పౌల్ట్రీకి సంబంధించిన ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈనెల 27న హైదరాబాద్‌లో జరగనున్న 'ఇంటర్నేషనల్ పౌల్ట్రీ ఎక్స్‌పో'లో ప్రారంభించనున్నాం. మా స్టార్టప్‌కు పేటెంట్ కూడా ఉంది.

లాభాల బాట పట్టొచ్చు...

'పౌల్ట్రీ మాన్' వల్ల కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రంలో ఉండే ఇంక్యుబేటర్‌లో ప్రతిక్షణం ఏం జరుగుతుందో వెంటవెంటనే తెలుస్తుంది. ఉష్ణోగ్రతలో తేడాలు వచ్చినా, కరెంటు పోయినా, నీటి సమస్య ఏర్పడినా, ఫ్యాన్స్ ఆగిపోయినా ప్రతీ విషయం పౌల్ట్రీ నిర్వాహకునికి, సూపర్‌వైజర్‌కూ యాప్ ద్వారా తెలిసిపోతుంది. దాంతో సమస్యకు అనుగుణంగా వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ మానిటరింగ్ వ్యవస్థ వల్ల కోడిపిల్లల మరణాల రేటు తగ్గుతుంది. ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది. పౌల్ట్రీ నిర్వాహకులు నష్టపోరు. ఇంకో ముఖ్యమైన విషయమేమిటంటే ఆరోగ్యకరమైన, బలమైన కోడిపిల్లలు ఉత్పత్తి అవుతాయి. మేము షెడ్ల నిర్వహణకు సంబంధించి కూడా మానిటరింగ్ చేస్తాం. మానిటరింగ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు కస్టమర్లకు అందజేస్తాం. దీనివల్ల కోడిపిల్లల ఉత్పత్తి కేంద్రంలో ఏం జరుగుతోందో వారికి ఎప్పటికప్పుడు తెలుస్తుంది. నెలకొకసారి 'మంత్లీ అనాలిసిస్'ను పౌల్ట్రీ యజమానికి పంపుతాం. దాంతో పౌల్ట్రీ పనితీరు వారు తెలుసుకుంటారు.

మౌత్ పబ్లిసిటీతో పెరిగిన ఆర్డర్లు..

చేపల చెరువుల నిర్వాహకులు కూడా ఇలాంటి సాంకేతిక సేవలు తమకు అందుబాటులోకి తేవాలని అడుగుతున్నారు. అయితే ప్రస్తుతం మేము పౌల్ట్రీ రంగంలో వృద్ధి చెందాలనేది మా లక్ష్యం. కేవలం మౌత్ పబ్లిసిటీ ద్వారానే మాకు ఎన్నో ఆర్డర్లు వచ్చాయి. మాకు తెలంగాణ పౌల్ట్రీ సెక్టార్ నుంచి ప్రోత్సాహం లభించింది. ఆ ధైర్యంతోనే ముందుకు వెళ్తున్నాం. టీ-హబ్‌లో ఉండి పనిచేయడం కూడా మాకు కలిసి వచ్చింది. టీ- హబ్ మాకు విశేష గుర్తింపు తీసుకొచ్చింది.

• **నాగసుందరి**
ఫోటోలు: **మహేష్ జంపాల**

ఇలా చేయండి!

మిర్చీ తరుగుతున్నారా?

- పుదీనా, కొత్తిమీర చెట్నీ రంగు మారకుండా ఉండాలంటే అందులో కొద్దిగా నిమ్మరసం పిండాలి.
- యాపిల్స్ పక్కన అరటిపండ్లను ఉంచితే అవి త్వరగా మగ్గుతాయి.
- పెసరపిండిలో కొద్దిగా నిమ్మరసం పిండి వెండి సామాగ్రి తోమితే కొత్తవాటిలా తళతళ మెరిసిపోతాయి.
- పచ్చిమిర్చి తరిగిన తర్వాత చేతులు

మంటపుడితే పంచదార కలిపిన చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకుంటే మంట పోతుంది.
- ఆకుకూరలు వండేటప్పుడు వాటిల్లో చిటికెడు చక్కెర కలిపితే వాటి సహజరంగు కోల్పోవు.
- ఆలుగడ్డ ముక్కల్ని ఉప్పునీటిలో అరగంట నానబెట్టి వేగిస్తే రుచిగా ఉంటాయి.
- వంటకాల్లో సుగంధద్రవ్యాలను అలాగే వేయడానికి బదులు పొడి చేసి వేస్తే కమ్మటి వాసనలు వస్తాయి.
- ఉల్లిపాయ ముక్కల్లో చిటికెడు పంచదార వేస్తే తొందరగా వేగుతాయి.
- కందముక్కల్ని ఉడికించే నీళ్లల్లో చిన్న బెల్లం ముక్క వేస్తే త్వరగా ఉడుకుతాయి.
- వంటకాలు తక్కువ నూనెను పీల్చుకోవాలంటే అరచెంచా వెనిగర్ వేయాలి.
- ఇంట్లో చేసుకునే టొమాటో సూప్ చక్కని రంగు రావాలంటే అందులో చిన్న బీట్‌రూట్ ముక్కను వేస్తే రంగుతోపాటు మరిన్ని పోషకాలు అందుతాయి.
- కాచిన నెయ్యిలో కొన్ని మెంతులు వేస్తే కమ్మటి వాసన వస్తుంది.
- బియ్యం నిల్వచేసే డబ్బాలో గుప్పెడు పుదీనా ఆకులు వేస్తే పురుగు పట్టవు.
- అప్పడాలు ఉంచిన డబ్బాలో కొద్దిగా బియ్యం లేదా సెనగపప్పు వేస్తే మెత్తబడకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.
- వంటనూనె నిల్వ ఉంచిన డబ్బాలో రెండు లవంగాలు వేస్తే సువాసన వస్తుంది.

ఫుట్‌కేర్

పాదాలకూ మాస్క్!

ఈ సీజన్‌లో ముఖ సౌందర్యానికి మాస్క్‌లు వేసుకుంటాం. అలానే పాదాలు ఆరోగ్యంగా ఉండాలంటే వాటికి కూడా మాస్క్ వేసుకోవాలి అంటున్నారు చర్మనిపుణురాలు స్వప్న రోష్ని. పాదాల సంరక్షణ కోసం ఆమె చెబుతున్న కొన్ని జాగ్రత్తలివి...

బనానా మాస్క్: బాగా మగ్గిన అరటిపండు ముక్కలకు కొద్దిగా నిమ్మరసం కలిపితే హైడ్రేటింగ్ మాస్క్ తయారవుతుంది. దీన్ని పాదాలకు రాసుకొని ఇరవై నిమిషాలయ్యాక వేడినీళ్లతో శుభ్రం చేసుకోవాలి. దీంతో పోషణ అంది పాదాలు అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తాయి.

శుభ్రంగా కడుక్కోవాలి: ఉదయం నుంచి సాయంత్రం వరకూ షూ వేసుకోవడం వల్ల చెమట పట్టి పాదాలకు ఇన్‌ఫెక్షన్లు సోకే వీలుంది. కాబట్టి ఇంటికి రాగానే పాదాలకు పట్టిన మురికి, చెమట వదిలేలా సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

పొడిగా ఉంచుకోవాలి: పాదాలు తడిగా ఉంటే 'అథ్లెట్ ఫూట్' వ్యాధి సోకుతుంది. దీంతో పాదాలు దురదపెట్టడం, మంటపుట్టడం, చర్మం పొరలుగా ఊడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఇబ్బందులు తప్పాలంటే కాలివేళ్ల మధ్య తడి లేకుండా చూసుకోవాలి. సాక్స్‌లు వేసుకునే ముందు పాదాలు పొడిగా ఉన్నాయో లేదో గమనించాలి.

మాయిశ్చరైజ్ వాడాలి: తేమ తగ్గితే పాదాల మీది చర్మం పొడిగా మారడమే కాదు పగుళ్లు ఏర్పడతాయి. దాంతో హైహీల్స్ వేసుకోవాలంటే కష్టంగా ఉంటుంది. ప్రతిరోజు పాదాలను శుభ్రం చేసుకున్నాక మాయిశ్చరైజర్ రాసుకుంటే చర్మ పగుళ్లు తగ్గుతాయి. రాత్రి పడుకునే ముందు పెట్రోలియం జెల్లీ రాసుకున్నా కూడా పాదాలు సాంత్వన పొందుతాయి.

45 ఏళ్లు దాటితే చాలు పని చేసేందుకు ఆపసోపాలు పడుతున్న రోజులివి. కాయకష్టం చేస్తేగానీ ఇల్లు గడవని వారు సైతం ఒళ్లు వంచని కాలం ఇది. అటువంటి వారు అచ్చొరువొందేలా విశాఖలో 98 ఏళ్ల ఓ అవ్వ నేటికీ చెమటోడుస్తోంది. ఎవరి పైనా ఆధారపడకుండా స్వశక్తితో నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోంది. బోసి నవ్వులతో పలకరించే ఆ అవ్వ పేరు ఎర్రమ్మ (98). 'పొంగడాల ఎర్రమ్మ'గా స్థానికులకు సుపరిచితురాలు. ఆమెను 'నవ్య' పలకరిస్తే ఎన్నో విషయాలు చెప్పింది.

విశేషం

పొంగడాల ఎర్రమ్మ @ 98

"మా సొంతూరు విజయనగరం జిల్లా బోగాపురం దగ్గర తూడాం గ్రామం. నా భర్త సన్యాసి కూలీపనికి వెళ్లేవాడు. నాకు ఒక్కతే కూతురు సూరమ్మ. కూతురి పెళ్లి చేసిన కొన్నాళ్లకే మా ఆయన చనిపోయాడు. అప్పటి నుంచి కూతురు దగ్గరే ఉంటున్నా. అల్లుడు నీలాపు రాము చనిపోయాక ఇద్దరం బతుకుదెరువు కోసం

విశాఖ కేఆర్ఎం కాలనీకి వచ్చేశాం. సుమారు 30 ఏళ్లుగా పిండి వంటకాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నాం.

ఒకసారి తింటే నోరూరేలా..

కట్టెల పొయ్యి.. ఆపై కళ్లు మంటలెక్కుతున్నా.. ఊదుకుంటూ వంటలు చేస్తుంటే చుట్టుపక్కల వాళ్లు.. 'ఎందుకే ముసలీ అన్ని కష్టాలు.. గ్యాస్ మీద వండుకోవచ్చు కదా' అని సలహా ఇస్తుంటారు. కానీ కట్టెల పొయ్యి మీద వండితే వచ్చే రుచి ఆళ్లకేం తెలుసు. మా రోజుల్లో అరిసెలు తింటుంటే ఇంకా తినాలనిపించేది. పొంగడాలంటే పడి సచ్చే వాళ్లం. ఈకాలం పిల్లలకి వాటి రుచే తెలీదు. కట్టెల పొయ్యి మీద వండడం కష్టమే అయినా వంటకం పది మందికి నచ్చాలి కదా అని ఇలా ఇద్దరం శ్రమ పడుతున్నాం. మారోజుల్లో ఎలా చేసేవాళ్లమో అలా చేయడం వల్ల ఈ రుచి మరెక్కడా దొరకదు. పొంగడాలు చేయడం కొంచెం కష్టమే. ఆరుబయట తార్పా వేసుకుని వంటలు చేయడం అలవాటైపోయింది. వర్షం వస్తే ఇబ్బంది లేకుండా దీన్ని కర్రలతో కట్టుకున్నాం. ఇక్కడే పిండి వంటలన్నీ చేస్తుంటాను. పొంగడాలు, అరిసెలు, జంతికలు, గారెలు తయారుచేస్తాను. వాటిని నా కూతురు వీధుల్లో అమ్ముతుంది. రోజుకు వంద, రెండు వందలు రూపాయలు సంపాదిస్తున్నాం. నాభర్త బతికున్నంత కాలం ఏ రోజు ఏ పని చేయాల్సిన అవసరం రాలేదు. ఆయన పోయాక కష్టాలు మొదలయ్యాయి. ప్రస్తుతం నాకు చేతనైన వంటకాలతోనే నా కూతురు, నేను పొట్ట నింపుకుంటున్నాం.

ఉదయం నాలుగు గంటల నుంచి..

తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి పని మొదలవుతుంది. బెల్లం పాకం అయ్యేసరికి గంట పడుతుంది. ఆ తర్వాత బియ్యం ఆడించి, కట్టెలు తెచ్చి వంటకాలు ప్రారంభించే సరికి 8 అవుతుంది. వాటిని నా కూతురు వీధుల్లోకి తీసుకెళ్లి అమ్ముతుంది. ఒకటో తారీఖు నుంచి పదిహేను వరకు బాగానే అమ్ముడవుతాయి. అక్కడ నుంచి నెమ్మదిస్తుంది. మా శ్రమను చూసి చాలామంది శుభకార్యాలకు చేసిపెట్టమని అడుగుతారు. బేరాలు కూడా ఆడరు. ఎంత సెపితే అంత ఇస్తారు.

సత్తువున్నపుడు ఎందుకు?

'ఈ వయస్సులో ఎందుకమ్మా పొయ్యి దగ్గర పూటంతా కూర్చుంటావు... అనారోగ్యం చేస్తే ఎవరు చూస్తారు?' అని చాలామంది అడుగుతూ ఉంటారు. వాళ్లకి నేను చెప్పే మాట ఒక్కటే. ఒంట్లో సత్తువున్నంతకాలం పొంగడాలు చేస్తూనే ఉంటా. ఈ కాలం వాళ్లకి ఆ రుచి ఇస్తాను. ఒకరిపై ఆధారపడితే సులకనైపోతాం. కాళ్లు సేతులు ఆడకపోతే అప్పుడు సూద్దాం. మాకు లచ్చలు సంపాదించాలన్న ఆశ లేదు. కడుపు నిండితే సాలు. మా కష్టంలో సగం ఇంటి అద్దెకే పోతుంది. చాలాసార్లు దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం ఇప్పటివరకు ఇల్లు మంజూరు చేయలేదు. మా ఇద్దరికీ పింఛను వస్తుంది. అది తప్ప ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆధారం లేదు. గత 30 ఏళ్లుగా ఇదే నా వ్యాపకం. సాయంత్రం ఆరుకల్లా తినేసి ఏడుకల్లా పడుకుండిపోతాను. కాళ్లు చేతులు, చూపు, చెవులు అన్ని ఆ దేవుడి దయ వల్ల బాగానే పనిచేస్తున్నాయి. ఈ జన్మకి ఇలా గడిచిపోతే చాలు".

• **వాసు,** విశాఖపట్నం, ఫోటోలు: **వై.రామకృష్ణ**

ఎస్ఐ పోస్టులకు ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో ఉంటుంది. అవి.. ప్రిలిమినరీ రాత పరీక్ష, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ (పీఎంటీ), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ), మెయిన్స్ (ఫైనల్ రాత పరీక్ష).

ఇప్పటి నుంచే ఎస్ఐ పరీక్షలకు

పోలీసు ఉద్యోగాల పట్ల యువతలో ఎంతో ఆదరణ ఉంది. ముఖ్యంగా శాంతి భద్రతల నిర్వహణలో కీలకమైన ఎస్ఐ కొలువు అంటే ఎనలేని క్రేజ్. రాష్ట్రంలో త్వరలో ఎస్ఐ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఖాళీలు కూడా భారీగానే ఉండొచ్చని అంచనా. వీటి కోసం లక్షల్లో అభ్యర్థులు పోటీపడతారు. నోటిఫికేషన్ వెలువడగానే పరీక్షలకు సమయం చాలా తక్కువగా ఉందని అభ్యర్థులు అంటుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ ప్రకటన కోసం ఎదురుచూడకుండా ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించడం తెలివైన వ్యూహం. రాతపరీక్షతో పాటు ఈవెంట్స్‌లో సత్తా చాటితేనే కొలువు సాధ్యం. కాబట్టి ముందుగానే ప్రిపరేషన్ మొదలుపెట్టాలి. ఈ నేపథ్యంలో ఎస్ఐ పోస్టులకు ఎలా సిద్ధం కావాలో విశ్లేషణ..

ప్రిలిమినరీ.. రెండు పేపర్లు

ఎస్ఐ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా మొదటి దశలో ప్రిలిమినరీ రాత పరీక్ష (పీడబ్ల్యూటీ) ఉంటుంది. ఇది అర్హత పరీక్ష మాత్రమే. ఈ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఉంటుంది. ఇందులో రెండు పేపర్లు ఇస్తారు. అవి పేపర్-1, పేపర్-2.

- పేపర్-1లో అర్థమెటిక్ టెస్ట్ ఆఫ్ రీజనింగ్ / మెంటల్ ఎబిలిటీ నుంచి 100 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 180 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున ఈ పేపర్‌కు కేటాయించిన మొత్తం మార్కులు 100.
- పేపర్-2 జనరల్ స్టడీస్. ఇందులో కూడా 100 ప్రశ్నలు, 100 మార్కులకు ఇస్తారు. సమాధానాలను గుర్తించడానికి 180 నిమిషాల (మూడు గంటలు) సమయం ఉంటుంది.
- ఈ దశలో పేపర్-1, 2లలో పొందాల్సిన అర్హత మార్కులను నిర్దేశించారు. ఈ క్రమంలో జనరల్ అభ్యర్థులు 40 శాతం, బీసీ అభ్యర్థులు 35 శాతం, ఎస్సీ / ఎస్టీ / ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులు 30 శాతం మార్కులను సాధించాలి. ఈ విధంగా అర్హత ప్రమాణాలను చేరుకున్న వారిని మాత్రమే రెండో దశకు అనుమతిస్తారు.

రెండో దశ.. ఫిజికల్ ఈవెంట్స్

పీడబ్ల్యూటీలో అర్హత సాధించిన వారికి రెండో దశలో ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ (పీఎంటీ), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ) ఉంటుంది. ముందుగా పీఎంటీలో నిర్దేశించిన విధంగా అభ్యర్థులకు శారీరక ప్రమాణాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరీక్షిస్తారు. అటుపై ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహిస్తారు.

మెయిన్స్ ఇలా

ఫిజికల్ ఈవెంట్స్‌లో అర్హత సాధించిన వారిని మాత్రమే మెయిన్స్‌కు అనుమతిస్తారు. ఈ దశలో నాలుగు పేపర్లు ఉంటాయి. అవి.. పేపర్-1 ఇంగ్లీష్ (100 మార్కులు), పేపర్-2 తెలుగు (100 మార్కులు), పేపర్-3 అర్థమెటిక్ టెస్ట్ ఆఫ్ రీజనింగ్ / మెంటల్ ఎబిలిటీ (200 మార్కులు), జనరల్ స్టడీస్ (200 మార్కులు). అన్ని పేపర్లలో సమాధానాలను గుర్తించడానికి 180 నిమిషాల (మూడు గంటలు) సమయం ఇస్తారు. ఇందులో పేపర్-1, 2 అర్హత పరీక్షలు మాత్రమే. వీటిని ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ విధానాల్లో నిర్వహిస్తారు. ఇందులో నిర్దేశించిన అర్హత సాధించిన వారి పేపర్-3, 4లను మాత్రమే మూల్యాంకనం చేస్తారు. ఈ క్రమంలో జనరల్ అభ్యర్థులు 40 శాతం, బీసీ అభ్యర్థులు 35 శాతం, ఎస్సీ /ఎస్టీ / ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులు 30 శాతం మార్కులను సాధించాలి. చివరగా పేపర్-3, 4, పీఈటీ దశలలో చూపిన మెరిట్ ఆధారంగా ఉద్యోగానికి ఎంపికయిన వారి జాబితాను రూపొందిస్తారు.

విభాగాల వారీగా చదవాల్సినవి

- **ఇంగ్లీష్:** ఈ విభాగంలో అభ్యర్థులకు ఇంగ్లీష్ భాషపై ఉన్న అవగాహనను పరీక్షించే విధంగా ప్రశ్నలు ఇస్తారు. ప్రధానంగా questions on short essay, comprehensive, precis, letter writing, paragraph writing / report writing, translation from English to Telugu వంటి అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. ఈ సబ్జెక్ట్‌లో అడిగే ప్రశ్నలన్నీ కూడా 10వ తరగతి స్థాయిలో ఉంటాయి. ఇందులో మంచి మార్కులు సాధించాలంటే రోజూ ఇంగ్లీష్ దిన పత్రికలను చదవడం, వొకాబ్యులరీ మెరుగుపరుచుకోవడం వంటివి చేయాలి.
- **తెలుగు:** ఈ విభాగంలో కూడా అభ్యర్థుల భాషా సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నల సరళి ఉంటుంది. ఇందులో ఇంగ్లీష్ మాదిరిగానే లెటర్ రైటింగ్, అనువాదాలు, సంక్షిప్తీకరణ వంటి అంశాలతోపాటు తెలుగు వ్యాకరణానికి సంబంధించిన ఛందస్సు, అలంకారాలు, సమాసం, విగ్రహ వాక్యాలు వంటి వాటిపై కూడా ప్రశ్నలు ఇస్తారు. మాతృ భాషే కదా అని నిర్లక్ష్యం చేస్తే అర్హత మార్కులు సైతం పొందటానికి కష్టపడాల్సి వస్తుంది. దాంతో మొత్తానికే అనర్హతకు గురికావచ్చు. కాబట్టి ఈ సబ్జెక్ట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రిపేర్ కావాలి.
- **అర్థమెటిక్-రీజనింగ్:** ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన పోలీస్ నియామక పరీక్షల్లో ఈ విభాగం కీలక పాత్ర పోషించింది. కాబట్టి ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ఇందులో ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ పరీక్షల స్థాయిలో ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుంటూ సమగ్రంగా ప్రిపేర్ కావాలి. వేగంగా, కచ్చితత్వంతో సమాధానాలను గుర్తించే విధంగా సన్నద్ధం కావాలి. ముఖ్యంగా నాన్ మ్యాథమెటిక్స్ అభ్యర్థులు ఈ విభాగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఇందులో సంఖ్యామానం, సరళ వడ్డీ, చక్రవడ్డీ, నిష్పత్తి, అనుపాతం, శాతాలు, కాలం-పని, వేతనాలు, రైళ్లు, గడియారాలు, క్యాలెండర్లు, వయసులు, భాగస్వామ్యం, ఘాతాంకాలు, వర్గమూలాలు, భిన్నాలు, సరాసరి, క్షేత్రగణితం, సంభావ్యత, దత్తాంశాల వివరణ వంటి అంశాల నుంచి ఎక్కువ ప్రశ్నలు ఇస్తున్నారు. ప్రశ్నల క్లిష్టత 10వ తరగతి స్థాయిలో ఉంటోంది. గతేడాది పరీక్షల్లో అత్యధికంగా ప్రశ్నలు వచ్చిన అంశాలు.. క్షేత్రగణితం (18), జనరల్ మ్యాథ్స్ (12), సంఖ్యావ్యవస్థ (11). ఈ విభాగంలో సమాధానం ఇవ్వడానికి ప్రతి ప్రశ్నకు 40 - 45 సెకన్ల సమయం మాత్రమే లభిస్తుంది. అంటే టైమ్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. ఈ నేపథ్యంలో అభ్యర్థులు ప్రాక్టీస్‌కు అధిక ప్రాధాన్యమివ్వాలి. విభాగాల వారీగా సమయం నిర్దేశించుకొని ప్రాక్టీస్ చేయడం ఉపయోగకరం. మోడల్ పేపర్లను సాధించడం ప్రయోజనకరంగా ఉంటుంది. సిలబస్‌ను అనుసరిస్తూ 7, 8, 9, 10 తరగతుల గణిత పాఠ్యపుస్తకాల్లోని అంశాలను ప్రిపేర్ కావాలి. వీటితోపాటు మార్కెట్లో లభించే స్టాండర్డ్ పుస్తకాలను కూడా చదవాలి.
- **రీజనింగ్:** ఇందులో అభ్యర్థులు తార్కిక విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా ప్రశ్నల సరళి ఉంటుంది. రీజనింగ్‌లో సంఖ్యా శ్రేణి, కోడింగ్ - డీకోడింగ్, అక్షర క్రమం, పోలికలు, రక్త సంబంధాలు, దిశాత్మక పరీక్ష, కంపారిజన్ టెస్ట్, సిట్టింగ్ అరేంజ్‌మెంట్, అనలిటికల్ రీజనింగ్, డేటా సఫిషియన్సీ, వెన్ డయాగ్రామ్స్, శ్రేణులు, తార్కిక వ్యవకలనం, ప్రకటనలు-వాదనలు తదితర అంశాలపై ప్రశ్నలు వస్తాయి. ఈ విభాగంలో ఇచ్చే జవాబులన్నీ ఒకే విధంగా ఉండి ఒక రకమైన సందిగ్ధతలో పడేస్తాయి. కాబట్టి ఆయా అంశాలను క్రమ పద్ధతిలో చదవాలి. అవగాహనను పెంచుకోవాలి. సులభంగా జ్ఞాపకం ఉంచుకోవడానికి కొండ గుర్తులను అనుసరించాలి. గత ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా ప్రాక్టీస్ చేయాలి. సాధ్యమైనన్ని మాక్ టెస్ట్‌లు రాయడం మంచిది.

బి. రామాంజనేయులు
ఫౌండర్ & డైరెక్టర్
జయనికేతన్ (సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఆల్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్) విజయవాడ.

- **జనరల్ స్టడీస్:** ఈ పేపర్ గ్రూప్-1 స్థాయిలో ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు తదనుగుణంగా ప్రిపేర్ కావాలి. ఇందులో కరెంట్ ఈవెంట్స్, జనరల్ సైన్స్, జాగ్రఫీ (ఇండియా, వరల్డ్, ఆంధ్రప్రదేశ్), భారతదేశ - ఆంధ్రప్రదేశ్ చరిత్ర, పాలిటీ, ఎకానమీ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి.
- **జాగ్రఫీ:** ఇందులో భారతదేశం - ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం, శీతోష్ణస్థితి, నదులు, నీటిపారుదల వ్యవస్థ, అడవులు, ఖనిజ వనరులు, వ్యవసాయం మొదలైన అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలి. వరల్డ్ జాగ్రఫీలో వివిధ మండలాలు, అక్షాంశాలు, రేఖాంశాలు చదవాలి.
- **భారతదేశ చరిత్ర:** భారతదేశ చరిత్రను ప్రాచీన-మధ్య-ఆధునిక యుగం అని మూడు భాగాలుగా విభజించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర అనే ప్రత్యేక ప్రస్తావన సిలబస్‌లో లేదు. దేశ చరిత్రలోనే అది ఒక భాగం. కాబట్టి తప్పకుండా చదవాలి. ఈ విభాగంలో ఎక్కువగా ఆధునిక భారతదేశ చరిత్ర నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.
- **పాలిటీ:** ఇందులో భారత రాజ్యాంగం, రాజకీయ వ్యవస్థతోపాటు కేంద్ర-రాష్ట్ర సంబంధాలను ప్రత్యేకంగా చదవాలి. భారత రాజ్యాంగ నిర్మాణం, అందులోని అంశాలు, ప్రాథమిక హక్కులు, విధులు, అటార్నీ జనరల్, సుప్రీం కోర్టు-హైకోర్టు, పార్లమెంట్, శాసనసభ, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమైన కేసులను అధ్యయనం చేయాలి.
- **ఎకానమీ:** ఇందులో భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలు, సర్వేలు, బడ్జెట్, సామాజిక అభివృద్ధి కార్యకలాపాలు, ప్రణాళికలు, జనాభా వంటి అంశాలపై దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కూడా కీలకమే.
- **జనరల్ సైన్స్:** ఇందులో ధ్వని, అయస్కాంతత్వం, కాంతి, విద్యుత్, గతిశాస్త్రం, యాంత్రిక శాస్త్రం, ద్రవాలు, ఆధునిక భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, మూలకాలు, లోహ సంగ్రహణ శాస్త్రం తదితర అంశాలను చదవాలి. జీవ శాస్త్రంలో మానవ శరీర నిర్మాణం, విటమిన్లు, పోషకాహారం, జీవ సామ్రాజ్యం, క్లోనింగ్, జెనెటిక్స్ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఈ విభాగానికి సంబంధించి సమకాలీనంగా జరుగుతున్న సంఘటనలు, ఆవిష్కరణలు, శాస్త్రవేత్తలు, పరిశోధనలు కూడా చాలా కీలకం. 8, 9, 10 తరగతుల్లోని సైన్స్ పుస్తకాలు ఈ విభాగం ప్రిపరేషన్‌కు ఉపయోగపడతాయి.
- **కరెంట్ ఈవెంట్స్:** ఈ విభాగం కోసం పరీక్షకు 9 నెలల ముందు వరకు జరిగిన కీలక సంఘటనలపై దృష్టి సారించాలి. వీటిలో జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ స్థాయిలోని సమావేశాలు, సదస్సులు, క్రీడలు, వార్తల్లోని వ్యక్తులు, అవార్డులు, పుస్తకాలు - రచయితలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు - విధానాలు వంటి అంశాలను సమగ్రంగా ప్రిపేర్ కావాలి. ఇందుకోసం రోజూ దిన పత్రికలు, యోజన, ఇయర్ బుక్ వంటి పుస్తకాలను చదవాలి.

సమాంతరంగా

నియామక ప్రక్రియలో ఫిజికల్ ఈవెంట్స్ కూడా కీలకమే. కాబట్టి రాత పరీక్షల ప్రిపరేషన్‌కు సమాంతరంగా ఫిజికల్ ఈవెంట్స్‌ను సైతం రోజూ ప్రాక్టీస్ చేయాలి. ఇలా చక్కటి ప్రణాళికతో రోజుకు 14 గంటలపాటు 6 నెలలు శ్రమిస్తే ఎస్ఐ కొలువును సొంతం చేసుకోవచ్చు.

జాబ్ కార్నర్

టెక్నికల్ అసిస్టెంట్

ఖాళీలు 27

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్)కి చెందిన చండీగఢ్‌లోని సెంట్రల్ సైంటిఫిక్ ఇనుస్ట్రుమెంట్స్ ఆర్గనైజేషన్ (సీఎస్ఐఓ) పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- పోస్టుల వారీగా ఖాళీలు: సీనియర్ మెడికల్ ఆఫీసర్ - 1, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్-2, టెక్నికల్ అసిస్టెంట్ - 24.
- అర్హత: పోస్టుని అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిప్లొమా, బీఈ / బీటెక్, ఎంబీబీఎస్, అనుభవం.
- ఎంపిక విధానం: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 15, 2019.
- వెబ్‌సైట్: www.csio.res.in/

ఆఫీసర్

ఖాళీలు 24

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: చీఫ్ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్.
- విభాగాలు: ప్రాసెస్ టెక్నాలజీస్, హైడ్రో ప్రాసెసింగ్, కెటాలసిస్, నానోటెక్నాలజీ, అనలిటికల్, బయోప్రాసెస్, పెట్రోకెమికల్, మెటలర్జీ.
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్, ఎంఈ / ఎంటెక్, పీహెచ్‌డీ, అనుభవం.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్.
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 31, 2019.
- వెబ్‌సైట్: www.hindustanpetroleum.com/

జూనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్

ఖాళీలు 55

చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- భర్తీ చేసే పోస్టులు: జూనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ మెటీరియల్స్ అసిస్టెంట్, జూనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, జూనియర్ నర్సింగ్ అసిస్టెంట్.
- విభాగాలు: ప్రొడక్షన్, క్యూసీ, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇనుస్ట్రుమెంటేషన్, ఫైర్ అండ్ సేఫ్టీ, పర్చేస్ అండ్ స్టోర్, మార్కెటింగ్.
- అర్హత: పోస్టుని అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ, బ్యాచిలర్స్ డిగ్రీ / మాస్టర్స్ డిగ్రీ, అనుభవం.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
- దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 3, 2019.
- వెబ్‌సైట్: www.cpcl.co.in/

విభిన్న

ప్రతిభ

శభాష్ సహృద!

ఈ చిన్నారి వయసు ఎనిమిదేళ్లు. చదివేది మూడోతరగతి. అయితేనేం... రెండు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. హైదరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని గీతాంజలి హైస్కూల్‌లో చదువుతున్న సహృద మైనర్ ఫిమేల్ కేటగిరీ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. 20 నిమిషాల్లో 102 ఒరిగామి మోడల్స్(కాగితపు బొమ్మలు) తయారు చేసి ప్రపంచ రికార్డులోకెక్కింది. మరో పోటీలో 20 నిమిషాల్లోనే 350 సిరామిక్ టైల్స్‌ను పగలగొట్టి మరో రికార్డు సాధించింది. గతంలో ఈ రికార్డు (262 టైల్స్) ఉత్తర కొరియాకు చెందిన బాలిక పేరుమీద ఉంది. ఇప్పుడు సహృద ఆ రికార్డును తిరగరాసింది. సహృద ఏడాదిగా కరాటే ప్రాక్టీస్ చేస్తోంది కూడా. ఒరిగామిలు తయారుచేయడంలో వాళ్ల అమ్మ ఇచ్చిన శిక్షణ ఎంతగానో ఉపయోగపడిందని చెబుతుంది. "ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయాలి. ఆ సందేశాన్ని ఇచ్చే ఉద్దేశంతోనే ఒరిగామిని ఎంచుకున్నాను. గ్లూ లేకుండా కాగితాలతో 102 బొమ్మలు తయారుచేశాను" అని చెబుతుంది సహృద. పెయింటింగ్, అథ్లెటిక్స్, భరతనాట్యం, స్కేటింగ్, అబాకస్, రోబోటిక్స్ వంటి క్రీడల్లోనూ శిక్షణ తీసుకుంటోంది. 'పెద్దయ్యాక అస్ట్రోనాట్ కావడమే నా లక్ష్యం' అంటున్న సహృదకు మనమూ ఆల్ ద బెస్ట్ చెబుదామా!

పదాలు కనిపెట్టండి?

J	C	J	T	L	Z	A	J
A	A	M	N	E	X	C	M
C	F	H	S	A	U	O	B
K	A	S	Z	F	N	R	H
E	L	R	A	K	E	N	O
T	L	S	C	H	O	O	L
P	U	M	P	K	I	N	M
A	P	P	L	E	Y	X	X

కింది పదాలను పట్టికలో కనిపెట్టండి.

ACORN, APPLE, FALL, JACKET, LEAF, PUMPKIN, RAKE, SCHOOL

పదాలు సరిచేయండి

దారి కనుక్కోండి?

చుక్కలు కలిపి రంగులు వేయండి

డైలీ సుడోకు - 200

		1	5	3		6		
	6			7				9
3			8					
4							7	6
		8	1		4	5		
1	3							8
					8			3
9				1			6	
		2		5	7	8		

ఎలా పూరించాలి? ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 199 సమాధానం

8	3	1	7	9	2	4	5	6
7	4	6	1	3	5	2	9	8
9	5	2	6	4	8	1	7	3
4	8	5	9	7	1	6	3	2
6	1	9	2	8	3	7	4	5
2	7	3	4	5	6	8	1	9
3	6	8	5	1	7	9	2	4
1	2	4	3	6	9	5	8	7
5	9	7	8	2	4	3	6	1

రేపే విడుదల
విశ్వర్య మాగంటి సమర్పించు
తోలుబొమ్మలాట
దుర్గా ప్రసాద్ మాగంటి
విశ్వనాథ్ మాగంటి
TALK SCOOP
LIFE IS LIKE A PUPPET SHOW
ADITYA MUSIC

SNC
SRI NAVHAS CREATIONS
రాగల 24 గంటల్లో...
SURESH PRODUCTIONS RELEASE
Stee Karthikeya Celluloids PRESENTS
Producer
SRINIVAS KANURU
Screenplay, Direction
SREENIVASS REDDE
రేపే విడుదల
U/A
ADITYA MUSIC

HEMANTH ARTS
MANTHRA PRESENTS
రేపే బ్రహ్మాండమైన విడుదల
I'M NOT OK
పిచ్చోడు
STORY,SCREENPLAY, PRODUCER, DIRECTOR
HEMANTH SRINIVAS
EXECUTIVE PRODUCERS: GURU, MOURYA TEJA, MUSIC: BUNTY, DOP: GOPI AMITABH, EDITOR: SANTOSH GADDAM

Disney
ఫ్రోజెన్ 2
IN CINEMAS TOMORROW
IN ENGLISH, HINDI, TAMIL AND TELUGU
IN 3D AND IMAX 3D
/disneyfilmsindia
ADVANCE BOOKING NOW OPEN


Mic Movies
sillymonks STUDIOS
THREE LINES CINEMAS
ABHISHEK PICTURES
GEORGE★REDDY
A MAN OF ACTION
రేపే విడుదల
STORY OF A FORGOTTEN LEADER
A FILM BY JEEVAN REDDY
PRODUCER APPI REDDY ASSOCIATE PRODUCER DAMU REDDY, SUDHAKAR YAKKANTI
CO PRODUCER SANJAY REDDY DOP SUDHAKAR YAKKANTI
SURESH BOBBILI GANDHI NADIKUDIKAR SANJANA SRINIVAS J.PRATHAP KUMAR
VIKAS SEEGU KALISHA K.GANESH - R.K. HARSHAVARDHAN RAMESHWAR GSK MEDIA
madhura audio
WORLDWIDE RELEASE BY SHRI ABHISHEK PICTURES
U/A

అన్ని థియేటర్లలో ఫస్ట్‌డే మార్నింగ్ షో
టికెట్లు ఫ్రీగా ఇవ్వబడును
ఏపి/తెలంగాణ లో మా సినిమా అడుతున్న అన్ని థియేటర్లలో మీరు
ఈ ఫ్రీటికెట్లు పొందవచ్చు
FROM THE HERO OF
CHETAN MADDINENI PRODUCTIONS
రేపే విడుదల
బీచ్‌రోడ్ చేతన్
A FILM BY
CHETAN MADDINENI
DOP NISHANTH REDDY EDITING M R VARMA
FIGHTS REAL SATISH CHOREOGRAPHY ANEESH
SAMUEL J BENAIAH GIDEON KATTA B.RAJA RATNAM
DEVULAPALLY CHAKRAVARTY ESWAR RAO KOTI
*థియేటర్‌కి ఎవరు ముందువస్తే వారికే ఇవ్వబడును
ALL FIRST DAY MORNING SHOW TICKETS FREE

ఆస్ట్రేలియా x పాకిస్థాన్
తొలి టెస్టు - మొదటి రోజు
ఉ. 5.30 గం. నుంచి
సోనీ నెట్‌వర్క్‌లో

న్యూజిలాండ్ x ఇంగ్లండ్
తొలి టెస్టు - మొదటి రోజు
ఉ. 3.30 గం. నుంచి
స్టార్‌స్పోర్ట్స్-2లో

కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్
శ్రీకాంత్
X
కంటా సునెయామ
స్టార్‌స్పోర్ట్స్‌లో
ఉ. 9.30 నుంచి

భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో మరో నూతనాధ్యాయానికి కొన్ని గంటల సమయమే ఉంది. టీమిండియాతోపాటు యావత్ భారత అభిమానులు ఉత్సాహంగా, ఉద్వేగంగా ఎదురు చూస్తున్న డే/నైట్ టెస్ట్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. అయితే, భారత్-బంగ్లాదేశ్ మధ్య శుక్రవారం నుంచి జరిగే ఈ 'గులాబీ' మ్యాచ్‌కు ఈడెన్ గార్డెన్స్‌నే ఎంపిక చేయడానికి ఎన్నో కారణాలున్నాయి. అవేంటో తెలుసుకుందాం..!

వెస్టిండీస్‌తో సిరీస్‌కు టీమిండియా ఎంపిక నేడు

కోల్‌కతా: వచ్చేనెల 6 నుంచి వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు భారత జట్టును గురువారం ఎంపిక చేయనున్నారు. జట్టు ఎంపికలో రెండు అంశాలపైనే ప్రధానంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా ఆడుతున్న రోహిత్ శర్మకు విశ్రాంతినిచ్చే అవకాశముంది. ఇక.. ఫామ్‌లో లేని ధవన్ స్థానంలో మయాంక్ అగర్వాల్‌ను జట్టులోకి తీసుకునే చాన్సుంది.

శ్రీకాంత్ శుభారంభం

గ్వాంగ్జూ (కొరియా): భారత స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్‌తో పాటు మరో ఆటగాడు సమీర్ వర్మ కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో శుభారంభం చేశారు. పురుషుల సింగిల్స్ తొలిరౌండ్లో ఆరో సీడ్ శ్రీకాంత్ 21-18, 21-17తో వాంగ్ వింగ్ కి విన్సెంట్ (హాంకాంగ్)పై గెలిచాడు. మరో మ్యాచ్‌లో సమీర్ 11-8తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి, జపాన్ షట్లర్ కజుమసా సకాయి గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా వైదొలిగాడు. సౌరభ్ వర్మ 21-13, 12-21, 13-21తో స్థానిక ఫేవరెట్ కిమ్ డాంగున్ (కొరియా) చేతిలో ఓడాడు.

మగాళ్లు.. ఏడిస్తే తప్పులేదు

న్యూఢిల్లీ: మగాళ్లు ఏడిస్తే.. సిగ్గు పడాల్సిందేమీ లేదని సచిన్ టెండూల్కర్ అన్నాడు. అంతర్జాతీయ పురుషుల వారోత్సవం సందర్భంగా సచిన్ ఓ లేఖ రాశాడు. 'ఏడవడం బలహీనతని ఒకప్పుడు నమ్మేవాడిని. కానీ అది తప్పని తెలుసుకున్నా. జీవితంలో ఎత్తు పల్లాలు నేనెవరిని అని ఆలోచించేలా చేశాయి. ఆ ఆలోచనలు మెరుగైన వ్యక్తిగా మారేందుకు దోహదం చేశాయి. అందుకే.. కష్టాలు, బాధలున్నప్పుడు వచ్చే దుఃఖాన్ని అణచుకోకండి' అని ఆ లేఖలో సచిన్ పేర్కొన్నాడు.

పాక్ చేతిలో భారత్ ఓటమి

ఢాకా: ఏసీసీ ఎమర్జింగ్ టీమ్స్ క్రికెట్ కప్ సెమీఫైనల్లో భారత్ 3 పరుగుల తేడాతో పాకిస్థాన్ చేతిలో పోరాడి ఓడింది. తొలుత ఒమైర్ యూసుఫ్ (66) రాణించడంతో.. పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 267 పరుగులు సాధించింది. శివమ్ మావి, సౌరభ్ దూబే, హృతిక్ షౌకీన్ రెండేసి వికెట్లు తీశారు. ఛేదనలో భారత్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 264 పరుగులకే పరిమితమైంది. సన్వీర్ సింగ్ (76), కెప్టెన్ రవి శరత్ (47), అర్మాన్ జాఫర్ (46), చిన్మయ్ సుతర్ (28 నాటౌట్) పోరాడినా ఓటమి తప్పలేదు.

ప్రాక్టీస్‌లో భారత ఆటగాళ్లు

ఈడెన్‌లోనే ఎందుకంటే..!

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

సౌరవ్ గంగూలీ బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తీసుకున్న ప్రధాన నిర్ణయం బంగ్లాదేశ్‌తో రెండో టెస్ట్‌ను డే/నైట్‌లో నిర్వహించడం. ఆ ఆలోచన వచ్చిందే తడవు గంగూలీ.. బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ)తో చర్చించి పింక్ బాల్ టెస్టుకు ఒప్పించాడు. అయితే, ఈడెన్ గార్డెన్స్‌ను చారిత్రక డే/నైట్ టెస్ట్‌కు ఎంపిక చేయడానికి ముఖ్య కారణం.. 2016లో బెంగాల్ క్రికెట్ సంఘం డే/నైట్ సూపర్ లీగ్ టోర్నీ ఫైనల్ ఇక్కడ నిర్వహించి ఉండడం.

యుద్ధప్రాతిపదికన పిచ్..

భారత్‌లో మొదటి డే/నైట్ టెస్టును విజయవంతం చేసేందుకు తగిన ఏర్పాట్లు ఉన్నందునే ఈడెన్ గార్డెన్స్‌ను సౌరవ్ వేదికగా ఎంచుకున్నాడని నిపుణులు అంటున్నారు. భారత్‌లో గులాబీ బంతులను పెద్దగా తయారు చేయకపోవడంతో డే/నైట్ టెస్టుపై సందేహాలు ఏర్పడ్డాయి. మూడు సీజన్లపాటు డే/నైట్‌లో దులీప్ ట్రోఫీని నిర్వహించగా, అన్నిసార్లూ కూకాబుర్రా బంతులను ఉపయోగించారు. చారిత్రక టెస్టుకు ఎస్‌జీ బంతులను వాడనున్నారు. గులాబీ బంతికి సంబంధించి ప్రధాన సమస్య అది ఎంత ఎక్కువసేపు మన్నికగా ఉంటుదన్నది. సంప్రదాయంగా వాడే ఎర్ర బంతికి ఆ రంగు తొలుతో వస్తుంది. కానీ గులాబీ బంతికి ఆ రంగు వేస్తారు. దాంతో ఆ బంతిని ఉపయోగిస్తున్న కొద్దీ దాని రంగు పోతుంది. ఇంకా.. ఎర్ర బంతి పెద్దగా మెరవదు. కానీ గులాబీ బంతి నిగనిగలాడుతుంది. అందువల్ల దానిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో మైదానంలో ఉండే పచ్చిక కీలక భూమిక పోషిస్తుంది. అది కుషన్‌గా పనిచేస్తూ బంతి రంగు పోకుండా కాపాడుతుంది. ఈడెన్ గార్డెన్స్ నిత్యం పచ్చికతో కళకళలాడుతుంటుంది. అవుట్‌ఫీల్డ్‌లో దట్టంగా ఉండే పచ్చిక గులాబీ బంతి రంగు పోకుండా చేస్తుంది. అంతే కాదు ఇక్కడి వికెట్‌ను అత్యంత నాణ్యమైన నల్లమట్టితో రూపొందిస్తారు. దాంతో పిచ్ మృదువుగా ఉండి బంతి త్వరగా పాడవ్వదు. గులాబీ బంతి రంగు త్వరగా పోతున్నదని దులీప్ ట్రోఫీ సందర్భంగా ఫిర్యాదు లొచ్చాయి. కానీ ఈడెన్ గార్డెన్స్‌లో ఆ పరిస్థితి ఉండదట. 'ఉత్తర భారతంతో పోలిస్తే ఈడెన్‌లో నేల స్వభావం భిన్నంగా ఉంటుంది. ఇది గులాబీ బంతులకు ఎంతగానో సూటవుతుంది' అని ఓ గ్రౌండ్స్‌మన్ చెప్పాడు. కావాల్సినంత నీటితో వికెట్‌ను సంరక్షించడంలో ఈడెన్ పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ బృందానికి సవాళ్లు ఎదురయ్యాయి. కొద్దిరోజులుగా నీరు చల్లకపోవడంతోపాటు ఎండ బాగా ఉండడంతో వికెట్ పొడిబారింది. చలికాలం ప్రారంభమవడంతో పాటు బుల్‌బుల్ తుఫాన్ వల్ల పిచ్ కింద ఎక్కువ నీరు నిలిచింది. అందువల్ల వికెట్‌పై అనూహ్య బౌన్స్ ఏర్పడుతుందని భావిస్తున్నారు. అవుట్‌ఫీల్డ్ అంతటా కూడా నీరు బాగా ఉండడంతో పొద్దుపోయాక.. అవుట్‌ఫీల్డ్‌లో కూడా బాగా మంచు ఉండే చాన్సుంది. 'యాంటీ డ్యూ' స్ప్రేలు వాడతామని గ్రౌండ్స్‌మెన్ చెబుతున్నా.. మ్యాచ్‌పై మంచు ప్రభావం బాగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంతికి తడి తగిలితే అది స్వింగ్ కాదు కాబట్టి బ్యాట్స్‌మెన్ మాత్రం మంచు ఉండాలనే కోరుకుంటారు. అదే పొడి బారితే బ్యాటింగ్ చేయడం కష్టం. మ్యాచ్ మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలవనున్నందున టాస్ గెలిచిన కెప్టెన్ మరో ఆలోచన లేకుండా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంటాడు. దానికితోడు పగటి టెస్టు మ్యాచ్‌లలో ఈడెన్ గార్డెన్స్‌లో లంచ్, టీకి మధ్య బ్యాటింగ్ అత్యుత్తమమని చరిత్ర చెబుతున్నది. ఈ టెస్టు ఫలితమెలా ఉన్నా.. రెండు అంశాలు సుస్పష్టమని నిపుణులు చెబుతున్నారు. స్పిన్నర్లకు ఈ మ్యాచ్‌లో ఎలాంటి పాత్ర ఉండకపోవడం, రివర్స్ స్వింగ్ కాకపోవడం అందులో మొదటిది. బంతి ఒకవైపు పాతబడితేనే రివర్స్ స్వింగ్‌కు అవకాశముంటుంది. కానీ నిగనిగలాడే గులాబీ బంతితో రివర్స్ స్వింగ్ సాధ్యం కాదని వారు చెబుతున్నారు. కారణం.. ఆ బంతి పూర్తిగా మెరుస్తుందని లేదంటే నలువైపులా రంగు పోవడమని అంటున్నారు. అందువల్ల రివర్స్ స్వింగ్‌కు అవకాశంలేదని చెబుతున్నారు.

మ్యాచ్ ఇలా సాగొచ్చు

పిచ్
బ్యాటింగ్‌కు పూర్తిగా అనుకూలిస్తుంది. స్పిన్నర్ల పాత్ర పెద్దగా ఉండకపోవచ్చు. రివర్స్ స్వింగ్‌కు చాన్స్ లేదు.

తొలి సెషన్
బ్యాటింగ్‌కు అత్యుత్తమ సమయం. స్వింగ్ ఉండదు.

సూర్యాస్తమయం తర్వాత
సూర్యుడు అస్తమించి సందె చీకట్లు అలుముకుంటున్న వేళ.. ఫ్లడ్‌లైట్లు వెలిగిన సమయం అత్యంత ప్రమాదకరం. చలి వేళ బంతి స్వింగ్ అయ్యే చాన్సుంది.

చివరి సెషన్
మంచు కురిస్తే బ్యాటింగ్‌కు కష్టమవుతుంది. పొడిగా ఉంటే సీమ్‌కు అనుకూలిస్తుంది.

గణాంకాలు ప్రత్యేకంగా ఉండాలి..

గులాబీ బంతి మ్యాచ్‌లకు భవిష్యత్ భేషుగ్గా ఉంటుంది. అయితే పగలు జరిగే టెస్ట్ మ్యాచ్‌లతో గాకుండా.. డే/నైట్ టెస్ట్ మ్యాచ్‌ల గణాంకాలను ప్రత్యేకంగా నిర్వహించాలి. అలాగే పరిమిత ఓవర్లకు సంబంధించి తెల్ల, ఎర్ర బంతుల మ్యాచ్‌ల గణాంకాలనూ వేర్వేరుగా నిర్వహించాలి. **- సునీల్ గవాస్కర్**

నిద్ర సమయాన్ని మార్చుకున్నా..

ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మధ్య అడిలైడ్‌లో 2015లో జరిగిన తొలి డే/నైట్ టెస్ట్‌కు అంపైరింగ్ బాధ్యతలు చేపట్టినప్పుడు నా నిద్ర సమయాన్ని మార్చుకున్నా. అర్ధరాత్రి వరకు మేల్కొనాల్సి రావడంతో ఉదయం బాగా పొద్దెక్కాక లేచేవాడిని.

- సుందరం రవి, ఐసీసీ ఎలైట్ ప్యానెల్ అంపైర్

ఉత్సుకతగా ఉన్నాం..

తొలి డే/నైట్ టెస్ట్ మ్యాచ్‌పై మా జట్టు ఎంతో ఉత్సుకతతో ఉంది. అయితే, మ్యాచ్‌లో ఉండే ప్రతికూలతల గురించి మేం ఆలోచించడం లేదు.

- డేనియల్ వెటోరి, బంగ్లాదేశ్ స్పిన్ కన్సల్టెంట్

ఆటా.. పాటా.. సన్మానం

చారిత్రక డే/నైట్ టెస్టుకు ఆతిథ్యమిస్తున్న ఈడెన్ గార్డెన్స్ మ్యాచ్ తొలిరోజు అనేక విశేషాలతో కొత్త సొగసు అద్దుకోనుందని బీసీసీఐ చీఫ్ గంగూలీ వెల్లడించాడు. శుక్రవారం స్టేడియంలో జరిగే విశేషాలేంటో దాదా మాటల్లోనే..

- టాస్‌కు ముందు పారా ట్రూపర్స్ గాల్లో ఎగిరి ఇరుజట్ల కెప్టెన్లకు గులాబీ బంతులు అందజేస్తారు.
- బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈడెన్‌లో గంట మోగించి మ్యాచ్ ప్రారంభిస్తారు.
- చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, ఒలింపిక్ చాంపియన్ షూటర్ అభినవ్ బింద్రా, బాక్సింగ్ క్వీన్ మేరీ కోమ్, టెన్నిస్ ఏస్ సానియా మీర్జా, స్టార్ షట్లర్ సింధుకు క్యాబ్ సన్మానం.
- టీ బ్రేక్‌లో రథంపై మాజీలు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే ఊరేగింపు.
- మ్యాచ్ మధ్యలో రూనా లైనా, జీత్ గంగూలీ సంగీత ప్రదర్శనలు.
- డిన్నర్ విరామంలో ఈడెన్ వేదికగా 2001లో ఆస్ట్రేలియాపై భారత్ సాధించిన చరిత్రాత్మక విజయంపై 'ఫ్యాబ్ ఫైవ్' గంగూలీ, సచిన్, ద్రావిడ్, కుంబ్లే, లక్ష్మణ్‌లతో చర్చా కార్యక్రమం.

పది భాషల్లో 'ఆర్ఆర్ఆర్'

ఒలీవియా... ఎన్టీఆర్ జోడీగా

ఒలీవియా

ఎన్టీఆర్

విప్లవ యోధుడు కొమరం భీమ్‌గా ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రం 'ఆర్ఆర్ఆర్'. ఇందులో ఆయనకు జోడీగా జెన్నిఫర్ పాత్రలో ఒలీవియా మోరిస్ నటిస్తున్నట్టు బుధవారం చిత్రబృందం ప్రకటించింది. రాజమౌళి దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కొమరం, అల్లూరి కలిస్తే ఎలా ఉంటుందనే ఊహాజనిత కథతో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఐరిష్ నటి అలిసన్ డూడీ, హాలీవుడ్ నటుడు రే స్టీవెన్ విలన్లుగా నటిస్తున్నారు. 'ఎ వ్యూ టు కిల్', 'ఇండియానా జోన్స్', 'లాస్ట్ క్రూసేడ్'లో అలిసన్ నటించారు. 'థోర్', 'కింగ్ ఆర్థర్'లో రే స్టీవెన్ నటించారు. వచ్చే ఏడాది పది భాషల్లో చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు 'ఆర్ఆర్ఆర్' బృందం తెలిపింది.

అమ్మ కల... నాన్న కష్టం!

లావణ్యా త్రిపాఠి, నిఖిల్

"ఒక విద్యార్థి జీవితం నాశనం అయితే... ఆ కుటుంబం మొత్తం నాశనం అవుతుంది. వాళ్లందరూ బాధపడతారు. ఈ చిత్రంలో మేం చెప్పిందదే. 'ప్రతి విద్యార్థి చదువు వెనుక ఒక అమ్మ కల ఉంది. ఒక నాన్న కష్టం ఉంది' అని సినిమాలో ఓ డైలాగ్ ఉంది. ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబం చూడాల్సిన చిత్రమిది" అని నిఖిల్ అన్నారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'అర్జున్ సురవరం'. లావణ్యా త్రిపాఠి హీరోయిన్. టి. సంతోష్ దర్శకుడు. 'రాగూర్' మధు చిత్ర సమర్పకులు. రాజ్‌కుమార్ ఆకెళ్ల నిర్మాత. ఇటీవల ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ నెల 29న సినిమా విడుదల కానుంది. నిఖిల్ మాట్లాడుతూ "మనకు తెలియకుండా చాలా స్కామ్స్, తప్పులు జరుగుతున్నాయి. అటువంటి తప్పుల్ని ఎదుర్కొనడానికి వచ్చిన ఒక రిపోర్టర్స్ అర్జున్ సురవరం, కావ్య కథే ఈ సినిమా. మేం ఎటువంటి పోరాటం చేశామనేది థియేటర్లలో చూడండి" అన్నారు. "నిఖిల్ మంచి నటుడు. ఈ చిత్రానికి నటుడిగా కంటే సహాయ దర్శకుడిగా ఎక్కువ పని చేశాడు" అని టి. సంతోష్ అన్నారు. "ఈ చిత్రంలో మంచి సందేశంతో పాటు యాక్షన్ ఉంది. మలుపులతో కూడిన కథనం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది" అని లావణ్యా త్రిపాఠి అన్నారు.

మా చిత్రానికి 'జార్జ్ రెడ్డి' స్టార్

అప్పిరెడ్డి, దామోదర్‌రెడ్డి, సంజయ్‌రెడ్డి

"స్టార్స్ ఎవరూ లేని ఈ సినిమాకు ఏ నమ్మకంతో ఇంత ఖర్చుపెడుతున్నారని మమ్మల్ని కొందరు అడిగారు. మేం జార్జ్ రెడ్డి పాత్రను నమ్మాం. స్వతహాగా ఆయన బాక్సర్, ఫైటర్, ఫిజిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్, సామాజిక పరిస్థితులపై అవగాహన కల బహుముఖ ప్రజ్ఞాశాలి. సినిమా హీరోకు ఉండాల్సిన లక్షణాలన్నీ ఆయనలో ఉన్నాయి. మా సినిమాకు 'జార్జ్ రెడ్డి' స్టార్" అని దామోదర్‌రెడ్డి అన్నారు. దివంగత ఉస్మానియా విద్యార్థినేత జార్జ్ రెడ్డి జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'జార్జ్ రెడ్డి'. 'దళం' ఫేమ్ జీవన్‌రెడ్డి దర్శకుడు. సందీప్ మాధవ్ (శాండీ) టైటిల్ పాత్రలో నటించారు. అప్పిరెడ్డి, దామోదర్‌రెడ్డి, సంజయ్‌రెడ్డి నిర్మాతలు శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ "ఇటువంటి కథను ప్రేక్షకులకు తప్పకుండా చెప్పాలని రాజీ పడకుండా నిర్మించాం. అప్పటి కాలాన్ని తెరపై ఆవిష్కరించాలని ఉస్మానియా ఆర్ట్ కాలేజ్ సెట్ వేశాం. వింటేజ్ బైక్స్ కొన్నాం. సైకిల్స్ ప్రత్యేకంగా తయారు చేయించాం. దర్శకుడు జీవన్, దామోదర్, ఛాయాగ్రాహకుడు సుధాకర్ జార్జ్‌రెడ్డి కథపై చాలా పరిశోధన చేశారు. ప్రేక్షకుల్లో సినిమాపై ఈ స్థాయి స్పందన వస్తుందని ఊహించలేదు" అన్నారు.

మార్నింగ్ ప్రీ షోలు... ఐడియా నాదే

- చేతన్

"ఆన్‌లైన్‌లో హైప్ వస్తే తప్ప... చిన్న చిత్రాలను ఎవ్వరూ పట్టించుకోరు. మాస్ యాక్షన్ థ్రిల్లర్ కాబట్టి నా చిత్రంలో ఆన్‌లైన్‌లో హైప్ వచ్చే అంశాలేవీ లేవు. కానీ, సినిమా చూస్తే ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది. అందుకని, నా సినిమా టాక్ జనాల్లోకి వెళ్లాలని మార్నింగ్ షోలు ఫ్రీగా వేయాలని నిర్ణయించుకున్నా" అని చేతన్ మద్దినేని అన్నారు. అతడు హీరోగా నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'బీచ్ రోడ్ చేతన్'. శుక్రవారం విడుదలవుతోంది. చేతన్ మాట్లాడుతూ "ఇదొక స్క్రీన్‌ప్లే బేస్డ్ రియలిస్టిక్, రా యాక్షన్ థ్రిల్లర్! సెకండాఫ్‌లో ఒక్క సీన్ మిస్ అయినా సినిమా అర్థం కావడం కష్టం" అన్నారు.

నవ్య చిత్రజ్యోతి

చిన్న చిత్రాలు వారం ప్రదర్శించే ఏర్పాటు చేస్తాం!

- విజయ్ చందర్

"ఆంధ్రప్రదేశ్‌లో చిత్రాలు తీసే చిన్న నిర్మాతలకు అండదండగా ఉంటాం, వారికి కావలసిన సదుపాయాలు సమకూరుస్తాం, వారు నిర్మించిన చిత్రాలు అక్కడున్న థియేటర్లలో కనీసం వారం రోజులు ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తామని ప్రామిస్ చేస్తున్నా. చిన్న నిర్మాతలకు సరైన న్యాయం చేస్తాం" అని ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) అధ్యక్షుడిగా నియమితులైన విజయచందర్ అన్నారు. ఏపీలో తెలుగు చిత్రసీమ అభివృద్ధికి ప్రముఖులంతా కృషి చేయాలని బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కోరారు. "ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సినిమా చిత్రీకరణలకు చక్కటి వాతావరణం కల్పించడానికి సుముఖంగా ఉన్నారు. ఆయనకు చిన్నతనం నుండి సినిమాలంటే చాలా ఇష్టం. బాలకృష్ణకు అభిమాని. బాలకృష్ణ చిత్రాలు విడుదలవుతుంటే ఊళ్లలో సెలబ్రేట్ చేసేవారు" అని విజయచందర్ అన్నారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	వెండి (కిలో)	రూపాయి (ఒక డాలర్‌కు)	ముడి చమురు
181.94	59.00	230	170	10 పైసలు	
40,651.64	11,999.10	38,454	44,960	71.81	61.45

అమ్మకానికి బీపీసీఎల్

కాంకర్, ఎస్‌సీఐ కూడా.. కేంద్ర కేబినెట్ ఆమోదం

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ: దేశ చరిత్రలోనే భారీ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం తెరలేపింది. ఆర్థిక వ్యవస్థలో మందగమనం కారణంగా తగ్గిన రాబడులను పెంచుకునే లక్ష్యంతో ఐదు ప్రభుత్వ రంగ సంస్థల్లోని వాటాలను కేంద్ర ప్రభుత్వం విక్రయించనుంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సహా షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌సీఐ), కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (కాంకర్) వాటాలను విక్రయించేందుకు బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఎంపిక చేసిన ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాను 51 శాతం కన్నా దిగువకు తగ్గించుకోవాలని నిర్ణయించింది. దేశంలోనే రెండో అతిపెద్ద చమురు రిఫైనరీ సంస్థ బీపీసీఎల్‌లో యాజమాన్య నిర్వహణ హక్కుల బదలాయింపుతో పాటు మొత్తం 53.29 శాతం వాటాలను వ్యూహాత్మక భాగస్వామికి విక్రయించేందుకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అయితే ఈ వాటాల విక్రయం నుంచి నుమాలీఘర్ రిఫైనరీని మినహాయించింది. అలాగే షిప్పింగ్ కార్పొరేషన్‌లో ప్రభుత్వ వాటా 63.75 శాతంగా ఉండగా 53.75 శాతం వాటాలను, కాంకర్‌లో 30.9 శాతం వాటాలను విక్రయించేందుకు ఆమోదం లభించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం కాంకర్‌లో ప్రభుత్వానికి 54.80 శాతం వాటాలున్నాయి. మరోవైపు టీహెచ్‌డీసీ ఇండియా, నార్త్ ఈస్ట్రన్ ఎలక్ట్రిక్ పవర్ కార్ప్ (ఎన్‌ఈఈపీసీఓ)లో మొత్తం వాటాలను ఎన్‌టీపీసీకి విక్రయించనున్నట్లు నిర్మల వెల్లడించారు. కాగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)లో యాజమాన్య హక్కులను కొనసాగించే విధంగా చూస్తూ ప్రభుత్వ వాటాలను 51 శాతం కన్నా తక్కువకు తీసుకువచ్చేందుకుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. ప్రస్తుతం ఐఓసీలో ప్రభుత్వానికి 51.5 శాతం వాటాలుండగా ఎల్‌ఐసీకి 25.9 % వాటాలున్నాయి.

టెలికాం సంస్థలకు ఊరటనిచ్చే విధంగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. స్పెక్ట్రమ్ కేటాయింపుల కింద టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన రూ.42,000 కోట్ల బకాయిలను రెండేళ్ల పాటు వాయిదా వేసేందుకు ఆమోదం తెలిపినట్టు ఆర్థిక మంత్రి నిర్మలా

టెల్కోలకు రూ.42,000 కోట్ల ఊరట

స్పెక్ట్రమ్ బకాయిలు రెండేళ్లు వాయిదా

సీతారామన్ చెప్పారు. టెలికాం రంగంలో నెలకొన్న ఆర్థిక కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు నిర్మలా చెప్పారు. అయితే ఈ వాయిదా వేసిన బకాయిల చెల్లింపులపై కంపెనీలు వడ్డీ చెల్లించక తప్పదన్నారు. దీంతో తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ కంపెనీలతో పాటు రిలయన్స్ జియో కూడా ప్రయోజనం పొందనుంది. కాగా ఉల్లి ధరలను కట్టడి చేసేందుకు 12 లక్షల టన్నుల ఉల్లి దిగుమతులకు కేబినెట్ అనుమతినిచ్చింది.

సెల్లు.. బిల్లు.. చిల్లు!

- మోగనున్న మొబైల్ చార్జీల మోత
- 15-20 శాతం వరకు పెరిగే చాన్స్
- వచ్చే నెల నుంచి అమలులోకి..

న్యూఢిల్లీ: గత కొన్నేళ్లుగా చౌక సేవలతో పండగ చేసుకుంటున్న మొబైల్ వినియోగదారులకు మళ్లీ బిల్లు మోత మోగనుంది. వచ్చే నెల నుంచి చార్జీలు పెంచబోతున్నట్లు టెలికాం కంపెనీలు ఇప్పటికే ప్రకటించాయి. టారిఫ్‌ను 15-20 వరకు పెంచాల్సిందిగా స్వయంగా టెలికాం శాఖనే కంపెనీలకు సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ స్థాయి పెంపు కేవలం సంస్థలు, ఇనిస్టిట్యూషన్లు వంటి వాణిజ్య కస్టమర్లకు మాత్రమే వర్తింపజేయవచ్చని వారన్నారు. సాధారణ వినియోగదారులకూ కొంత మేరవాత తప్పకపోవచ్చు. కాల్, డేటా రుసుమును ఏమేర పెంచనున్నాయనే దానిపై కంపెనీలు వచ్చే వారంలో స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. టెలికాం రంగంలో ప్రస్తుత చార్జీలు కనీసం 20 శాతమైనా పెరిగితే తప్ప కంపెనీలకు మనుగడ కష్టమవుతుందని జెఫ్రీస్ ఫైనాన్షియల్ గ్రూపు ఈక్విటీ అనలిస్టులు అభిప్రాయపడ్డారు. టెలికాం చార్జీలు పెరిగితే వైర్‌లెస్ కనెక్షన్ల సంఖ్య కొంత తగ్గవచ్చని, ప్రతినెలా మొబైల్ కనెక్షన్ల పెరుగుదల రేటు కూడా మందగించవచ్చని బ్యాంక్ ఆఫ్ అమెరికా-మెరిల్‌లించ్ పేర్కొంది.

బీఎస్ఎన్ఎల్ సైతం

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ కూడా చార్జీల వడ్డనకు సిద్ధమైంది. ప్రైవేట్ కంపెనీల తోపాటు తాము సైతం డిసెంబరు 1 నుంచి సేవల రుసుమును పెంచబోతున్నామని బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఎంత మేర పెంచనున్నామనేది మరి కొద్ది రోజుల్లో కస్టమర్లకు తెలియజేస్తామన్నారు. కాలింగ్, డేటా చార్జీలు పెంచబోతున్నట్లు ఈ వారంలో ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, రిలయన్స్ జియో ప్రకటించాయి. ఇతర నెట్‌వర్క్ నంబర్లకు చేసే కాల్స్‌పై గత నెల నుంచి ఐసీయూసీ రుసుమును వసూలు చేస్తున్న జియో.. మరోసారి చార్జీల పెంపునకు సిద్ధం కావడం ఆశ్చర్యకరమని మార్కెట్ విశ్లేషకులంటున్నారు.

బీఎస్ఎన్ఎల్ 'వీఆర్ఎస్' బొనాంజా

- ఒక్కో ఉద్యోగికి గరిష్ఠంగా రూ.90 లక్షలు
- క్యూ కడుతున్న సీనియర్ ఉద్యోగులు
- ఇప్పటికే 80 వేల మంది దరఖాస్తు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ప్రకటించిన స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వీఆర్ఎస్) ఉద్యోగులకు వరంగా మారింది. పదేళ్ల సర్వీసు ఉన్న ఉద్యోగులు ఈ పథకాన్ని ఎంచుకుంటే వారికి ఒకేసారి గరిష్ఠంగా రూ.90 లక్షల వరకు లభించే అవకాశం ఉంది. దీంతో ఈ పథకం ఎంచుకునేందుకు సీనియర్ ఉద్యోగులు బారులు తీరుతున్నారు. సంస్థ ఉద్యోగుల సంఖ్య దాదాపు లక్షన్నర వరకు ఉండగా ఇందులో కనీసం లక్ష మంది సీనియర్ ఉద్యోగులు ఈ వీఆర్ఎస్ పథకాన్ని ఎంచుకుంటారని అంచనా వేస్తున్నారు. యాభై ఏళ్ల వయసు నిండిన ఉద్యోగులు ఈ పథకానికి అర్హులు. మిగులు సిబ్బందిని తగ్గించుకునేందుకు ప్రకటించిన ఈ పథకం కోసం ఇప్పటికే 80,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబరు 3 వరకు ఈ పథకానికి గడువు ఉంది.

ఇతర ప్రయోజనాలు..

వీఆర్ఎస్‌ను ఎంచుకున్న ఉద్యోగులు ఆరు పదుల రిటైర్మెంట్ వయసు దాటాక గ్రాట్యుటీ, నెలనెలా పెన్షన్, ఎర్నెడ్ లీవుల చెల్లింపులకూ అర్హులు. పని చేయకుండానే మిగిలిన సర్వీసు కాలంలో వచ్చే జీతం అంతా ఒకేసారి రావడం, ఇతర ప్రయోజనాలకూ ఢోకా లేకపోవడంతో ఐదు పదులు దాటిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల్లో ఎక్కువ మంది వీఆర్ఎస్‌ను ఎంచుకుంటున్నారు. మరోవైపు ఎంటీఎన్ఎల్‌లో దాదాపు 13,500 మంది ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు.

మళ్లీ లాభాల్లోకి..

బీఎస్ఎన్ఎల్ మళ్లీ లాభాల బాట పడుతుందని కేంద్ర టెలికాం మంత్రి రవిశంకర్ ప్రసాద్ బుధవారం లోక్‌సభకు హామీ ఇచ్చారు. వీఆర్ఎస్‌తో పాటు కంపెనీ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ప్రకటించిన రూ. 69,000 కోట్ల సహాయ ప్యాకేజీ ఇందుకు దోహదం చేస్తుందన్నారు. బీఎస్ఎన్ఎల్‌లో ఎంటీఎన్ఎల్ విలీన ప్రక్రియ రెండేళ్లలో పూర్తవుతుందన్నారు.

ఎలాగంటే ?

వీఆర్ఎస్‌ను ఎంచుకునే ఉద్యోగుల మిగిలిన సర్వీసు కాలం మొత్తానికి వచ్చే జీతాన్ని, ఒకేసారి వీఆర్ఎస్ ప్యాకేజీ కింద చెల్లిస్తారు. బీఎస్ఎన్ఎల్‌లో ప్రస్తుతం 1.6 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరి జీతాల కోసం కంపెనీ ప్రతి నెలా సగటున రూ.1,200 కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ లెక్కన ఒక్కో ఉద్యోగికి నెలకు సగటున రూ.75,000 చొప్పున, సంవత్సరానికి రూ.9 లక్షల జీతం చేతికి వస్తుంది. కంపెనీలో ప్రస్తుతం రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలు. యాభై ఏళ్ల దాటి ఇంకా పదేళ్ల సర్వీసు ఉన్న ఎవరైనా ఉద్యోగి వీఆర్ఎస్‌ను ఎంచుకుంటే వారికి ఈ లెక్కన గరిష్ఠంగా ఒకేసారి రూ.90 లక్షలు చేతికివస్తాయి. ఒకవేళ ఏడాది సర్వీసు మాత్రమే ఉన్న ఉద్యోగి వీఆర్ఎస్‌ను ఎంచుకున్నా ఒకేసారి రూ.9 లక్షలు చేతికి అందుతాయి.

రస్ అల్ ఖైమాకు స్పైస్‌జెట్

- సిటీ సర్వీసుల కోసం కొత్త సంస్థ

న్యూఢిల్లీ : భారత్ నుంచి యూఏఈలోని రస్ అల్ ఖైమా నగరానికి వచ్చే ఏడాది ప్రారంభంలో విమాన సర్వీసులు ప్రారంభించి ఆ తర్వాత ఆ నగరం నుంచి విమాన సర్వీసుల నిర్వహణ కోసం ప్రత్యేక విమానయాన సంస్థ ఏర్పాటు చేసే విషయం పరిశీలించనున్నట్టు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ చెప్పారు. రస్ అల్ ఖైమా నగరానికి విమాన సర్వీసులను విస్తరించడానికి మంచి అవకాశాలున్నాయని తాము విశ్వసిస్తున్నామని, అక్కడ నుంచి తూర్పు యూరోపియన్ నగరాలకు విమాన సర్వీసులు నడపడానికి కూడా వీలున్నదని ఆయన అన్నారు. కాగా గల్ఫ్ ఎయిర్‌తో కోడ్ షేర్ ఒప్పందం, సమన్వయ కార్గో సర్వీసులు, ఇంజనీరింగ్ సర్వీసులు, పైలట్ల శిక్షణ కోసం అవకాశాలను అధ్యయనం చేసేందుకు ఒక ఎంఓయూపై సంతకం చేసింది.

రికార్డు స్థాయిలను తాకి..

సెన్సెక్స్‌కు 182 పాయింట్ల లాభం

ముంబై:దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాలతో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ల మద్దతుతో బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్ ఆల్‌టైమ్ రికార్డు స్థాయిలను తాకింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 40,816.38 పాయింట్ల ఆల్‌టైమ్ హైని తాకింది. చివరకు 181.94 పాయింట్ల లాభంతో 40,651.64 వద్ద ముగిసింది. ఇది ఈ నెల 7న నమోదైన ఆల్‌టైమ్ హై కంటే ఇది రెండు పాయింట్లు తక్కువ. మరోవైపు నిఫ్టీ కూడా 59 పాయింట్ల లాభంతో 11,999.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో యెస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ, మారుతీ, టెక్ మహీంద్రా, ఐటీసీ, పవర్‌గ్రిడ్ కంపెనీల షేర్లు లాభాలతో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ, కోటక్ మహీంద్ర బ్యాంక్, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్ మాత్రం నష్టాలతో ముగిసాయి.

'బీపీ'ని మించిన 'రిలయన్స్'

రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) కౌంటర్‌లో వరుసగా రెండో రోజూ జోరు కొనసాగింది. బుధవారం ఆర్ఐఎల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా బ్రిటిష్ పెట్రోలియం (బీపీ)ని మించిపోయింది. బీఎస్ఈలో ఈ కంపెనీ షేరు 2.47 శాతం లాభంతో రూ.1,547.05 వద్ద ముగియడంతో మార్కెట్ విలువ రూ.9,80,699.59 కోట్ల (13,600 కోట్ల డాలర్లు)కు చేరింది. బీపీ మార్కెట్ క్యాప్ కంటే ఇది 600 కోట్ల డాలర్లు ఎక్కువ. ఇంట్రాడేలో అయితే ఒక దశలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 4.10 శాతం లాభంతో రూ.1,571.85 ఆల్‌టైమ్ హైకి చేరింది. ఆర్ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.9,96,415 కోట్లను తాకింది. ఒక భారతీయ కంపెనీ షేర్ల మార్కెట్ విలువ ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. రానున్న వారాల్లో వాయిస్, డేటా చార్జీలు పెంచుతామని రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ రిలయన్స్ జియో ప్రకటించడం ఇందుకు బాగా కలిసొచ్చింది.

నాదెళ్ల నం.1

- మేటి వ్యాపారవేత్తల జాబితాలో మైక్రోసాఫ్ట్ సారథికి అగ్రస్థానం
- ఈ ఏడాదికి ఫార్చ్యూన్ లిస్ట్ విడుదల

న్యూయార్క్: అమెరికాకు చెందిన ఫార్చ్యూన్ మ్యాగజైన్ 2019 సంవత్సరానికి గాను మేటి వ్యాపారవేత్తల జాబితాను విడుదల చేసింది.తెలుగువాడు, మైక్రోసాఫ్ట్ ముఖ్య కార్య నిర్వహణాధికారి (సీఈఓ) సత్య నాదెళ్లకు ఈ లిస్ట్‌లో అగ్రస్థానం దక్కింది. మాస్టర్ కార్డ్ సారథి అజయ్ బంగాతోపాటు అరిస్టా నెట్‌వర్క్స్ చీఫ్ జయశ్రీ ఉల్లాల్‌కూ ఇందులో చోటు లభించింది. అజయ్ బంగా 8, జయశ్రీ ఉల్లాల్ 18వ స్థానంలో ఉన్నారు. తమ వ్యాపారాల్లో సాహసోపేతమైన లక్ష్యాలను సాధించడంతోపాటు అసాధ్యమైన ఇబ్బందులను అధిగమించిన, క్లిష్టమైన సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు చూపగలిగిన 20 మంది వ్యాపారవేత్తలతో ఫార్చ్యూన్ ఈ జాబితాను రూపొందించింది. మొత్తం 10 ఆర్థిక అంశాల ఆధారంగా వీరిని ఎంపిక చేసినట్లు మ్యాగజైన్ తన నివేదికలో వెల్లడించింది.

డీహెచ్ఎఫ్ఎల్ డైరెక్టర్ల బోర్డు రద్దు

- త్వరలో ఎన్‌సీఎల్‌టీ ముందుకు

ముంబై : పీకల్లోతు అప్పుల్లో ఉన్న డీహెచ్ఎఫ్ఎల్ కంపెనీ డైరెక్టర్ల బోర్డును ఆర్‌బీఐ రద్దు చేసింది. కంపెనీ నిర్వహణ వ్యవహారాలు పర్యవేక్షించేందుకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) మాజీ ఎండీ ఆర్ సుబ్రహ్మణ్య కుమార్‌ను కంపెనీ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. ఈ అడ్మినిస్ట్రేటర్‌నే రిసోల్యూషన్ పర్సన్ (ఆర్‌పీ)గా నియమించాలని త్వరలో ఎన్‌సీఎల్‌టీని కోరనున్నట్టు ఆర్‌బీఐ తెలిపింది. దీంతో దివాలా ప్రక్రియ కోసం డీహెచ్ఎఫ్ఎల్ త్వరలోనే ఎన్‌సీఎల్‌టీ ముందుకు వస్తుందని స్పష్టమైంది.

ఇందుకే: నిర్వహణ లోపాలు, అప్పుల చెల్లింపుల్లో డీహెచ్ఎఫ్ఎల్ కంపెనీ వైఫల్యాలను దృష్టిలో ఉంచుకుని డైరెక్టర్ల బోర్డును రద్దు చేస్తున్నట్టు ఆర్‌బీఐ తెలిపింది. దివాలా చట్టం (ఐబీసీ) కింద కంపెనీని త్వరలో ఎన్‌సీఎల్‌టీకి నివేదించేందుకూ చర్యలు తీసుకోబోతున్నట్టు ప్రకటించింది.

రుణ ఎగవేతలపై సెబీ ఉక్కుపాదం

- 30 రోజులు దాటితే సమాచారం ఇవ్వడం తప్పనిసరి
- బోర్డు సమావేశంలో నిర్ణయం

అజయ్ త్యాగి

న్యూఢిల్లీ : బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలు, వాటిపై వడ్డీలు ఎగవేసే లిస్టెడ్ కంపెనీలకు ముకుతాడు వేసే దిశగా సెబీ చర్యలు తీసుకుంది. తీసుకున్న రుణానికి చెందిన ప్రిన్సిపల్, దానిపై వడ్డీ చెల్లించేందుకు అంతకు ముందు కుదిరిన ఒప్పందంలో నిర్దేశించిన తేదీ నుంచి 30 రోజులు దాటినా బకాయి చెల్లించలేకపోతే ఆ క్షణం నుంచి 24 గంటల్లోగా ఆ విషయాన్ని సెబీకి తెలియచేయాలని ఆదేశించింది. రుణ ఎగవేతలకు సంబంధించిన వ్యవహారాల వెల్లడి మరింత మెరుగుపడడంతో పాటు పారదర్శకతకు అది దారి తీస్తుందని సెబీ ఛైర్మన్ అజయ్ త్యాగి అన్నారు. ఈ చర్య వల్ల ఆయా కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసే వారికి కూడా కంపెనీ ఆర్థిక స్థితికి సంబంధించిన సమాచారం ముందస్తుగానే అందుబాటులో ఉంటుంది. దాన్ని బట్టి ఆ కంపెనీ రుణపత్రాల వంటి వాటిలో ఇన్వెస్ట్ చేయాలా వద్దా అనేది వారు నిర్ణయించుకోగలుగుతారు. 2020 జనవరి ఒకటో తేదీ నుంచి ఈ నిబంధన అమలులోకి వస్తుందని ఆయన అన్నారు.

రైట్స్ ఇష్యూ కాలవ్యవధి 31 రోజులే

లిస్టెడ్ కంపెనీలకు రైట్స్ ఇష్యూ పూర్తి చేయాల్సిన కాలపరిమితిని 31 రోజులకు కుదిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అది 55 రోజులుంది. ఈ ఇష్యూల్లో షేర్లకు దరఖాస్తు చేసే వారందరికీ అస్బా (దరఖాస్తు చేసుకుంటున్న షేర్ల విలువకు సమానమైన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో బ్లాక్ చేయడం) తప్పనిసరి చేసింది.

పీఎంఎస్ పెట్టుబడి పరిమితి పెంపు

చిన్న ఇన్వెస్టర్లు పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసులకు (పీఎంఎస్) దూరంగా ఉండేలా చేసేందుకు ఇలాంటి స్కీమ్‌లలో పెట్టుబడి పరిమితిని రూ.50 లక్షలకు పెంచింది. ప్రస్తుతం గరిష్ఠ పరిమితి రూ.25 లక్షలుంది. అలాగే పోర్ట్‌ఫోలియో మేనేజర్ల నెట్‌వర్త్‌ను రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్లకు పెంచారు. ప్రస్తుతం ఆ సర్వీసులు అందిస్తున్న సంస్థలు కూడా 36 నెలల్లోగా ఈ నెట్‌వర్త్ సాధించాల్సి ఉంటుందని త్యాగి చెప్పారు.

హైదరాబాద్‌లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కంపెనీలు తమ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసేందుకు వీలుగా టీసీఎస్ సరికొత్త సొల్యూషన్లను అందించనుంది. ఇందుకోసం హైదరాబాద్‌లో ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇటువంటి ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ఇదే తొలి సారి. వైర్‌లెస్ టెక్నాలజీలో అగ్రగామి కంపెనీ అయిన క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సహాయ సహకారాలు, మద్దతుతో ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించినట్లు టీసీఎస్ వెల్లడించింది. కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), 5జీ టెక్నాలజీలను ఉమ్మడిగా వినియోగించి డొమైన్ స్పెసిఫిక్ సొల్యూషన్లను ఇక్కడ అభివృద్ధి చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ పరిశ్రమల్లోని ఖాతాదారు కంపెనీలు తమ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసుకోవడానికి ఇవి వీలు కల్పిస్తాయి. 5జీ, అధిక సామర్థ్యం కలిగిన కంప్యూటింగ్ వ్యవస్థలు ప్రతి పరిశ్రమను మార్చి వేస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీస్‌లో టీసీఎస్‌కు, 5జీ, ఏఐ తదతరాల్లో క్వాల్‌కామ్‌కు ఉన్న అనుభవం, పట్టును ఇన్నోవేషన్ హబ్ వినియోగించుకుంటుందని టీసీఎస్ ప్రాంతీయ అధిపతి, టెక్నాలజీ బిజినెస్ గ్లోబల్ అధిపతి వి.రాజన్న తెలిపారు.

అన్వయా కిన్ కేర్, స్టాన్‌ప్లస్ భాగస్వామ్యం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అంబులెన్స్ సేవలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడానికి స్టాన్‌ప్లస్ మెడికల్‌తో అన్వయా కిన్ కేర్ చేతులు కలిపింది. హైదరాబాద్‌కు చెందిన టెక్నాలజీ స్టార్టప్ అన్వయా కృత్రిమ మేధ, ఐఓటీ ఆధారిత సొల్యూషన్ల ద్వారా వృద్ధులకు సేవలందిస్తోంది. ఇప్పటికే స్టాన్‌ప్లస్ సేవలు పొందుతున్నామని.. తాజా భాగస్వామ్యం ద్వారా అంబులెన్స్‌లకు సంబంధించిన జీపీఎస్ ట్రాకింగ్, రియల్ టైమ్ మెడికల్ ఎమర్జెన్సీ అప్‌డేట్‌లను అందించనున్నామని అన్వయా కిన్ కేర్ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. సేవల విస్తరణకు హెల్త్‌కేర్ సంస్థలు, బీమా కంపెనీలతో చేతులు కలిపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

20న ఫారం గేటు అమ్మకం ధరలు

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.85		నెక్ (100 గుడ్లు) 21వ తేదీకి..	
హైదరాబాద్	424	విశాఖపట్నం	440
బెంగళూరు	446	వరంగల్	427
విజయవాడ	441	చెన్నై	458
గోదావరి	441	చిత్తూరు	451
నమక్కల్	418	ముంబై	479

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ.		వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్	
హైదరాబాద్	102	విజయవాడ	100
వరంగల్	102	గుంటూరు	100
మహబూబ్‌నగర్	102	ఒంగోలు	102
కరీంనగర్	102	చిత్తూరు	102
కర్నూలు	102	నెల్లూరు	102
విశాఖపట్నం	88	అనంతపురం	102
గోదావరి	96		

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	38,430	---	39,570	39,000	38,250
క్రితం ముగింపు	38,210	---	39,400	39,000	38,100
22 క్యారెట్లు	36,610	---	36,400	36,120	36,640
క్రితం ముగింపు	36,380	---	36,240	36,120	36,490
వెండి (కిలో)	44,800	---	46,100	46,200	48,600
క్రితం ముగింపు	44,700	---	46,100	46,200	48,300

నిరోధ స్థాయిల్లో పరీక్ష

నిఫ్టీ ప్రారంభంలోనే అప్‌ట్రెండ్ సాధించి 12030 వరకు వెళ్లింది. కాని ఆ స్థాయిలో రియాక్షన్, ఇంట్రాడే కరెక్షన్‌లో పడి చివరికి డే గరిష్ఠ, కనిష్ఠ స్థాయిల నడుమన ముగిసింది. గరిష్ఠ స్థాయిల్లో అనిశ్చితికి ఇది దర్పణం పడుతోంది. మొత్తం మీద కీలక నిరోధం 12000 సమీపంలో ముగిసి ఈ నెల 8న ఏర్పడిన టాప్ 12030కి చేరువవుతోంది. కీలక స్వల్పకాలిక నిరోధ స్థాయిల్లో నిలదొక్కుకోవడం తప్పనిసరి.

గురువారం స్థాయిలివే...

టెక్నో స్ట్రైక్

నిరోధం : 12030

మద్దతు : 11960

- 12030 కన్నా పైన నిలదొక్కుకుంటే మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమిస్తుంది. ప్రధాన నిరోధం 12100. ఈ ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి పైన నిలదొక్కుకుంటే మరింతగా పురోగమించగలుగుతుంది.
- ఇంట్రాడే మద్దతు స్థాయి 11960 కన్నా దిగజారితే మైనర్ బలహీనత ప్రదర్శిస్తుంది. ప్రధాన మద్దతు స్థాయిలు 11860, 11800. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్ ముప్పు ఏర్పడుతుంది.

■ వి.సుందర్ రాజా

ఉదయం సెషన్ మెరుగు

తిథి : కార్తీక బహుళ నవమి; నక్షత్రం : పుబ్బ

అప్రమత్తం : మృగశిర, చిత్త, ధనిష్ఠ నక్షత్ర జాతకులు, కన్య, మకర రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 11999.10 (+59.00)

ట్రెండ్ మార్పు వేళలు : 12.52

ధోరణి : నిఫ్టీ ఫ్యూచర్స్ నిలకడ/మెరుగ్గా ప్రారంభమై 1.30 వరకు అదే ధోరణిలో ట్రేడ్ కావచ్చు. ఆ తర్వాత 3 గంటల వరకు నిలకడగా ఉండి తదుపరి చివరి వరకు మరోసారి మెరుగ్గా ట్రేడ్ కావచ్చు.

టెక్నో స్ట్రైక్

ట్రేడింగ్ వ్యూహం : నిఫ్టీ ఫ్యూచర్స్ 9.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

నిరోధం : 12040, 12075

మద్దతు స్థాయిలు : 11960, 11925

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్ల శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

సర్కారీ సంగతులు

డిసెంబరు 9 నుంచి అసెంబ్లీ

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 9వ తేదీ నుంచి శాసనసభ శీతాకాల సమావేశాలు నిర్వహించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. అసెంబ్లీ ప్రాంగణంలోని వైసీపీఎల్పీ కార్యాలయంలో చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, విప్‌లు మల్లాది విష్ణు, జోగి రమేశ్, ఉదయభాను, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో శాసనసభ సమావేశాల ప్రస్తావన వచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంతోసహా.. ప్రతిపక్ష టీడీపీ చేసే విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం నేతలు స్పీకర్ తమ్మినేని సీతారాంను కలిశారు. కాగా, రాష్ట్రంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు చేసిన ఖర్చులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది టీఏ చెల్లింపులకు రూ.188 కోట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.

27న కేబినెట్ భేటీ

రాష్ట్ర కేబినెట్ ఈ నెల 27వ తేదీన జరగనున్నది. నెలకు రెండుసార్లు మీటింగ్ నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ మేరకు అక్టోబరు నుంచి రెండు దఫాలుగా కేబినెట్ సమావేశాలు జరుగుతున్నాయి.

ఆన్‌లైన్‌లో అటవీశాఖ నర్సరీలు: పెద్దిరెడ్డి

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం నీడనిచ్చే ఎత్తైన మొక్కలు, తోటల పెంపకంపై అధ్యయనం చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ఉపాధి హామీ పథకం ద్వారా అటవీ, గిరిజన ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. నాటిన మొక్కలను బతికించడంలో శ్రద్ధ పెట్టడం లేదని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఆర్‌వోఎఫ్ భూముల్లో తోటల పెంపకంపై అధ్యయనానికి ఛత్తీస్‌గఢ్, తెలంగాణలకు బృందాలను పంపాలని సూచించారు. అన్ని పంచాయతీలకు పక్కా భవనాల నిర్మాణం చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

భరోసా.. పింఛను పొందిన జాలర్లకూ భృతి

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): రైతు భరోసా, వాహనమిత్ర పథకాల కింద లబ్ధి పొందిన మత్స్యకారులు కూడా 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' కింద రూ.10 వేలు పొందవచ్చని ప్రభుత్వం తెలిపింది. తొలుత రైతుభరోసా, వాహనమిత్ర పథకాల్లో లబ్ధి పొందినా, సంక్షేమ పింఛను తీసుకుంటున్నా ఈ పథకానికి అనర్హులని తెలిపారు. తాజాగా మార్గదర్శకాల్లో మార్పులు చేస్తూ బుధవారం ఉత్తర్వులిచ్చారు. కాగా, మత్స్యశాఖ అధీనంలోని చేపల చెరువులను మత్స్యకార సహకార సంఘాలకు మూడేళ్ల పాటు లీజుకు ఇస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పేదల ఇళ్లకు 'ఉపాధి' నిధులు

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 'పేదలందరికీ ఇళ్లు' పథకం కింద కేటాయించిన ఇళ్ల స్థలాలను చదును చేసేందుకు ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకోవాలని నిర్ణయించింది. రాష్ట్రంలో 25 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇప్పటికే రెవెన్యూశాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ స్థలాలన్నీ ఎత్తుపల్లాల్లో ఉన్నాయని, వాటిని నివాసయోగ్యంగా మార్చేందుకు ఎక్కువ మొత్తంలో ఖర్చవుతుందని ప్రభుత్వం గుర్తించింది. ఈ స్థలాల్లో ముళ్లపొదలను తొలగించడం, భూమిని చదును చేయడం, అంతర్గత రోడ్లను నిర్మించడం, గ్రావెల్ అప్రోచ్‌రోడ్ల నిర్మాణం వంటివి ఈ నిధులతో చేపట్టనున్నారు.

ఉపాధిహామీ పథకం డైరెక్టర్‌గా చినతాతయ్య

ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్‌గా పి.చినతాతయ్యను నియమిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. సెర్ప్ డైరెక్టర్‌గా ఉన్న చినతాతయ్య గత ప్రభుత్వంలో మెప్మా డైరెక్టర్‌గా పనిచేశారు.

డిగ్రీ ఉంటేనే జర్నలిస్టులకు అక్రిడిటేషన్

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): డిగ్రీ పూర్తి చేసిన జర్నలిస్టులే అక్రిడేషన్‌కు అర్హులని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, ఈ నిబంధన కొత్తగా ఈ వృత్తిలోకి ప్రవేశించే వారికే వర్తించనుంది. ఇప్పటికే ఈ రంగంలో ఉన్నవారు అక్రిడేషన్ పొందేందుకు అనుభవమే కొలమానమని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం 2006 నాటి అక్రిడేషన్ నిబంధనలను సవరించింది. స్టేట్ అక్రిడేషన్ పొందేందుకు సీఆర్‌డీఏ పరిధిలో నివాసం ఉండాలని తెలిపింది. అదే విధంగా నియోజకవర్గం, మండలస్థాయిలో పనిచేసే కరస్పాండెంట్లు, డెస్క్ జర్నలిస్టులు ఇంటర్ పాస్ అయి ఉండాలని తెలిపింది. పత్రికలు, మీడియా మేనేజ్‌మెంట్ల సర్క్యులేషన్, ఇతర వివరాలను తనిఖీ చేసే అధికారం కల్పించారు. అలాగే మీడియా కమిటీ సభ్యులు కూడా చైర్మన్ అనుమతితో మీడియా సంస్థ జీఎస్‌టీ వివరాలను బట్టి సర్క్యులేషన్ వివరాలను ఆకస్మిక తనిఖీల ద్వారా పరిశీలించవచ్చని పేర్కొన్నారు. దినపత్రిక కనీసం 2 వేల కాపీల సర్క్యులేషన్ కలిగి ఉంటేనే ఆ సంస్థ పాత్రికేయులు అక్రిడేషన్ పొందేందుకు అర్హులని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

డిసెంబరు 5 వరకు పది పరీక్ష ఫీజు గడువు

విద్యార్థులకు

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): 2020 మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించేందుకు డిసెంబరు 5 వరకు అవకాశం ఉందని పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబరు 12 వరకు, రూ.200 ఆలస్య రుసుంతో డిసెంబరు 23 వరకు, రూ.500ల ఆలస్య రుసుంతో జనవరి 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని సూచించారు.

డీఎడ్‌లో 92.73% ఉత్తీర్ణత

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): 2017-19 బ్యాచ్ డీఎడ్ సెకండియర్ పరీక్షల్లో 92.73 శాతం అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 4 వరకు జరిగిన పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 38,443 మంది హాజరు కాగా, వీరిలో 35,649 మంది ఉత్తీర్ణత సాధించారు. అభ్యర్థులు, కాలేజీల సమాచారం కోసం మార్కుల డమ్మీ మెమోలు www.bseap.org వెబ్‌సైట్లో ప్రదర్శించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్సీ గురుకుల కేర్‌టేకర్ల నియామకం

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఉద్యోగుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి అధికారులు ఆదర్శంగా నిలిచారని ఆ శాఖ మంత్రి పినిపె విశ్వరూప్ ప్రశంసించారు. బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో ఎస్సీ గురుకుల కేర్‌టేకర్లుగా ఎంపికైన 163 మందికి నియామకపత్రాలు అందించారు. ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ నియామకాలు పూర్తయ్యాయని తెలిపారు.

హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్‌గా శంకర్

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్‌గా డాక్టర్ కె.శంకర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఫార్మకాలజీ ప్రొఫెసర్‌గా ఉన్న ఆయన ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీగా మూడేళ్ల పాటు విధులు నిర్వహించనున్నారు.

సై..కిల్ అయిపోతున్నాయి!

రాప్తాడు, నవంబరు 20: టీడీపీ హయాంలో ఆదరణ పథకం ద్వారా లబ్ధిదారులకు అందజేసేందుకు సైకిళ్లు సిద్ధం చేశారు. స్థలం లేకపోవడంతో ఎంపీడీఓ కార్యాలయంపై భాగాన వాటిని ఉంచారు. ఈలోగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో సైకిళ్ల పంపిణీ నిలిపివేశారు. ఆరు నెలలుగా అవి ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ తుప్పు పడుతున్నాయి. వాటి విలువ రూ.10 లక్షలుంటుందని అంచనా. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు.

ఆంధ్రకు 'లులు' గుడ్‌బై!

ఇక ఇక్కడ పెట్టుబడులు పెట్టం.. మిగతా రాష్ట్రాల్లో మాత్రం కొనసాగుతాం

లులు సంస్థ డైరెక్టర్ ప్రకటన.. విశాఖలో 2,200 కోట్ల ప్రాజెక్టుకు భూ కేటాయింపు రద్దు ఫలితం

జగన్ ప్రభుత్వ తీరుతో ఆవేదనతోనే!

అమరావతి, నవంబరు 20: మరో ప్రఖ్యాత సంస్థ ఆంధ్రప్రదేశ్ నుంచి నిష్క్రమించింది. ఇక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోమని 'లులు' గ్రూపు ప్రకటించింది. విశాఖలో గత ఫిబ్రవరిలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రూ.2,200 కోట్ల వ్యయంతో హైదరాబాద్‌లోని హైటెక్స్ తరహాలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, షాపింగ్ మాల్, లగ్జరీ హోటల్, వాణిజ్య సముదాయాల నిర్మాణానికి ఈ సంస్థ శంకుస్థాపన చేసింది. అయితే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజెక్టుకు భూకేటాయింపులను రద్దుచేసింది. ఈ వ్యవహారంలో జగన్ ప్రభుత్వం తమతో వ్యవహరించిన తీరుకు 'లులు' సంస్థ మనస్తాపం చెందినట్లు తెలుస్తోంది. విశాఖలో తమకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలని జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై 'లులు' గ్రూపు ఇండియా డైరెక్టర్ అనంత రామ్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'గల్ఫ్‌లో ఉంటున్న మా సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో రూ.2,200 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. విశాఖలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, షాపింగ్ మాల్, ఫైవ్‌స్టార్ హోటల్ ప్రాజెక్టు చేపట్టాలనుకున్నాం. తద్వారా స్థానికంగా 7 వేల మంది యువతకు ఉపాధి కల్పించాలని భావించాం. విశాఖకు ప్రపంచ స్థాయి తీసుకురావాలనుకున్నాం. ఇందుకోసం పారదర్శకంగా జరిగిన టెండర్ ప్రక్రియలో పాల్గొన్నాం. చివరకు మాకు లీజు ప్రాతిపదికన ప్రభుత్వం భూమి కేటాయించింది. ప్రాజెక్టు అభివృద్ధికి ప్రాథమిక స్థాయిలోనే భారీగా ఖర్చుచేశాం. అంతర్జాతీయంగా పేరొందిన కన్సల్టెంట్లను నియమించాం. ప్రపంచ ప్రసిద్ధ ఆర్కిటెక్టులతో డిజైన్ రూపకల్పన చేశాం. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి మా ప్రాజెక్టు భూకేటాయింపులను రద్దుచేసింది. ఈ నిర్ణయానికి మేం కూడా సమ్మతిస్తున్నాం. కానీ ఇక ఆంధ్రప్రదేశ్‌లో మేం ఎలాంటి కొత్త ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేది లేదు. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళల్లో చేపట్టబోయే ప్రాజెక్టులను మాత్రం కొనసాగిస్తాం' అని ఆయన స్పష్టం చేశారు.

'పవర్' ఫైట్!

రాష్ట్రంపై అంతర్జాతీయ సంస్థల ఆగ్రహం

- ప్రమాదంలో 40వేల కోట్ల పెట్టుబడులు
- అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు లాగుతాం
- విదేశాంగ శాఖకు ఐదు దేశాల స్పష్టీకరణ
- పీపీఏల పునఃసమీక్షపై అభ్యంతరం
- చెల్లింపులను నిలిపివేసిన సర్కారు

(న్యూఢిల్లీ - ఆంధ్రజ్యోతి)

సౌర, పవన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల (పీపీఏ)పై పునఃసమీక్ష వ్యవహారం చినికి చినికి గాలివానగా మారుతోంది. ఈ విషయంలో పలు అంతర్జాతీయ సంస్థలు కేంద్రానికి, రాష్ట్రానికి లేఖలు రాసి తమ అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా... ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు లాగుతామని విదేశాంగ శాఖ ద్వారా హెచ్చరించినట్లు ఒక ఆంగ్ల పత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీని ప్రకారం... జపాన్, అబుదాబీ, కెనడా, అమెరికా, సింగపూర్ కంపెనీలు తమ సావరిన్, పెన్షన్ ఫండ్ నిధులను రాష్ట్రంలోని సంప్రదాయేతర విద్యుదుత్పత్తి సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టాయి. ప్రపంచబ్యాంకుకు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ), బ్రూక్‌ఫీల్డ్, గోల్డ్‌మ్యాన్ సాచ్స్‌తో పాటు యూపీఏ (అబుదాబీ) ప్రభుత్వ సంస్థ అయిన అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, కెనడియన్ పెన్షన్ ఫండ్, ఏషియన్ డెవలప్‌మెంట్ ఫండ్ సంస్థలు రాష్ట్రంలోని విద్యుత్తు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాయి. కొన్ని కంపెనీలు నేరుగా ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టాయి. జగన్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 7వేల మెగావాట్ల సౌర, పవన విద్యుదుత్పత్తి ప్రాజెక్టుల పరిస్థితి అయోమయంలో పడింది. 40వేల కోట్ల పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయి. దీనిపై ఆయా దేశాల రాయబారులు ఇదివరకే కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్కే సింగ్‌కు లేఖలు రాశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి సూచనలు చేసింది. పీపీఏలపై పునఃసమీక్షలు సరికాదని స్పష్టం చేసింది. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గుతున్న సంకేతాలు కనిపించంలేదు. కొన్నాళ్లు విద్యుత్తు కొనుగోళ్లు ఆపివేసిన సర్కారు... ఆ తర్వాత కొంటున్నప్పటికీ, చెల్లింపులు మాత్రం చేయడంలేదు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు నేరుగా విదేశాంగ శాఖకే లేఖలు రాసినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు వెళ్లాలనుకుంటున్న విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖకు విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా తెలియజేశాయి. వాణిజ్య ఒప్పందాలపై తలెత్తే వివాదాలను 'ఆర్బిట్రేషన్' ద్వారా పరిష్కరించుకోవడం సహజం. సాధారణ కోర్టుల్లోలాగా కాకుండా... మధ్యవర్తిత్వం ద్వారా విషయం తేల్చుకుంటారు. అయితే పీపీఏల్లో అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి సంబంధించిన నిబంధనలు లేవని.. రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యురాలిని చేయడానికి తగిన నిబంధనలు ఉన్నాయో లేదో పరిశీలించాల్సి ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

'పెట్రో కెమికల్' పెట్టుబడుల కోసం ఉన్నత స్థాయి కమిటీ

- నియమించిన కేంద్రప్రభుత్వం
- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రజత్ భార్గవ నేతృత్వం

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెట్రోలియం, కెమికల్స్-పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (పీసీపీఐఆర్)కు మరిన్ని పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు కేంద్రం ఓ ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ భార్గవ దీనికి నేతృత్వం వహిస్తారు. తమిళనాడు, ఒడిశా, గుజరాత్ ముఖ్య కార్యదర్శులతో, ఇండస్ట్రీ సంఘాలు తదితరులను సంప్రదించి 15 రోజుల్లో కమిటీ తన నివేదికను సమర్పించాలని కేంద్రం ఆదేశించింది. పీసీపీఐఆర్ విధానాన్ని కేంద్రం 2007లో తెచ్చింది. దీనికింద గుజరాత్‌లోని దహేజ్, ఆంధ్రలో విశాఖ-కాకినాడ, ఒడిశాలో పారాదీప్, తమిళనాట కడలూర్-నాగపట్టినం.. నాలుగు రీజియన్లను గుర్తించింది. దహేజ్ తప్ప ఏదీ ఇంతవరకు ముందుకు నడవలేదు. దీనిపై కేంద్ర కెమికల్స్, పెట్రోకెమికల్స్ శాఖ కార్యదర్శి పి.రాఘవేంద్రరావు ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఆ సందర్భంగా కమిటీని వేయాలని నిర్ణయించారు. నిజానికి కాకినాడ-విశాఖ పీసీపీఐఆర్ దేశంలోనే అతి పెద్దది. రాష్ట్ర విభజన హామీల్లో ఒకటైన పెట్రోకెమికల్స్ కాంప్లెక్స్‌ను కాకినాడలో ఇక్కడే స్థాపించాలని కేంద్రం నిర్ణయించింది. హల్దియా పెట్రోకెమికల్స్ కూడా కాకినాడ సమీపంలో రిఫైనరీ ఏర్పాటుకు సుముఖంగా ఉంది.

బెజవాడలో ఏవియేషన్ సమ్మిట్.. లేనట్టే!

కేంద్రం స్పందించకపోవడమే కారణం

విజయవాడ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏవియేషన్ సమ్మిట్(విమానయాన సదస్సు)పై నీలినీడలు కమ్ముకున్నాయి! అక్టోబరులో నిర్వహించాల్సిన ఈ సదస్సు వాయిదా పడుతూ వస్తోంది. ఏపీ వేదికగా జాతీయ స్థాయిలో ఏవియేషన్ సమ్మిట్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర విమాన యాన శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదన వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా ఇప్పటి వరకు రాలేదు. విమానాశ్రయ వర్గాలు సైతం నోరు మెదపడం లేదు. దీంతో ఈ సదస్సు ఉంటుందా? ఉండదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ విమానాశ్రయానికి అంతర్జాతీయ కళ తీసుకురావటానికి ఆంధ్రా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఏఏఐల నేతృత్వంలో ఏవియేషన్ సమ్మిట్‌కు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామ్యానికి సిద్ధపడింది. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అక్టోబరులో నిర్వహించటానికి ప్రణాళికలు రూపొందించినా.. అనుకోకుండా వాయిదా పడింది.

పెట్టుబడిదారులు పరార్

జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేశ్

విజయవాడ(పాయకాపురం), నవంబరు 20: రాష్ట్రంలో అభివృద్ధి జాడే కనబడటంలేదని, ముఖ్యమంత్రి ప్రవర్తనతో పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు ఒక్కరొక్కరుగా రాష్ట్రం నుంచి వెళ్లిపోయి ఇతర రాష్ట్రాల్లో పెట్టుబడి పెడుతున్నారని జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేశ్ అన్నారు. నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర్రం జోక్యం చేసుకుని పరిస్థితులను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని కాలగర్భంలో కలిపివేసే కుట్ర చేస్తున్నారని, దీనిపై ప్రజా వ్యతిరేకత తప్పదన్నారు. తెలుగు తల్లి ముద్దుబిడ్డలకు వారికి నచ్చిన మాధ్యమంలో చదువుకునే అవకాశం కల్పించాలని పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

పెన్షన్.. టెన్షన్

- విలీనమైతే పింఛన్ ఉండదంటున్న కమిటీ
- జీతం.. అలవెన్సులూ భారీగా తగ్గుతాయి!
- ఆర్టీసీ అధికారులకు సంకటం
- కార్మికుల్లోనూ పింఛన్ ఆందోళన
- ఆ మాత్రానికి విలీనం ఎందుకని నిలదీతలు

అమరావతి/విజయవాడ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పట్టుబట్టిన వాళ్లు ఇప్పుడు సందిగ్ధంలో పడ్డారు. అధికారులు, సిబ్బంది, కార్మికులు కార్పొరేషన్‌లో పనిచేసే దాదాపు అందరూ ప్రభుత్వంలో విలీనం అయితే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశపడ్డారు. అయితే రోజుకో విషయం బయటికి వస్తుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. అధికారులకు జీతాలు బాగా తగ్గడంతోపాటు, మొత్తం సిబ్బందికి పెన్షన్ ఉండదని చెబుతుండటమే ప్రధాన కారణాలు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఆర్టీసీకి 52వేల మంది సిబ్బంది ఉన్నారు. ఆర్టీసీ మాజీ ఎండీ ఆంజనేయరెడ్డి నేతృత్వంలోని కమిటీ సెప్టెంబరులో ఇచ్చిన నివేదికలో ఆర్టీసీని విలీనం చేయడం సాధ్యం కాదనడంతో సిబ్బంది వరకూ విలీనం చేయాలని సీఎం జగన్ సూచించారు. ఆ మేరకు రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. డిసెంబరులోపే మొత్తం ప్రక్రియ పూర్తి చేసి ప్రజా రవాణాశాఖ(పీటీడీ)లోకి 52వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. విధివిధానాలు రూపొందించి సిబ్బందిని విలీనం చేయాలని నిర్ణయించుకున్నారు. విధివిధానాల రూపకల్పనలో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జీతాలు చాలా తగ్గించాలని కమిటీలోని కొందరు సభ్యులు సూచించినట్లు తెలిసింది. ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నా ఆర్టీసీ ఈడీలకు ఎక్కువ జీతాలున్నాయని, జిల్లా కలెక్టర్ల కన్నా రీజియన్ మేనేజర్లకు వేతనాలు అధికమని తేలింది. వచ్చే జనవరి నుంచి ఆర్టీసీ సిబ్బంది మొత్తం పీటీడీలోకి అంటే ప్రభుత్వంలో విలీనం అవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆర్టీసీ ఈడీ, ఆర్ఎం, డీఎంలకు ఇచ్చే హోదాలకు అనుగుణంగా జీతాలు నిర్ణయించాలని కమిటీ సూచించినట్లు ఆర్టీసీవర్గాల్లో చర్చ జరుగుతోంది. అలవెన్సులు కూడా బాగా ఎక్కువగా ఉన్నాయని, వాటినీ తగ్గించాలని చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసే పెన్షన్ ఆర్టీసీ నుంచి విలీనం అయ్యే వాళ్లకు వర్తించదని, జీపీఎఫ్ ఇస్తే ఆర్థిక భారం ప్రభుత్వంపై ఎక్కువగా పడుతుందని, అవసరమైతే సీపీఎఫ్‌కే అవకాశం ఇద్దాం తప్ప జీపీఎఫ్ వద్దే వద్దని కమిటీ సభ్యులు పేర్కొనట్లు తెలుస్తోంది.

యూనియన్ల మరికొన్ని డిమాండ్లు ఇవీ..

ప్రజా రవాణా సంస్థ ఆవిర్భవించబోతున్న తరుణంలో.. ఆర్టీసీ కార్మిక సంఘాలు పీటీడీ విలీన కమిటీకి తమ తరపున ప్రతిపాదనలను సమర్పించాయి. అవేంటో క్లుప్తంగా..

- నిజాం రైల్వేలో ఉన్న రోడ్డు రవాణా రంగాన్ని, టీటీడీ రవాణా రంగాలను ఆర్టీసీలో విలీనం చేస్తున్నపుడు అప్పటి ఆ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు అమలు చేస్తున్న సౌకర్యాలను ఎలా కొనసాగించారో .. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న అన్ని సౌకర్యాలను పీటీడీలో కూడా కొనసాగించాలి.
- ఎన్జీవోలకు 27 శాతం ఐఆర్ ప్రకటించినందున మాకూ ఐఆర్ పెంచి సమానంగా వేతనాలివ్వాలి.
- ఆర్టీసీలోని అన్ని విభాగాల్లో 2011 నాటి నియమావళి ప్రకారం ఏడీసీ/కంట్రోలర్ పోస్టులతో పాటు ఏడీ, పీడీ, ఎస్పీడీ, ఎంఈడీ, సీఈడీ, ఓపీడీ విభాగాల్లో అన్ని పదోన్నతులూ ఇవ్వాలి.
- పాలక మండలిలో కార్మికుల ప్రతినిధికి చోటివ్వాలి.
- చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల పిల్లలకు విద్యార్హతలను బట్టి ఏటా కారుణ్య నియామకాల కోటాలో ఉద్యోగాలివ్వాలి.

కార్మికుల్లోనూ గందరగోళమే...

పెన్షన్ ఉండబోదన్న వార్తలు కార్మికులనూ తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయి. అదే లేకపోతే తమకు విలీనం వల్ల కలిగే లాభం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. 30 ఏళ్లపాటు రాత్రింబవళ్లు కష్టపడి జీవిత చరమాంకంలో కనీస పెన్షన్ భద్రత లేకుంటే ఎలా అంటున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆర్టీసీ సిబ్బంది ఇప్పటికే ప్రభుత్వంలో విలీనం అయ్యారు. రవాణా సంస్థలను అక్కడి ప్రభుత్వాలే నిర్వహిస్తూ ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లిస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సైతం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయితే అహ్మదాబాద్, ముంబై, పుణె, ధానే, షోలాపూర్ తదితర చోట్ల స్థానిక మున్సిపల్ కార్పొరేషన్లు నిర్వహిస్తున్నందున అక్కడ పెన్షన్ చెల్లించడంలేదు. దీన్నే కమిటీ అధికారులు ప్రస్తావిస్తున్నారు. అన్యాయం జరిగితే నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళ్లి పెన్షన్ సాధించుకుంటామని 8 సంఘాల జేఏసీ కన్వీనర్ దామోదర్ రావు(ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదంలో శ్రీశైలం డ్యాం



- అధ్వానంగా నిర్వహణ
- విపత్తు వస్తే సగం ఏపీ కొట్టుకుపోతుంది
- యురేనియం మైనింగ్‌తో నదిపై తీవ్ర ప్రభావం: రాజేంద్రసింగ్

హైదరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం డ్యామ్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ హెచ్చరించారు. డ్యాంకు వెంటనే మరమ్మత్తులు చేయకపోతే పెనుప్రమాదం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. 'గంగాజల్ సాక్షరత్' యాత్రలో భాగంగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ఆయన బుధవారం హైదరాబాద్‌కు వచ్చారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను కలిశారు. నదుల ప్రక్షాళన, పరిరక్షణ తోపాటు మాతృభాషపైనా వారి మధ్య చర్చ జరిగింది. తాను మంగళవారం శ్రీశైలం డ్యామ్‌ను సందర్శించానని రాజేం

టెండరింగ్.. ఆ వెంటనే 'రివర్స్'

- అవే ప్రమాణాలతో నిర్వహించాలి
- టిడ్కోకు సీఎం ఆదేశం.. గృహ నిర్మాణ ప్రాజెక్టులపై సమీక్ష
- పట్టణ పేదలకు భవిష్యత్తులో ఇళ్ల స్థలాలే

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గతంలో నిర్దేశించిన నిర్మాణ ప్రమాణాలను యథాతథంగా ఉంచి, పట్టణ పేదల కోసం ఉద్దేశించిన గృహ ప్రాజెక్ట్‌లకు రివర్స్ టెండరింగ్ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ టిడ్కో ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఏపీ టిడ్కో ద్వారా నిర్మించదలచిన 65,969 అపార్ట్‌మెంట్లతో కూడిన గృహ సముదాయాల రివర్స్ టెండరింగ్‌పై బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. ప్రస్తుతం బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న వీటి నిర్మాణ వ్యయం ఈ ప్రక్రియ ద్వారా చెప్పు కోదగినంతగా తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని సీఎం నిర్వహించారు. ఈ నెల 22వ తేదీన తాము 14,368 అపార్ట్‌మెంట్ల టెండరింగ్‌కు వెళ్లనున్నట్లు ఏపీ టిడ్కో అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ఆ మరుసటి రోజే రివర్స్ టెండరింగ్ నిర్వహించాలన్నారు. మిగిలిన ఇళ్లకు కూడా త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు అధికారులు చెప్పగా, మొదట్లో ఖరారు చేసిన నిర్మాణ ప్రమాణాలను ఏ మాత్రం సడలించకుండా రివర్స్ టెండరింగ్ ప్రక్రియ జరపాలని ఆదేశించారు. ప్రధాన టెండర్లు తెరిచిన మరుసటి రోజే రివర్స్ టెండర్లు నిర్వహించాలని, ప్రధాన టెండర్‌కు, రివర్స్ టెండర్‌కు మధ్య ఎక్కువ సమయం ఉండకూడదని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకంగా, అవినీతిరహితంగా నిర్వహించడం ద్వారా ప్రజాధనాన్ని ఆదా చేసేందుకే రివర్స్ టెండరింగ్ అమలు చేస్తున్నట్లు సీఎం చెప్పారు. పట్టణ పేదలకు భవిష్యత్తులో అపార్ట్‌మెంట్లకు బదులు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు. దీని వల్ల అపార్ట్‌మెంట్లలో నిర్వహణాపరంగా ఉత్పన్నమయ్యే సమస్యలు తప్పి, వారికి మేలు కలుగుతుందన్నారు.

తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో టిడ్కో ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమీక్ష

కార్మికుడి అంత్యక్రియలకు రూ. 5 వేలు

ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే అంత్యక్రియల కోసం వెనువెంటనే రూ.5000 సాయం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంతరెడ్డి, విప్‌లు మల్లాది విష్ణు, సామినేని ఉదయభాను, జోగి రమేశ్, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు సీఎం జగన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే.. అంత్యక్రియల నిమిత్తం అతని కుటుంబానికి చంద్రన్న బీమా కింద జీవిత బీమా సంస్థ నుంచి రూ.5000 ఇచ్చేవారని అన్నారు. కానీ, రెండు నెలలుగా బీమా సంస్థ ఈ మొత్తాన్ని చెల్లించడం లేదని.. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి ఆ డబ్బులు ఇవ్వడం లేదని విప్‌ల బృందం సీఎం జగన్‌కు వివరించింది. ఇలాంటి విషయాలను మానవతా దృక్పథంతో తీసుకుని, బీమా సంస్థతో సంబంధం లేకుండా.. అంత్యక్రియల ఖర్చు కింద ముందుగా ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

మూడు కాన్సెప్ట్ సిటీలు

- విశాఖ, తిరుపతి, అనంతపురం ప్రాంతాల్లో ఏర్పాటు

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే దానికి బలమైన సమాచార సాంకేతిక వ్యవస్థను అందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విశాఖపట్నం, తిరుపతితోపాటు బెంగళూరుకు సమీపంలో ఉన్న అనంతపురం ప్రాంతాల్లో కాన్సెప్ట్ సిటీల ఏర్పాటుపై ఆలోచన చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఐటీ శాఖపై సీఎం జగన్ బుధవారమిక్కడ సమీక్ష నిర్వహించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రేషన్‌కార్డు, ఫించనుకార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కార్డు లన్నీ గ్రామ, వార్డు సచివాలయాలే జారీచేస్తాయని చెప్పారు. ఈ కార్డులను అక్కడే ప్రింట్ చేసి లబ్ధిదారులకు అందించాలంటే పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థ ఉండాలన్నారు. విశాఖ, తిరుపతి, అనంతపురం ప్రాంతాల్లో కాన్సెప్ట్ సిటీల ఏర్పాటుపై ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఒక్కో సిటీ 10 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఒక్కో నగరం ఒక్కో రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా ఉండాలని చెప్పారు. గత ప్రభుత్వం ఇవ్వాల్సిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు రూ.4వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని సీఎం తెలిపారు. ఇన్ని బకాయిలు పెండింగ్‌లో పెట్టి పరిశ్రమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని చంద్రబాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులు మంజూరు చేయడంతోపాటు.. పారదర్శక విధానాలను, అవినీతి రహిత సింగిల్ విండో పద్ధతిని అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.

బకాయిల చెల్లింపులకు కేంద్రాన్ని రుణం కోరాం

- పీపీఏలను రద్దుచేయలేదు
- ఆ కంపెనీల నుంచే కొంటున్నాం
- విద్యుత్‌పై మాట్లాడే అర్హత బాబుకు లేదు: మంత్రి బాలినేని

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు.. పీపీఏలు చేసుకున్న సంస్థలకు చెల్లింపులు జరుపుతున్నామని విద్యుత్ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. విద్యుదుత్పత్తి సంస్థలకు బకాయి పడ్డ మొత్తాలను చెల్లించేందుకు తక్కువ వడ్డీకి రుణమివ్వాలని కేంద్రాన్ని అభ్యర్థించినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పవన, సౌర విద్యుదుత్పత్తి సంస్థలకు గత 16-17 నెలలుగా రూ.18 వేల కోట్లు బకాయిపడినట్లు అంగీకరించారు. ఇంత పెద్ద మొత్తాన్ని చెల్లించేందుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని వివరించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు ఇంధన కంపెనీలు వెళ్లబోతున్నాయని మీడియాలో వచ్చిన కథనాల్లో వాస్తవం లేదన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ముప్పేనని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 'రాష్ట్ర డిస్కంలు ఇప్పటి వరకూ ఏ ఒక్క ఉత్పత్తి సంస్థతోనూ పీపీఏ రద్దు చేసుకోలేదు. ఆయా సంస్థల నుంచి విద్యుత్ కొనుగోళ్లు నిలిపివేయలేదు. తాను ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఈ పాపాలు జగన్ సర్కారువేనంటూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు గురివింద మాటలు చెబుతున్నారు. విద్యుత్ రంగం గురించి మాట్లాడే అర్హతను ఆయన కోల్పోయారు' అని పేర్కొన్నారు.

జనవరి నుంచి బియ్యం కార్డులు

- క్షేత్ర స్థాయి పరిశీలన ప్రారంభం
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు అనర్హత
- పారిశుద్ధ్య కార్మికులకు మినహాయింపు

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల స్థానంలో కొత్త బియ్యం కార్డులు రానున్నాయి. లబ్ధిదారుల గుర్తింపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించే ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఈ క్షేత్రస్థాయి పరిశీలనను డిసెంబరు నెలాఖరులోపు పూర్తిచేసి జనవరి 1నుంచి నూతన బియ్యం కార్డుల విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 90శాతానికి పైగా కుటుంబాలు రేషన్ కార్డుల పరిధిలోకి వస్తున్నాయి. అయితే ఈ కార్డు ఉన్నప్పటికీ ప్రతినెలా సుమారు 20లక్షల మంది వరకూ రేషన్ సరుకులు తీసుకోవడం లేదు. దీంతో వాస్తవ లబ్ధిదారులను గుర్తించాలని నిర్ణయించిన ప్రభుత్వం ప్రతి పథకానికీ వేర్వేరుగా కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. కొత్త కార్డుల జారీకి ప్రస్తుతం ఉన్న నిబంధనలను కొంతమేర సవరించింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.10వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.12వేల లోపు ఆదాయం ఉండాలని, మాగాణి మూడెకరాలు, మెట్ట పదెకరాలు, రెండూ కలిసి పదెకరాల వరకూ భూమి ఉన్నవారు కూడా బియ్యం కార్డులకు అర్హులని తెలిపింది. నెలవారీ విద్యుత్ వినియోగం 300 వందల యూనిట్లు దాటకూడదని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు బియ్యం కార్డులకు అనర్హులని స్పష్టం చేసింది. అయితే పారిశుధ్య కార్మికులకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండరాదనే నిబంధన విధిస్తూ ట్యాక్సీలు, ట్రాక్టర్లు, ఆటోలకు మాత్రం మినహాయింపు ఉంటుంది.

ప్రత్యేక సర్వే

లబ్ధిదారుల ఎంపిక కోసం పౌరసరఫరాల శాఖ ప్రత్యేక సర్వే చేపట్టింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి వలంటీర్లు ఆ కుటుంబ ఆర్థిక స్థితి, పైన పేర్కొన్న అర్హత ప్రామాణికాలకు అనుగుణంగా ఉన్నారా అనే అంశాలను పరిశీలిస్తారు. ఈ నెల 20 నుంచి డిసెంబరు 20 వరకూ ఈ ప్రక్రియ నిర్వహిస్తారు. లబ్ధిదారులకు సొంత కారు, 300 యూనిట్ల ఎక్కువ విద్యుత్ వినియోగం, పదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నట్లు గుర్తిస్తే, సంబంధిత శాఖ అధికారులతో విచారణ జరిపిస్తారు. వీటిని ఆ కుటుంబాలు అంగీకరిస్తే ఎలాంటి విచారణ లేకుండా వారిని అనర్హులుగా ప్రకటిస్తారు. నూతన విధానంలో కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గొచ్చని పౌరసరఫరాల శాఖ అంచనాలు వేస్తోంది. చాలామందికి రేషన్ అవసరం లేకపోయినప్పటికీ, ఇతర పథకాల్లో లబ్ధికోసం రేషన్ కార్డులను కొనసాగించుకుంటున్నారని, బియ్యం కార్డు కేవలం సరుకులకు పరిమితమైతే, క్రమంగా దాన్ని వదిలేసుకుంటారని భావిస్తున్నారు.

ఇది రద్దుల శకం!

- ఆరు నెలలుగా జరుగుతోంది ఇదే
- ఏం జరిగిందని రాజధానిపై విచారణ?
- తెలుగులో చదివితే ఉద్యోగాలు రావా?
- ప్రతిపక్ష హోదా మీరిస్తేనే వచ్చిందా?
- తణుకులో జగన్‌పై చంద్రబాబు ధ్వజం

చంద్రబాబుకు ఎద్దుల బండి బొమ్మను అందజేస్తున్న నేతలు

ఏలూరు నవంబరు 20(ఆంధ్రజ్యోతి): 'ఇది వైఎస్ఆర్ నవశకం కాదు. రద్దుల శకం. ఇంటింటికీ వలంటీర్లు వస్తారు.. అవీ ఇవీ చూస్తారు. ఆఖరికి అన్నిటినీ రద్దు చేసి పోతారు' అని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక గత ఆరు నెలలుగా జరిగిందంటూ ఏమీ లేదని, అంతా రద్దులతోనే సరిపోయిందని ధ్వజమెత్తారు. పశ్చిమ గోదావరి జిల్లాలో మూడ్రోజుల పర్యటన ముగిశాక తణుకులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం, ఇసుక అక్రమాలకు సంబంధించి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ఇసుక వారోత్సవాలు ఏమిటి.. సిగ్గులేదా. ఇక్కడి ఇసుక ఇతర రాష్ట్రాల్లో యథేచ్ఛగా దొరుకుతోంది. ఇక్కడ మాత్రం దొరకడం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇసుక అక్రమ అమ్మకాల్లో వాటాలు పెట్టుకున్నారు. నిర్మాణ రంగం ఇప్పటికే దెబ్బతిని వేలాదిమంది కార్మికులు రోడ్డున పడితే.. వీళ్లేమో విలాసాల్లో మునిగితేలుతున్నారు' అని మండిపడ్డారు. ఇసుక ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా ఏమన్నారంటే..

2 లక్షల కోట్ల ఆదాయం వచ్చేది

'రాజధాని అమరావతి నిర్మాణం కొనసాగించి ఉంటే ఇప్పటికి రూ.లక్ష కోట్ల నుంచి రెండు లక్షల కోట్ల వరకు ఆదాయం వచ్చేది. దుర్మార్గంగా పాలన చేస్తే పెట్టుబడులు ఎలా వస్తాయి? సింగపూర్ కన్సార్షియం పెట్టుబడులు పెట్టడానికి ముందుకురావడం చాలా కష్టం. వచ్చినదానిని పంపేయడం చాలా మూర్ఖత్వం. అవినీతి పేరుతో పీపీఏలన్నీ రద్దు చేశారు. కోర్టు మొట్టికాయలు వేయడంతో వెనక్కితగ్గారు. ప్రపంచంలో రాష్ట్రానికి చెడ్డపేరు వచ్చింది. అమరావతి నిర్మాణంపై విజిలెన్స్ విచారణ వేస్తామన్నారు. ఏమి అవినీతి జరిగిందని విచారణ? పంచాయతీ భవనాలకు మీ పార్టీ రంగులు ఎలా వేస్తారు? మీ ఇళ్లకు వేసుకోండి. మీ ముఖాలకు కూడా వేసుకోండి.

కేసు వేస్తే ఆధారం ముఖ్యం

'ఎవరో ఒకరు కేసు వేస్తుంటారు. కానీ దానిలో ఆధారాలు ముఖ్యం. ప్రతిచోటా కుట్రలు, కుతంత్రాలు ఉంటాయి. నా జీవితం తెరిచిన పుస్తకం. ఏటా ఆస్తులు ప్రకటిస్తున్నాను. నలభై ఏళ్లుగా వాస్తవాలే చెబుతున్నాను. నేనెందుకు భయపడాలి? వైఎస్ఆర్ హయాంలోనే 27 కేసులు వేశారు. ఏమైంది..? ప్రజాజీవితంలో నిబద్ధత ఉండాలి. దేవాలయాల్లో అన్యమత ప్రచారం ఎందుకు జరుగుతోంది? తప్పు జరిగినప్పుడు సరిదిద్దితే ఇలాంటి పరిస్థితి రానేరాదు. సంప్రదాయాలను కాలరాసే పనులను ఏ ఒక్కరూ చేయకూడదు.'

పోలవరం ప్రశ్నార్థకం..

'పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో అర్థం కాని పరిస్థితి. మా హయాంలో 71 శాతం పనులు పూర్తి చేశాం. మిగతా 29 శాతం పూర్తి చేయడానికి రివర్స్ టెండరింగా? ప్రాజెక్టు లిటిగేషన్‌లో పడితే నష్టం వస్తుందని పీపీఏ హెచ్చరించినా వినలేదు. అప్పుడు పనులు చేయనన్న వ్యక్తితోనే తక్కువకు టెండరు వేయించి పనులు అప్పగించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా రాష్ట్రానికి నష్టంచేశారు. ప్రాజెక్టు భద్రతను ప్రశ్నార్థకం చేశారు. మద్యపాన నిషేధమని చెప్పి.. జే ట్యాక్స్ పేరిట బెల్ట్‌షాపుల్లో ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారు. ప్రజా ఆస్తులపై రంగులద్ది సంబరాలు చేసుకుంటారా? ఇప్పటికే జనం భయపడిపోతున్నారు. ఇంకెంత భయపెడతారు?. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా మీరు ఇస్తేనే వచ్చిందా..? ప్రజలు ఇస్తేనే వచ్చింది. ఆ హోదాను కాపాడుకోవడం నాకు తెలియదా? దేనికీ అదిరిపోం.. బెదిరిపోం..'

తెలుగును కాపాడుకుంటాం..

'తెలుగులో చదివితే ఉద్యోగాలు రావని ఎవరన్నారు..? ఇంతకుముందు చదివిన వారికి ఉద్యోగాలు ఎలా వచ్చాయి? అమెరికాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న భాష తెలుగు. తెలుగుదేశం పార్టీ పేరులోనే ఉంది తెలుగు. పవన్ కల్యాణ్ లాంటివారు తెలుగు గురించి మాట్లాడితే మీకెంతమంది భార్యలంటూ మాట్లాడుతున్నారు. మాట్లాడే పద్ధతి ఇదేనా? మా హయాంలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తే అప్పుడు వైసీపీ అనుకూల పత్రిక, చానల్ ఎందుకంత విమర్శించాయి? తెలుగు మాట్లాడితేనే తప్పంటారా? తెలుగువారు ఉన్నంతవరకు టీడీపీ ఉంటుంది. తెలుగుజాతి ఔన్నత్యాన్ని కాపాడుతుంది. తెలుగును రక్షించుకుంటుంది.'

కొడాలిపై పరువునష్టం దావా వేయండి

- టీటీడీకి బీజేపీ నేత భానుప్రకాశ్ సూచన
- కాశీ, తిరుమల యాత్రలకు డబ్బులివ్వాలని డిమాండ్

తిరుమల, నవంబరు 20: కోట్లాది హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీవారి నిలయంపై మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. నాని మాట్లాడిన భాష, వాడిన పదాలను శ్రీవారి భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. గతంలో టీటీడీపై విమర్శలు చేసిన మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై పరువునష్టం దావా వేసిన టీటీడీ అధికారులు ఇప్పుడు మంత్రి నానిపై కూడా ఇదే దావా వేయాలని సూచించారు. అయితే, ఇప్పటి వరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. బుధవారం భానుప్రకాశ్ రెడ్డి తిరుమల ఆలయం ముందు మాట్లాడుతూ, మంత్రి కొడాలి వ్యవహారంలో వ్యక్తిగత స్వార్థం కోసమో, తమ మనిషి అనో ఈ అంశాన్ని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని టీటీడీపై విమర్శలు సంధించారు. టీటీడీ అధికారులకు, బోర్డుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే కొడాలి నానిపై పరువునష్టం దావా వేయాలన్నారు. ఆలయాలకు ఒక్కరూపాయి ఇవ్వని ప్రభుత్వం పాస్టర్లకు జీతాలు, జెరూసలెం యాత్రకు డబ్బులు ఇవ్వటమేమిటని ప్రశ్నించారు. హిందువుల్లో పేదవారు లేరా?.. కాశీ, తిరుమల యాత్రకు డబ్బులు ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని నిలదీశారు.

మంత్రి కొడాలిపై చర్యలు తీసుకోండి!

- పోలీసులకు బ్రాహ్మణ సంఘటన్ ఫిర్యాదు

విజయవాడ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మంత్రి కొడాలి నానిపై రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య విజయవాడ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. కొద్దిరోజుల క్రితం టీడీపీ అధినేత చంద్రబాబును విమర్శించిన నాని, టీటీడీకి సంబంధించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, దీనివల్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జెరూసలేం సబ్సిడీ రాజ్యాంగ విరుద్ధం

- బీజేపీ ధార్మిక సెల్

విజయవాడ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): "జెరూసలేం యాత్రకు వెళ్లే క్రైస్తవులకు ప్రస్తుతం ఉన్న 40% సబ్సిడీని 60%కి పెంచడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. జెరూసలేం, మక్కా యాత్రలకు ఇస్తున్న సబ్సిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ యాత్రలకు సబ్సిడీ ఇచ్చినట్టుగానే హిందువులు పవిత్రంగా భావించే కాశీ, రామేశ్వర యాత్ర, అమరనాథ్, చార్‌ధామ్ యాత్రలకు ఈ సబ్సిడీని వర్తింప చేయండి" అని బీజేపీ హిందు ధార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు టి.కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. విజయవాడలోని ధార్మిక విభాగం కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ.. చార్‌ధామ్, మానససరోవర్, అమరనాథ్, కాశీ, రామేశ్వర యాత్రలను హిందువులు చాలా పవిత్రంగా భావిస్తారని, ఆ యాత్రలకు వెళ్లే హిందువులకు 80% రాయితీని ఇచ్చి ప్రభుత్వం మతసామరస్యాన్ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో 'దివ్యదర్శన యాత్ర' పథకాన్ని అమలు చేశారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం అమలు జరగడం లేదని విమర్శించారు. టీటీడీతోపాటు ఇతర దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమతస్తులను తొలగించాలని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు అమలుకాలేదన్నారు. దేవాలయాలకు వైసీపీ రంగులు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

విశాఖలో మత ప్రచారంపై వివాదం

- ప్రచారకులను అడ్డుకున్న గ్రామస్థులు

సీతయ్యపేటలో మత ప్రచారకులతో స్థానికుల వాగ్వాదం

బుచ్చెయ్యపేట(విశాఖ), నవంబరు 20: విశాఖ జిల్లా బుచ్చెయ్యపేట మండలం సీతయ్యపేటలో గురువారం ఓ మతానికి చెందిన ప్రచారకులను స్థానికులు అడ్డుకోవడం వివాదానికి దారితీసింది. విశాఖకు చెందిన 25 మంది మత ప్రచారకులు తురకలపూడి, కరక, సీతయ్యపేట తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. అయితే, సీతయ్యపేటలో వజ్రపు బాబూరావు, వై.సురేశ్, మరిసా చిరంజీవి తదితరులు మత ప్రచారంపై అభ్యంతరం తెలిపారు. దీంతో మత ప్రచారకులకు, స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. శాంతియుతంగా ప్రచారం నిర్వహించుకుంటుంటే అడ్డుకోవడాన్ని ప్రచారకులు ఆక్షేపించారు. అయితే, గ్రామాల్లో ప్రజలు తమకు నచ్చిన మతాన్ని ఆచరిస్తున్నారని, ప్రత్యేకంగా ప్రచారం చేసి, మత మార్పిడులకు పాల్పడవద్దని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్రచారకులు వెనుదిరిగారు.

మత మార్పిడి ప్రచారం కల్పనే: అంజాద్ బాషా

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మత మార్పిడి ప్రచారం కోసమే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా ఖండించారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి మతాన్ని అంటగట్టడం సమంజసం కాదన్నారు. అన్యమతాల వ్యాప్తి కోసం ప్రభుత్వం పని చేస్తుందనడం దారుణమన్నారు. ప్రతిపక్షాలు, మీడియా ఆంగ్ల మాధ్యమంపై దుష్ప్రచారానికి తెరలేపాయని, రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు పన్నుతున్నాయని మంత్రి ఆరోపించారు. తమ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కాగా, జెరూసలేం, హజ్ యాత్రలకు ఆర్థిక సాయం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఆక్రమణలకు గురైన వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించే చర్యలు చేపట్టామన్నారు.

డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణికి హైకోర్టు నోటీసులు

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): చెల్లుబాటు కాని కుల ధ్రువీకరణ పత్రంతో ఎస్టీ నియోజకవర్గం కురుపాం నుంచి పోటీచేసి గెలిచిన ప్రస్తుత డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై మంత్రి శ్రీవాణికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సోమ యాజులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయనగరం జిల్లా కురుపాం(ఎస్టీ) నియోజకవర్గంలో పుష్పశ్రీవాణి ఎన్నికను సవాల్ చేస్తూ ఆమె ప్రత్యర్థులుగా పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.సింహాచలం, బీజేపీ అభ్యర్థి ఎన్.జయరాజు గతంలో హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పుష్పశ్రీవాణి కొండదొరగా పేర్కొంటూ ఎస్టీ కులధ్రువీకరణ పత్రం పొందారని, కానీ అది చెల్లుబాటు కానిదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆమె ఎన్నికను రద్దు చేయాలని వారు హైకోర్టును అభ్యర్థించారు.

దోచుకోవడమే వైసీపీ లక్ష్యం

"పేరుకే పాలనీ.. దాని వెనుక వైసీపీ మాఫియా దోపిడీ, అరాచకాలుంటాయి. ఇసుకైనా.. మద్యమైనా దోచుకోవడమే వైసీపీ నేతల లక్ష్యం దీనిని సామాన్యుడు ప్రశ్నిస్తే జవాబిచ్చే ధైర్యం ఉందా? పొరుగు రాష్ట్రాలకు ఇసుక తరలిపోతోంది.. అక్రమ రవాణాను అరికట్టలేరా? అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి అక్రమంగా తరలిస్తున్న నాన్-డ్యూటీ లిక్కర్‌ను అడ్డుకోలేరా? నాటుసారా, కల్తీ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయలేరా'

-ట్విటర్‌లో చంద్రబాబు

పేదలకు వైద్యం దూరం చేసిన తొలి సీఎం మీరే!

'ఇసుక నుంచి తైలం తీసిన వైసీపీ ఘనులు పేదవారిని కూడా విడిచిపెట్టడం లేదు. ప్రభుత్వం పేదలకు అందించే వైద్య సేవని ఆదాయ వనరుగా మార్చుకోవాలని అనుకోవడం దుర్మార్గం. నిరుపేదలకు వైద్యాన్ని దూరం చేసిన మొదటి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో నిలిచిపోతారు. ప్రజలపై బలవంతంగా వైసీపీ రంగులు పులిమేందుకు రూ.1300 కోట్ల ప్రజాధనం వృథా చేస్తున్న జగన్‌గారు వైద్యం కోసం వచ్చే పేదలకు ఉచితంగా సేవలు అందించలేరా? ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో పేదల నుంచి డబ్బు వసూలు చేయాలన్న వైసీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి'

- ట్విటర్‌లో నారా లోకేశ్

వైసీపీలో 70% రౌడీ షీటర్లు, ఖూనీకోర్లు, రేపిస్టులు

"ముఖ్యమంత్రి జగన్‌ది నీచ సంస్కృతి. రౌడీ షీటర్లు, ఖూనీకోర్లు, రేపిస్టులు 70% ఉన్న పార్టీ దేశంలో ఒక్క వైసీపీ మాత్రమే అని సర్వే సంస్థలు ఇచ్చిన రిపోర్టులు గురించి మర్చిపోయా రా విజయసాయిరెడ్డిగారు? జర్నలిస్టులను చచ్చేవరకు కొట్టిన వైసీపీ ఎమ్మెల్యేకి సన్మానాలు, ఎంపీడీవోపై దాడి చేసిన ఎమ్మెల్యేకి రివార్డు ఇచ్చి వారి మా ర్గంలో నడవమని కార్యకర్తలకు హితబోధ చేసిన నీచ సంస్కృతి మీ జగన్‌ది. ఇక పోలీసుస్టేషన్లకు వైసీపీ రంగులు, పోలీసులకు వైసీపీ రంగులతో యూనిఫామ్ కుట్టిస్తారని ప్రచారం జరుగుతోంది. మద్యపాన నిషేధంపై మీ జగన్ గారిని తీసుకొని గ్రామాల్లోకి వెళ్దాం రండి.. బెల్టు తీసుకొని మిమ్మల్ని మహిళలు తరమడం ఖాయం. మహిళల ప



అంగారకుడిపై కీటకాలు..!?

- జీవం ఉందన్న అమెరికా శాస్త్రవేత్త

న్యూయార్క్, నవంబరు 20: అంగారకుడిపై జీవం ఉందా.. లేదా.. ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎంతో మంది శాస్త్రవేత్తలు దశాబ్దాలుగా పరిశోధనలు జరుపుతున్నారు. అయితే మార్స్‌పై ఉన్న తమ రోవర్లు పంపించిన ఫొటోల్లో జీవం ఉనికిని కనుగొన్నామని ఒహియో వర్సిటీ శాస్త్రవేత్త తెలిపారు. అక్కడ తేనెటీగల్లాంటి కీటకాలు, సరీసృపాలు ఉన్నట్లు గుర్తించామని వర్సిటీ ప్రొఫెసర్ ఎమెరిటస్ విలియం రోమోసర్ వెల్లడించారు. అంగారకుడిపై కీటకాలకు, భూమిపై ఉన్న కీటకాలకు పోలికలు ఉన్నాయని చెప్పారు. రెక్కలు, ఆరు కాళ్లు ఉన్నాయన్నారు. అంతే కాకుండా బల్లి, పాములాంటి సరీసృపాల శిలాజాలు కూడా లభించాయని తెలిపారు. చిత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం జరిపిన మీదట ఆయన "అంగారకుడిపై జీవం ఉంది" అని స్పష్టం చేశారు.

పీఎం కిసాన్ కోసం పేర్ల నమోదు

న్యూఢిల్లీ, నవంబరు 20: ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి కింద అర్హులైన రైతులు తమ పేర్లను ఉమ్మడి సేవాకేంద్రాల్లో నమోదు చేసుకునేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పథకం కింద 12 కోట్లమందిదాకా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6 వేలు మూడు దఫాలుగా ప్రభుత్వం ఇస్తుంది. రైతులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు దేశవ్యాప్తంగా 3 లక్షలకుపైగా కేంద్రాలను కేంద్ర వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసింది. ఇప్పటికే లబ్ధిదారుడిగా ఉన్న రైతు తమ చిరునామా, నామినీలో మార్పు చేయదలుచుకుంటే ఈ కేంద్రాలను సందర్శించవచ్చు.

చేప @ రూ.12 వేలు

పశ్చిమ బెంగాల్‌లోని హౌరా జిల్లాలో మత్స్యకారుల చేతికి చిక్కిన 18.5 కిలోగ్రాముల భారీ చేప. భెట్కీ లేదా బర్రాముండీ అని పిలిచే ఈ చేపను వాళ్లు రూ.12 వేలకు విక్రయించారు. దీన్ని తాను రూ.13-14 వేలకు అమ్ముతానని చేపల విక్రయదారుడు తెలిపాడు.

అమెరికా నుంచి 150 మంది భారతీయులు వెనక్కి

న్యూఢిల్లీ, నవంబరు 20: అమెరికా నుంచి 150 మంది భారతీయులను అక్కడి అధికారులు వెనక్కి పంపారు. బుధవారం ఉదయం వారంతా బంగ్లాదేశ్ మీదుగా ప్రత్యేక విమానంలో ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. వీసా నిబంధనల ఉల్లంఘన, అక్రమంగా ప్రవేశించడం వంటి కారణాలతో అధికారులు చర్యలు తీసుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అన్ని పత్రాలనూ పరిశీలించి బయటకు పంపారు.

సీటీ స్కానింగ్ రేడియేషన్‌తో కేన్సర్!

- తైవాన్ శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడి

వాషింగ్టన్, నవంబరు 20: సీటీ స్కానింగ్ చేయించుకున్నప్పుడు వెలువడే రేడియేషన్ వల్ల కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తల తాజా అధ్యయనంలో తేలింది. దాదాపు 13 ఏళ్ల పాటు పరిశోధనలు జరిపిన తైవాన్ శాస్త్రవేత్తలు ఈ వివరాలను 'జేఎన్‌సీఐ కేన్సర్ స్పెక్ట్రమ్' అనే జర్నల్‌లో వెల్లడించారు. 22,853 మంది థైరాయిడ్ కేన్సర్ రోగులు, 13,040 రక్త కేన్సర్ రోగులు, 20,157 మంది లింఫోమా రోగులపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. వీరి సమాచారాన్నంతా నేషనల్ హెల్త్ ఇన్సూరెన్స్ డాటా సెట్ నుంచి సేకరించారు. వారి పరిశోధనల్లో థైరాయిడ్, రక్త కేన్సర్ వచ్చిన వారు గతంలో సీటీ స్కానింగ్ ఎక్కువ చేయించుకున్నట్లు తేలింది. మధ్య వయస్కుల్లో లింఫోమా వచ్చే ప్రమాదం కూడా ఉన్నట్లు చెప్పారు.

ఎమ్మెల్యే చెన్నమనేని పౌరసత్వం రద్దు!

న్యూఢిల్లీ, సిరిసిల్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ భారత పౌరసత్వానికి అనర్హుడని కేంద్ర హోంశాఖ తేల్చి చెప్పింది. ఆయన పౌరసత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆయన మోసపూరితంగా తప్పుడు పత్రాలను సమర్పించి పౌరసత్వం పొందారని స్పష్టం చేసింది. తప్పుడు మార్గంలో చెన్నమనేని రమేశ్ భారత పౌరసత్వం పొందారని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ చేసిన ఫిర్యాదుపై చాలాకాలంలో కోర్టుల్లో విచారణ సాగుతోంది. ఇరువురి వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశించడంతో హోంశాఖ ఇద్దరి వాదనలు విని బుధవారం తీర్పు ఇచ్చింది.

సినీ, రాజకీయ నేతలపై 'ఐ'టీ

హైదరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. ప్రముఖ నిర్మాత సురేశ్‌బాబు.. ఇళ్లు కార్యాలయాల్లో ఆదాయపన్ను శాఖ ప్రత్యేక బృందాలు బుధవారం సోదాలు నిర్వహించాయి. సురేశ్ బాబు సోదరుడు, ప్రముఖ హీరో వెంకటేశ్‌తోపాటు హీరోలు నాగార్జున, నాని ఇళ్లల్లో.. హారికహాసిని క్రియేషన్స్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల కార్యాలయాల్లో, ఒక ప్రధాన తెలుగు దినపత్రికకు చెందిన రిపోర్టర్ ఇంట్లో.. ఐటీ అధికారులు సోదాలు జరిపినట్లు సమాచారం. వేర్వేరు బృందాలుగా ఏర్పడ్డ ఐటీ అధికారులు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించారు. ఆయా ప్రముఖుల ఆదాయవ్యయాలు, పన్ను చెల్లింపులకు సంబంధించిన కీలకపత్రాలు, సాంకేతిక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఒకే రోజు.. ఒకే సమయంలో.. ఇలా సినీ, రాజకీయ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ తనిఖీలు నిర్వహించడం సంచలనంగా మారింది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావు ప్రణీత్ హోమ్స్ అనే రియల్‌ఎస్టేట్ వ్యాపార సంస్థలో డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఆయన కూకట్‌పల్లిలోని వెంకట్రావు నగర్‌లో తన తండ్రితో కలిసి నివాసం ఉంటున్నారు. ప్రణీత్ హోమ్స్ లావాదేవీలు, పన్ను చెల్లింపులకు సంబంధించి.. ఆ ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అలాగే, ఆ సంస్థ ఎండీ నరేందర్, మరో నలుగురు డైరెక్టర్లు, ఇతర భాగస్వాముల ఇళ్లల్లోనూ ఏకకాలంలో తనిఖీలు చేశారు. ప్రణీత్ హోమ్స్ సంస్థకు సంబంధించి బాచుపల్లి, మల్లంపల్లిల్లోని వెంచర్లలో పెద్దమొత్తంలో అక్రమాలు జరిగాయని సమాచారం. అలాగే, ఎమ్మెల్యే కృష్ణారావు ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపర్చిన ఆదాయ, వ్యయాల సమాచారంపై.. ఎమ్మెల్యే, ఆయన కుమారుడి బినామీ లావాదేవీలకు సంబంధించి తమకు అందిన సమాచారంపై ఐటీ అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది.

సాధారణ తనిఖీలే!

నిర్మాత సురేశ్ బాబు ఇల్లు, కార్యాలయాల్లో, రామానాయుడు స్టూడియోలో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన ఐటీ అధికారులు రామానాయుడు స్టూడియో లావాదేవీలను, ఐటీ రిటర్నులను పరిశీలించారు. అంతే కాదు.. సురేశ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దగ్గుబాటి ఫార్మ్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాజేశ్వరీ ఫార్మ్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పీ, సురేష్ ప్రొడక్షన్స్, సురేష్ యాడ్స్ తదితర కార్యాలయాల్లో సోదాలు జరిపారు. గడిచిన రెండు సంవత్సరాలతోపాటు ప్రస్తుత సంవత్సర ఆదాయపు పన్ను చెల్లింపులకు సంబంధించిన పత్రాల్ని ఆయా సంస్థల ఆడిటర్ల సమక్షంలో పరిశీలించారు. ఈ తనిఖీలకు ప్రాధాన్యం లేదని, ఏటా జరిగే సాధారణ తనిఖీల్లో భాగంగానే వచ్చామని ఐటీ అధికారులు వెల్లడించారు.

అబ్బురం... అమోఘం!

కాకినాడ తీరంలో తొలిసారిగా చేపట్టిన ఇండో-అమెరికా త్రివిధ దళ విన్యాసాలు బుధవారం ముగిశాయి. రెండోరోజు విన్యాసాల్లో ఇరుదేశాల సైనికులు యుద్ధం జరిగే సమయంలో, ప్రకృతి వైపరీత్యాల్లో క్షతగాత్రులను రక్షించి, చికిత్స అందించే అంశంలో విన్యాసాలు అసామాన్యంగా నిలిచాయి. అమెరికా యుద్ధనౌక జర్మన్‌టౌన్ నుంచి తెచ్చిన సముద్రపు నీటిని మంచినీటిగా మార్చే యంత్రాలు అబ్బురపరిచాయి. -కాకినాడ, ఆంధ్రజ్యోతి

ఉత్తరాఖండ్‌లో ముస్లిం యోగా క్యాంప్

ప్రపంచంలోనే మొట్టమొదటి 'ముస్లిం యోగా శిబిరం' ఉత్తరాఖండ్‌లోని కోట్‌ద్వార్‌లో ప్రారంభమైంది. కణ్వ ఆశ్రమంలో జరుగుతున్న ఈ శిబిరంలో పాల్గొనడానికి పలు దేశాల నుంచి 500 మంది ముస్లింలు వచ్చారు. ముస్లిం మహిళలూ యోగాసనాలు నేర్చుకుంటున్నారు. పతంజలి యోగా పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని బుధవారం సీఎం త్రివేంద్ర సింగ్ రావత్ ప్రారంభించారు. యోగాకు మతంతో సంబంధం లేదని అన్నారు. యోగా తరగతులు ఐదు రోజుల పాటు నిర్వహిస్తారు. - డెహ్రాడూన్

నీ గుట్టు నాకు తెలుసు!

- పౌరుల సమాచారమంతా ఒకేచోట
- హోంశాఖ ఆధ్వర్యంలో 'నాట్ గ్రిడ్'
- విదేశాల్లోని భారతీయుల సమాచారమూ..!

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

దేశంలోని పౌరులతో పాటు ప్రవాస భారతీయులకు సంబంధించి పూర్తి వ్యక్తిగత వివరాలు, సమగ్ర సమాచారాన్ని సేకరించే 'నాట్ గ్రిడ్' ప్రాజెక్టు చురుగ్గా సాగుతోంది. దేశ భద్రత దృష్ట్యా ఇప్పటికే దేశ విదేశాల్లోని భారతీయుల సమాచారాన్ని కేంద్రం సేకరిస్తోంది. విదేశాల నుంచి దేశంలోకి వచ్చే ప్రయాణికుల వివరాలను అడ్వాన్స్‌డ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్(ఏపీఐ) ద్వారా తెలుసుకుంటున్న భారత ప్రభుత్వం ఇక నుంచి దేశీయంగానూ వారి కదలికలను తెలుసుకోనుంది. దీని కోసం ప్రజల విమానయానం, రైల్వే ప్రయాణం, ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ వినియోగ తీరుతెన్నులు, బ్యాంకు లావాదేవీలు, క్రెడిట్ కార్డు వినియోగం, స్థిరాస్తులు, మోటారు వాహనాల యాజమాన్య వివరాలు, పాస్‌పోర్టు, వీసా వివరాలు, సోషల్ మీడియాలో ప్రవర్తన.. అన్నింటినీ నిశితంగా గమనించనుంది. వాటిని పది కేంద్ర నిఘా సంస్థలు విశ్లేషిస్తాయి. దేశంలోని ఐబీ, ఇతర నిఘా సంస్థలతో పాటు విదేశాల్లో పనిచేసే 'రా' అధికారులు కూడా ఈ డేటాను వినియోగిస్తారు. ఉదాహరణకు ఒక ప్రయాణికుడు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వారానికి ఎన్నిసార్లు ప్రయాణించాడు? ఆ సందర్భంగా ఎవరెవరికి ఫోన్ చేశాడు? ఎంతసేపు మాట్లాడాడు? ఇంటర్నెట్‌లో ఏమేం చూశాడు? క్రెడిట్ కార్డుల ద్వారా ఎంత ఖర్చు చేశాడు? వగైరా వివరాలతోపాటు అనుమానాస్పదంగా ఉంటే అతని కదలికల సమాచారం కూడా సేకరించే సదుపాయం ఉంది. ఒక వ్యక్తి షేర్లు, స్థిరాస్తులు కొన్నా, డబ్బులు బదిలీ చేసినా.. అందులో అనుమానాస్పదంగా ఉండే లావాదేవీలను విశ్లేషించి నివృత్తి చేసుకొనే అవకాశం నిఘా అధికారులకు ఉంది. నాట్ గ్రిడ్‌ను వచ్చే సంవత్సరం ఆఖరు నాటి నుంచి ప్రారంభిస్తారు. ఇప్పటికే ఇందులో సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నారు. దీని సమాచారాన్ని రాష్ట్రాలకు ఇవ్వబోరని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న భారతీయుల ముఖ్య సమాచారాన్ని రాబట్టేందుకు ఇప్పటికే మోదీ సర్కారు ఆయా దేశాలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. కాగా, వ్యక్తుల సోషల్ మీడియా ఖాతాలను ఆధార్‌తో లింకు చేసే ఆలోచన లేదని ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ లోక్‌సభకు చెప్పారు.

దేశమంతా ఎన్ఆర్సీ

అసోంలో పేర్లు లేని వారు ట్రైబ్యునళ్లను ఆశ్రయించవచ్చు

- శక్తి లేనివారికి రాష్ట్ర సర్కారు సాయం
- రాజ్యసభలో హోంమంత్రి షా ప్రకటన

న్యూఢిల్లీ,నవంబరు 20(ఆంధ్రజ్యోతి):కులం, మతం తేడా లేకుండా భారత దేశమంతా పౌరసత్వ నమోదు (ఎన్ఆర్సీ) ప్రక్రియ చేపడతామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మతం ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండదని, భయాందోళనలు అక్కర్లేదన్నారు. బుధవారం రాజ్యసభలో స్వపన్ దాస్ గుప్తా అడిగిన ప్రశ్నకు అమిత్ షా సవివరమైన సమాధానం ఇచ్చారు. "అసోంతో సహా దేశవ్యాప్తంగా ఎన్ఆర్సీ అమలవుతుంది. అన్ని మతాల వారికీ ఇది వర్తిస్తుంది" అని చెప్పారు. అలాగే పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల్లో మతపరమైన అణచివేత, ఘర్షణల వల్ల ఇక్కడికొచ్చిన హిందువులు, బౌద్ధులు, సిక్కులు, క్రైస్తవులు, పార్సీ శరణార్థులకు భారత పౌరసత్వం ఇస్తామని షా ప్రకటించారు. ఇది పౌరసత్వ చట్టసవరణ బిల్లు ప్రకారం జరుగుతుందన్నారు. దీనికి ఎన్ఆర్సీతో సంబంధం లేదని చెప్పారు. "లోక్‌సభ ఆమోదించిన పౌరసత్వ చట్ట బిల్లును సెలెక్ట్ కమిటీ కూడా అంగీకరించింది. ఈ లోపే లోక్‌సభ కాలం పూర్తయింది. ఈ బిల్లును మళ్లీ సభలో ప్రవేశపెట్టాల్సి ఉంది" అని షా వివరించారు. అసోంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులమేరకు ఎన్ఆర్సీ అమలుచేశామని, ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారు ట్రైబ్యునల్‌ను ఆశ్రయించవచ్చునని చెప్పారు. "అసోం వ్యాప్తంగా ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేస్తాం. లాయర్లను పెట్టుకునే శక్తి లేని వారికి రాష్ట్ర ప్రభుత్వమే సాయం చేస్తుంది" అని చెప్పారు. షా ప్రకటనను కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య స్వాగతించారు.

బెంగాల్‌లో చెయ్యం: మమత

పశ్చిమబెంగాల్‌లో ఎన్ఆర్సీని అమలు చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. ఎన్ఆర్సీ పేరిట తమ రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు అనుమతించే ప్రసక్తే లేదన్నారు. "అసోంలో 14 లక్షలమంది హిందువులు, బెంగాలీల పేర్లు ఎన్ఆర్సీలో కనిపించలేదు. దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని మమత డిమాండ్ చేశారు. మరోవైపు అసోంలో ఎన్ఆర్సీని మరోసారి నిర్వహించాలని ఆ రాష్ట్ర మంత్రి హిమంత విశ్వశర్మ కోరారు.

ఎన్ఆర్సీ అంటే..

దేశంలోకి అక్రమంగా వచ్చిన వారిని ఏరివేసి, నిజమైన పౌరులను గుర్తించేందుకు చేపట్టిందే జాతీయ పౌరసత్వ నమోదు(ఎన్ఆర్సీ) ప్రక్రియ! దేశంలో 1951లో తొలిసారి ఎన్ఆర్సీ జరిగింది. తర్వాత 2013లో సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కేంద్ర ప్రభుత్వం అసోంలో ఎన్ఆర్సీ నిర్వహించింది. అసోం జనాభా 3.3 కోట్లు. వారిలో 19 లక్షల మంది విదేశీయులు ఉన్నట్టు ఈ గణన ద్వారా తేలింది. వారికి అనేక అంచెల్లో పౌరసత్వాన్ని నిరూపించుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నారు. చివరి వడపోత నాటికి కూడా పౌరసత్వాన్ని రుజువు చేసుకోలేకపోయిన వారిని మాత్రం విదేశీయులుగా పరిగణించి, వెనక్కి పంపించి వేస్తారు.

కశ్మీర్ ప్రశాంతం: షా

జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని, ఆర్టికల్ 370ని నిర్వీర్యం చేసినప్పటి నుంచి పోలీసు కాల్పుల్లో ఒక్క వ్యక్తి కూడా మరణించలేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం రాజ్యసభకు చెప్పారు. కశ్మీర్‌లో అన్ని వార్తాపత్రికలు, టీవీ చానెళ్లు నడుస్తున్నాయని, బ్యాంకులు యథావిధిగా పనిచేస్తున్నాయని తెలిపారు. స్థానిక ప్రభుత్వం కోరితే ఇంటర్నెట్ సేవలను కూడా పునరుద్ధరిస్తామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే రక్తపాతం జరుగుతుందని కొందరు చెప్పారని, కానీ అలాంటిదేదీ జరగలేదని చెప్పారు. 370 నిర్వీర్యం తర్వాత 5,161 మందిని ముందస్తు అరెస్టు చేశామన్నారు. దేశ ప్రయోజనాలు, కశ్మీర్‌లో శాంతిభద్రతలను పరిరక్షించడానికే మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా వంటి నాయకులను నిర్బంధంలోకి తీసుకున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో అన్నారు.

ఒకే దేశం.. ఒకే భాష ప్రతిపాదన ఏదీ లేదు: కిషన్‌రెడ్డి

దేశంలో అన్ని భాషలకు రాజ్యాంగం సమప్రాధాన్యం కల్పించిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పార్లమెంట్‌కు తెలిపారు. 'ఒకే దేశం.. ఒకే భాష' ప్రతిపాదన ఏదీ లేదన్నారు. ఈ అంశంపై హిందీయేతర రాష్ట్రాల్లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఒకే దేశం.. ఒకే భాష ప్రతిపాదన ఏదైనా ఉందా అని ఓ సభ్యుడు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కిషన్‌రెడ్డి బదులిచ్చారు. మూడేళ్లుగా మతఘర్షణలు తగ్గుముఖం పట్టాయని మరో ప్రశ్నకు సమాధానంగా కిషన్‌రెడ్డి చెప్పారు. కాగా, జమ్ముకశ్మీర్‌లో నిర్బంధంలో ఉన్న రాజకీయ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీపీఎం నేత సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు.

శివసేనలో తిరుగుబాటు..?

- సొంత వూళ్లకు పంపేసిన ఉద్ధవ్
- సీఎంగా ఉద్ధవ్.. ఇద్దరు డిప్యూటీలు

కాంగ్రెస్, ఎన్‌సీపీ నేతలతో సమావేశంలో పాల్గొన్న శరద్ పవార్, అహ్మద్‌పటేల్

న్యూఢిల్లీ, నవంబరు 20: మహారాష్ట్ర రాజకీయం రంజుగా మారింది. శివసేనలో తిరుగుబాటు స్వరాలు ఊపందుకున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం 17 మంది సేన ఎమ్మెల్యేలు ఠాక్రేలకు ఎదురు తిరిగారని తెలుస్తోంది. వీరు బుధవారం సాయంత్రం గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు వార్తలొచ్చినా రాజ్‌భవన్ నుంచి ధ్రువీకరణ లేదు. ఈ 17 మందీ బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం.అధికారం అందుబాటులో కనబడుతున్నప్పటికీ సీఎం పీఠంపై మంకుపట్టు పట్టి చేజార్చుకుంటున్న వైనాన్ని ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నారు. మలాడ్‌లోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌లో కొద్ది రోజులుగా మకాం వేసిన ఈ ఎమ్మెల్యేల్లో అనేక మంది తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేస్తూ సేన నాయకత్వాన్ని నిలదీయడంతో ఠాక్రేకుటుంబం దిగిరాక తప్పలేదు. కొందరు ఎమ్మెల్యేలు ఠాక్రే అనుకూల వర్గ ఎమ్మెల్యేలతో ఘర్షణకు దిగడంతో ఆదిత్య ఠాక్రే హుటాహుటిన హోటల్‌కు పరుగుపెట్టారు. ఎమ్మెల్యేలు పరస్పరం దుర్భాషలాడుకుంటూ ముష్టిఘాతాలకూ దిగినట్లు సమాచారం. ఉద్ధవ్‌ఠాక్రే కూడా కాసేపటికి హోటల్‌కు చేరుకున్నారు. 'ఒక్క సీఎం పదవి కోసం పార్టీని పణంగా పెట్టడం సరికాదని' ఓ సీనియర్ ఎమ్మెల్యే ఆయనతో ఘాటుగానే అన్నారు. ఎన్‌సీపీ-కాంగ్రెస్‌లతో కలిసి ఏకపక్షంగా ప్రభుత్వ ఏర్పాటు యత్నాలను కూడా వారు ప్రశ్నించారు. 'పవార్‌ను అసలు నమ్మలేం. ఆయన మనకి ధోకా ఇస్తాడు. కీలకమైన, డబ్బొచ్చే మంత్రిపదవులను ఎగరేసుకుపోతాడు. అయినా ఎన్‌సీపీకి వ్యతిరేకంగా పోటీచేసిన మనం మళ్లీ అదే పార్టీతో కలవడమేంటి?" అని సూటిగా నిలేశారు. తమను హోటల్‌కే పరిమితం చేయడంపై తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో వారిని ఉద్ధవ్ నియోజకవర్గాలకు పంపేశారు. 20 రోజులుగా హోటల్‌కే పరిమితమైన సేన ఎమ్మెల్యేలు స్వస్థలాలకు మళ్లారు.

ప్రధానితో డీల్‌పై పెదవి విప్పని పవార్

శరద్ పవార్ బుధవారం ప్రధాని మోదీని కలిశారు. 50 నిమిషాల ఏకాంత చర్చల్లో మహారాష్ట్ర రైతాంగ దుస్థితిని, కేంద్రం ఆదుకోవాల్సిన అవసరాన్ని ప్రధాని దృష్టికి తీసుకొచ్చినట్లు పవార్ ఆ తరువాత ట్వీట్ చేశారు. పవార్‌కు రాష్ట్రపతి పదవి ఎరజూపినట్లు వార్తలొచ్చిన దశలో ఈ భేటీ జరిగింది. రాజకీయాలపై చర్చించారా అన్న ప్రశ్నకు సమాధానమివ్వడానికి పవార్ నిరాకరించారు. కాంగ్రెస్‌తో అంటకాగుతూనే బీజేపీ అధినాయకత్వంతో పవర్ చర్చలు సాగిస్తుండడం కాంగ్రెస్‌లో కాక పుట్టించింది. శివసేనతో ప్రభుత్వ ఏర్పాటుకు సోనియా వెంటనే పూర్తిస్థాయిలో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

పరీక్షలు రాసిన 105 ఏళ్ల బామ్మ!

తిరువనంతపురం, నవంబరు 20: ఈ బామ్మ వయసు 105 ఏళ్లు. ఆమెకు చిన్ననాటి నుంచి చదువంటే చాలా ఇష్టం. కొన్ని పరిస్థితుల వల్ల చదువుకోలేకపోయింది. విద్యనభ్యసించాలన్న కోరికను చంపుకోలేక ఈ వయసులో చదువుకుంటోంది. కేరళలో చేపట్టిన అక్షరాస్యత పథకంలో చేరి, నాలుగో తరగతి పరీక్షలు రాసింది. కొల్లంలో నివాసముంటోన్న ఈ బామ్మ పేరు భగీరథీ అమ్మ. ముని మనవళ్లు, మనవరాళ్లతో పోటీ పడి చదువుతోన్న ఆ బామ్మ ఇంటికి వెళ్లిన అధికారులు ఆమెను అభినందించారు.

ఏలియన్లను పసిగట్టే కెమెరా!

వాషింగ్టన్, నవంబరు 20: గ్రహాంతరవాసుల ఉనికి, కృష్ణ పదార్థం(డార్క్ మ్యాటర్) పై అధ్యయనానికి అమెరికా శాస్త్రవేత్తలు ప్రత్యేకమైన, అత్యంత కచ్చితత్వంతో పనిచేసే కెమెరాను అభివృద్ధి చేశారు. 1.6 మిల్లీమీటర్ల పరిమాణంలో ఉండే ఈ కెమెరాలో 1024 సెన్సర్లను ఉపయోగించారు. ఇవి రసాయనిక సిగ్నళ్లను కూడా కనిపెట్టగలవు. కెమెరా నిర్మాణంలో నానో వైర్లను ఉపయోగించారు. ఇవి అంతరిక్ష ఆధారిత టెలిస్కోపుల తయారీలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

వధువుకు తులం బంగారం

గువాహటి, నవంబరు 20: బాల్య వివాహాలను అరికట్టడం, బాలికా విద్యను ప్రోత్సహించేందుకు అసోం ప్రభుత్వం 'అరుంధతి బంగారం' పథకాన్ని ప్రవేశపెట్టింది. పదోతరగతి చదివి, 18 ఏళ్ల తర్వాత పెళ్లి చేసుకొనే యువతులకు 10 గ్రాముల(తులం) బంగారం ఇవ్వనుంది. జనవరి 1 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హిమంత విశ్వ శర్మ తెలిపారు. వివాహ రిజిస్ట్రేషన్ సమయంలో రూ.30 వేలు ఇస్తారు. బంగారం కొన్న రసీదు సమర్పించాలి.

ప్రశాంత్ విడుదలకు చర్యలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌లో చిక్కుకున్న తెలుగు యువకుడు ప్రశాంత్ విడుదలకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సైబరాబాద్ సీపీ సజ్జనార్ చెప్పారు. ఇప్పటికే భారత ఎంబసీకి లేఖలు రాశామన్నారు. సైబరాబాద్ పోలీసుల తరఫున చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేశామని తెలిపారు. కోర్టులో లీగల్ ప్రొసీడింగ్స్ ప్రారంభమయ్యాయన్నారు. దేశాల మధ్య ఉన్న దౌత్య సంబంధాలు, ప్రొటోకాల్ ప్రకారం ప్రశాంత్‌ను భారత్‌కు అప్పగించడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సైబరాబాద్ పోలీస్ తరఫున విజ్ఞప్తి చేశామన్నారు. రాజస్థాన్ ఎడారి గుండా పాస్‌పోర్టు, వీసా లేకుండా అక్రమంగా పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించడంతో ప్రశాంత్‌తోపాటు మధ్యప్రదేశ్‌కు చెందిన వారి లాల్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. పాక్ పోలీసుల విచారణలో వారు అమయకులని తేలడంతో వారిని విడిచిపెట్టడానికి పాకిస్థాన్ సిద్ధపడినట్లు సీపీ తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ సిద్ధం!

- శాఖలు, కాంట్రాక్టు సంస్థలకు యూనిక్ కోడ్
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50% కోటా
- మహిళలకు 50 శాతం రిజర్వేషన్
- ఏపీసీవోఎస్‌కు మార్గదర్శకాలు జారీ

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ (ఏపీసీవోఎస్) మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ విధానంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది ఈ సంస్థలోకి బదిలీ అవుతారని వాటిలో పేర్కొన్నారు. ఇందుకోసం ఆయా శాఖలు, కాంట్రాక్టు సంస్థలను కార్పొరేషన్‌లోకి విలీనం చేసుకుంటుంది. వాటికి యూనిక్ కోడ్ ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వంలోని వివిధ శాఖలు, సంస్థలకు ఔట్‌సోర్స్ ద్వారా మానవ వనరులను సమకూర్చేందుకు ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రైవేట్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు, మధ్యవర్తులను తొలగించడం, ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో అవినీతి నివారణ, బీసీ, ఎస్సీ, ఎస్ట